ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 171 పేజీలు: 16 వెల: 6.50

పహల్గాంపై చర్చ జరపవలసిందే: విపక్షాలు

గాజాలో అన్నార్తులపై ఆగని దాడులు 5లో

# గ్రీన్ ఎనర్జీలో అద్భుతాలు



సోమవారం విజయవాడలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్ విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్ విడుదల చేసిన ముఖ్యమంత్రి

## 500 గి.వా గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యం

## విశాఖలో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న ఎన్టీపీసి

### కాకినాడలో త్వరలోనే గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 21,ప్రభాతవార్త ప్రతినిధి :** ఇంధన రంగంలో అద్భుతాలు సాధించే దిశలో ఎపి ప్రభుత్వం నిర్మాణత్మకంగా వ్యవహరిస్తోందని సిఎం చంద్రబాబు తెలిపారు. ఎపి గ్రీన్ ఎనర్జీకి సరైన చిరునామాగా తీర్చిదిద్దుతామన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు సమక్షంలో గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ విడుదలచేసారు. 2030 నాటికి ఎపిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టే దిశలో డిక్లరేషన్‌లో ప్రకటించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో పాల్గొన్న 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీరంగ నిపుణులు పాల్గొన్నారు. మెత్తం 7 సెషన్స్‌గా సమ్మిట్ జరిగింది. ఈ సమ్మిట్‌లో గీన్ హైడ్రోజన్‌ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సిఎం స్పష్టం చేశారు.

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని రంగంలో లోతైన పరిశోధన సంబంధిత రంగానికి చెందిన శాస్త్రవేతలు చేయాలని సిఎం పిలుపు నిచ్చారు. సంప్రదాయ ఇంధనవనరులకారణంగా తీవ్రమైన >>2

# ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా

## అనారోగ్య కారణాలతో వైదొలగుతున్నట్లు ప్రకటించిన ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జూలై 21:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజుననే ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌ఖడ్ సంచలన ప్రకటనచేసారు. తన ఆరోగ్యకారణాల రీత్యా వైద్యుల సలహాలను అనుసరించి తాను తన ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లుప్రకటించారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు పంపించిన ధన్‌ఖడ్ తన రాజీనామా వెంటనే అమలులోకి వచ్చినట్లు పరిగణించాలనికోరారు. వైద్యుల సలహామేరకు తన ఆరోగ్య పరిరక్షణకు ఇదే సరైన మార్గమని భావించి తాను ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామాచేస్తున్నానని అన్నారు. రాజ్యాంగంలోని 67(ఎ) అధికరణం ప్రకారం తాను రాజీనామాచేస్తున్నట్లుప్రకటించారు. తాను పదవిలో ఉన్నంతకాలం రాష్ట్రపతి తనకు సంపూర్ణమద్దతునిచ్చి ప్రోత్సహించారని ఆమెతో కలిసి పనిచేసిన కాలం తనకు జీవితంలో గుర్తుండిపోతుందని ఆయన అన్నారు. అలాగే ఆయన ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో >>2



సోమవారం స్పీకర్ ఓంబిర్లాకు నోటీసు అందిస్తున్న ఎంపీలు

# జస్టిస్ వర్మ అభిశంసన!

## 208 మంది ఎంపిల సంతకాలతో స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌కు నోటీసులు

## వర్మ తొలగింపు డిమాండ్ చేసిన కాంగ్రెస్, బిజెపి, టిడిపి, జెడియు, జనసేన, సిపిఎం తదితర పార్టీలు

### వర్మ నివాసంలో కాలిన కరెన్సీ కట్టల కేసు

**న్యూఢిల్లీ,జూలై 21:** జస్టిస్‌వర్మ అభిశంసన తీర్మానం ప్రక్రియను పార్లమెంటులో ప్రారంభించారు. మొత్తం 145 మంది లోక్‌సభ ఎంపిలు ఈ అభిశంసన తీర్మానంపై సంతకాలుచేసారు. రాజ్యసభలోకూడా 63 మంది విపక్ష ఎంపిలు సోమవారం రాజ్యసభ చైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్‌కు తమ నోటీసులు అందచేసారు. రాజ్యాంగంలోని 124, 217, 218 అధికరణల ప్రకారం జస్టిస్ వర్మను తొలగించాలంటూ ఎంపిలు నోటీసులు జారీచేసారు. కేంద్రమాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్‌తోపాటు వివిధ పక్షాల నాయకులు ఈ తీర్మానంపై సంతకాలుచేసారు. స్పీకర్ >>2



## కమ్యూనిస్టు కురువృద్ధుడు అచ్యుతానందన్ కన్నుమూత

### ఎమ్మెల్యేగా ఏడుసార్లు ఎన్నికైన కేరళ మాజీ సిఎం

**తిరువనంతపురం,జూలై 21:** కేరళ మాజీముఖ్యమంత్రి, కమ్యూనిస్టు కురు వృద్ధుడు వి.ఎస్. అచ్యుతానందన్ కన్నుమూశారు. గతనెల గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన అచ్యుతానందన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 101 ఏళ్ల వయసున్న అచ్యుతానందన్, 2006 నుంచి 2011 వరకు కేరళ సిఎంగా పనిచేశారు. 1923 అక్టోబర్ 20న కేరళలో జన్మించిన అచ్యుతానందన్ ఏడుసార్లు ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు కేరళ విపక్షనేతగా వ్యవహరించారు. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సిపిఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా >>2

# ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి పెట్టుబడులు ఆకర్షించండి

## 'మేడిన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా కొత్త పాలసీ

## సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరికరాల ఉత్పత్తికి ఎపి అనుకూలమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ రంగంలో మనం అద్భుతాలు సాధించాలన్నారు. అందుకు అనుగుణంగా మనం కార్యచరణ చేపట్టాలన్నారు. రాయలసీమలో శ్రీసిటీ, హిందుపూర్, కొప్పర్తి లాంటి చోట్ల ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తి చేసేందుకు అనువుగా ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని సిఎం అధికారులను సూచించారు. సోమవారం సచివాలయంలో నూతనంగా రూపొందించిన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0 పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 2025-30 ల మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా నూతన విధానంపై ముఖ్యమంత్రి చర్చించారు. ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించటం, దేశీయంగా ఉత్పత్తి పెంపు, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేసినట్టు అధికారులు సిఎంకు వివరించారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని ఈ రంగంలో భారీగా డిమాండ్ ఉందని అధికారులు తెలపగా..



సోమవారం ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0 పై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో సెల్ఫ్‌రిలయన్స్, మేడ్ ఇన్ ఇండియా లక్ష్యాలు నెరవేరాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. అయితే అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఎపిలో >>2

# అజ్ఞాతంలోకి పేర్ని నాని

**విజయవాడ, జూలై21, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అజ్ఞాతంలోకి వెళ్లినట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేసారంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలు స్టేషనుల్లో ఫిర్యాదు చేసారు. ఆ మేరకు నమోదయిన కేసుల్లో తనను అరెస్ట్ చేస్తారనే ఉద్దేశంతో నాని అజ్ఞాతంలోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతుంది. జూలై 8న పామర్రులో మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత పేర్నినాని రప్పా రప్పా అంటూ కొట్టిన డైలాగులు ఇంకా ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. ఓ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రప్పా రప్పా అని చెప్పడం కాదు.. రాత్రికి రాత్రి చేసేయాలంటూ >>2

# సిట్ విచారణకు మాజీ మంత్రి గైర్హాజర్

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణస్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను అనుసరించి సోమవారం ఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు నారాయణస్వామి హాజరు కావాల్సి ఉంది. అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని >>2

# 3 అంశాలపై అభిప్రాయం చెప్పండి

## వివేకా హత్యకేసులో సిబిఐతో సుప్రీం కోర్టు

### అవినాశ్ బెయిలు రద్దుపై ఆ తర్వాత విచారణ జరుపుతామని వెల్లడి

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వివేకా హత్య కేసు నిందితుల బెయిలు రద్దు పిటీషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో మూడు అంశాలపై సిబిఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. సిబిఐ అభిప్రాయం చెప్పాక అవినాష్‌రెడ్డి బెయిలు రద్దుపై విచారిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సిబిఐ భావిస్తుందా?లేదా?కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది.

ఎపి ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా సిబిఐ అభిప్రాయాన్ని సుప్రీం ధర్మాసనం కోరింది. కేసు ట్రయల్,తదుపరి దర్యాప్తు ఏకకాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని సిబిఐ అభిప్రాయాన్ని న్యాయస్థానం అడిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న అవినాష్‌రెడ్డి సహా పలువురి బెయిలు రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె సునీత,సీబీఐ పిటీషన్ దాఖలు చేశారు. అవినాష్‌రెడ్డితో పాటు పలువురు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిలు ఇచ్చింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీబీఐ,సునీత సవాల్ చేశారు.

# మూడేళ్లలో అమరావతి పూర్తి

## వేగంగా సాగుతున్న నిర్మాణాలు

## రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై అభ్యంతరాల్లేవు

### వచ్చే మార్చికి ప్రభుత్వ భవనాల నిర్మాణం: మంత్రి నారాయణ



**విజయవాడ జూలై21,ప్రభాతవార్తప్రతినిధి.:** గత ప్రభుత్వం అమరావతి రైతులతో పాటు కాంట్రాక్టర్లను కూడా అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు మంత్రి నారాయణ...అమరావతి నిర్మాణం మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి మరోసారి స్పష్టం చేసారు..ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణ పనులను సీఆర్డీఏ ఇంజినీర్లతోకలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. మంత్రులు, హైకోర్టు న్యాయ మూర్తులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగ్లాలతో పాటు ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల నిర్మాణపనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి నిర్మాణ సంస్థల ప్రతినిధులను వివరాలు అడిగి వివరాలు తెలుసుకున్నారు..మొత్తం కార్మికులు ఎంతమంది పనిచేస్తున్నారు?నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న సామాగ్రి,మెషినరీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులోని ఆలిండియా సర్వీస్ అధికారుల క్వార్టర్ల వద్ద మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

అమరావతిలో భవనాలు,ట్రంక్ రోడ్లు,సీవరేజి పనులు వేగంగా జరుగుతున్నాయి..ఎల్పీఎస్ లేఅవుట్‌లలో పనులకు కూడా టెండర్లు పూర్తయ్యాయి. 2014-19 మధ్యలోనే అధికారుల కోసం 4000 ఇళ్ల నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తి చేసి నిర్మాణాలు ప్రారంభించామన్నారు అయితే గత ప్రభుత్వం అన్ని పనులను నిలిపి వేసిందన్నారు. తిరిగి పాత టెండర్లు రద్దు చేసి, న్యాయపరమైన చిక్కులురాకుండా జాగ్రత్తలు తీసుకుని కొత్తగా టెండర్లు పిలిచేందుకు ఆలస్యమైందన్నారు. రాజధానిలో అన్నిపనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వీటిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు 12 టవర్లలో 288 ఫ్లాట్లు,ఆలిండియా సర్వీస్ అధికారులకు 6 టవర్లలో మొత్తం 144 ఫ్లాట్లు నిర్మిస్తున్నామన్నారు. అలాగే ప్రిన్సిపల్ సెక్రటరీల కోసం 25 బంగళాలు,సెక్రటరీల కోసం 90 బంగళాలు, మంత్రుల కోసం 35 బంగళాలు, జడ్జిల కొరకు 36 బంగళాలు, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కొరకు మొత్తం 21 టవర్లలో 1968 ఫ్లాట్లు నిర్మిస్తున్నామన్నారు.

# రాష్ట్రమంతా జోరుగా వర్షాలు



విజయవాడ నగరంలో కొత్త అమ్మోరు ఆలయ సమీపంలో లోతట్టు రోడ్డుపై వర్షం నీరు

## విశాఖ, కాకినాడ, కోనసీమ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మోస్తరునుంచి భారీ వర్షాలు

## 24న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం స్పష్టంగా కన్పిస్తుంది.పలు ప్రాంతాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి.మోస్తరు నుంచి భారీ వర్షాలు ఆయా ప్రాంతాల్లో కురుస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో ముసురు వాతావరణం ఏర్పడింది.దాదాపు రోజంతా జల్లులు కురుస్తున్నాయి.వర్షాలకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది కలుగుతుంది.

జిల్లాల వారీగా వర్షాలు గమనిస్తే సోమవారం విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆదివారం శ్రీకాకుళం, ప్రకాశం, విజయనగరం, గుంటూరు, పల్నాడు, శ్రీసత్యసాయి, బాపట్ల, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, అనకాపల్లి జిల్లాల్లో వర్షాలు కురిశాయి. స్థానిక సమాచారం ప్రకారం రాత్రి 7 గంటల వరకు అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా మందసలో 81 మిల్లీమీటర్లు, పైడిభీమవరంలో 79 మిలీమీటర్లు, ప్రకాశం జిల్లా టంగుటూరు, విజయనగరం జిల్లా పూసపాటిరేగలో 77 మిలీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలలో చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. మార్కాపురం, పెద్దారవీడు, యర్రగొండపాలెం మండలాల్లో తుపాను ప్రభావంతో రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో ఎగువనుంచి వరద >>2

22-7pg2exHMNWJQE.qxd:22-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1





కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటుహౌస్ వద్ద ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నేతలు

# జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా

>> ఉన్నంతకాలం ప్రధానిమోడీ ఇచ్చిన సహకారం వెలకట్టలేనిదని పదవిలో ఉన్నకాలంలో తాను ఎంతో నేర్చుకున్నానని ఆయన అన్నారు. ఈ ఏడాది మార్చిలో ఆయన ఛాతీనొప్పి అసౌకర్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. జూన్‌లోనూ ఉత్తరాఖండ్‌లోని కుమావు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవంలో ధన్‌ఖడ్ స్పృహ తప్పిపడిపోయారు. ఈ క్రమంలోనే ఆరోగ్య పరిరక్షణకోసం రాజీనామాచేస్తున్నట్లు ధన్‌ఖడ్‌ప్రకటించారని ఆయన సన్నిహితులు బిజెపి నేతలు చెపుతున్నారు. రాజస్థాన్‌లోని ఓబిసి సామాజిక వర్గానికి చెందిన ధన్‌ఖడ్ మూడు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతున్నారు. సాధారణ రైతు కుటుంబంనుంచి వచ్చిన ఆయన దేశంలోనే రెండో అత్యున్నతస్థానానికి ఎదిగారు. 1951 మే 18న రాజస్థాన్‌లోని ఝున్‌ఝునుజిల్లా కిథనా గ్రామంలో జన్మించిన ధన్‌ఖడ్ ఎల్ఎల్‌బి కోర్సు తర్వాత 1979లో నవంబరులో రాజస్థాన్ బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్‌గా నమోదయ్యారు. రాజస్థాన్ హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీసుచేసారు. 1989లో జనతాదళ్ తరపున ఝున్‌ఝును లోక్‌సభ స్థానంనుంచి ధన్‌ఖడ్ గెలిచారు. 1990లో ప్రధాని చంద్రశేఖర్ కేబినెట్‌లో పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేసారు. 1993-98 మధ్య ఎమ్మెల్యేగా కొనసాగారు. పివినరసింహారావుప్రధానిగా ఉన్న కాలంలో కాంగ్రెస్‌లో చేరారు. 1998నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ న్యాయవాద వృత్తిలోనే కొనసాగారు. 2008 తర్వాత బిజెపిలో చేరిన ధన్‌ఖడ్ 2019లో అనూహ్యంగా పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆనాడు బెంగాల్ గవర్నర్‌గా సిఎం మమతా బెనర్జీకి చుక్కలుచూపించారన్న ప్రచారం ఉంది. యూనివర్సిటీ ఛాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగిస్తూ మమత ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్‌లతోసహా అన్ని బిల్లులను కూడా సందేహాలు నివృత్తిచేయాలంటూ పెండింగ్‌లోనే ఉంచడంతో మమతా దీదీకి ధన్‌ఖడ్‌మధ్య కోల్డ్‌వార్ నడిచింది. 2022లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అధికార ఎన్డీయేకూటమి ఆయనను అభ్యర్థిగా దించింది. విపక్షాల అభ్యర్థి మార్గరెట్ ఆళ్వాపై 346 ఓట్లతేడాతో విజయం సాధించారు. భారత 14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలుచేపట్టారు.

# మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో జీరో ఫేర్ టిక్కెట్: సిఎం చంద్రబాబు

## రాష్ట్రంలో ఇకపై ఎసి ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు

**విజయవాడ,జూలై 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు జీరో ఫేరో టిక్కెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి అనే అంశంపై స్పష్టత ఉండాలన్నారు.100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ.వంటి వివరాలు ఆ టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏపి రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడింది... మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమత్రి అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

**ఆర్టీసీని లాభాల బాట పట్టించండి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా అధికారులు కార్యచరణ చేపట్టాలన్నారు. ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడంద్వారా సంస్థను లాభాలబాట పట్టించాలని సిఎం సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి అనే అంశంపై చర్చ జరగాలన్నారు. ఆదాయం వృద్ధికి ఎటువంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఎసి ఎలక్ట్రానిక్ బస్సులుమాత్రమే కొనుగోలుచేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని, అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేఅంశంపైనా అధ్యయనం చేయాలని సిఎం స్పష్టం చేశారు.

# జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రెవిన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలి: యనమల

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణంలో మాజీ సిఎం జగన్ అధికారాన్ని అడ్డంపెట్టుకుని దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్రప్రభుత్వం రెవిన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని, లేని పక్షంలో కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తు చేశారు. 3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డి మాస్టర్ మైండ్ అయితే..ప్రధాన లబ్ధిదారుడు జగనే అని యనమల అన్నారు. ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు.

# అజ్ఞాతంలోకి పేర్ని నాని

>> చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. హైకోర్టులోనూ ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినా చుక్కెదురు కావడంతో పేర్ని నాని ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం గాలిస్తున్న ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి రప్పా.. రప్పా.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారంటూ తెలుగుదేశం కార్యకర్తలు పేర్ని నానిపై కృష్ణా జిల్లా పామర్రు పిఎస్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. పామర్రు కేసును కొట్టివేయాలంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు పేర్ని నాని విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది.

# గ్రీన్ ఎనర్జీలో అద్భుతాలు

>> కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సిఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేన్నారు.ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎపిలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఎపి నిర్దేశించుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 గిగావాట్ల సామర్ధంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఎపిలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేథ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామన్నారు.ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలు పై సమీక్షిస్తామని సిఎం వెల్లడించారు. యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సిఎం మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యమన్నారు..తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్ పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్ పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఎపి ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్ తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. అందుకు వీలుగా గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంతో ఎపి ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఈ సమ్మిట్‌లోపాల్గొన్న గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సిఇఒలు, సిఒఒలు, ఎండిలు రెండు రోజుల పాటు చర్చించిన అంశాల ఆధారంగా డిక్లరేషన్ తాజాగా నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా డిక్లరేషన్ రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలాని లక్ష్యంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గించేలా పరిశోధనలు, కార్యాచరణ 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా దీన్ని తీర్చిదిద్దాలని డిక్లరేషన్‌లో నిర్ణయించారు.ఆవిష్కరణలు, పరిశోధనల కోసం రూ.500 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయం గ్రీన్ హైడ్రోజన్ దిశగా కృషి చేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించాలని డిక్లరేషన్‌లో వెల్లడించారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

## లోక్‌సభలో కేంద్రం వెల్లడి

**గుంతకల్లు రైల్వే, జూలై 21,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వ సిబ్బందికి సంబంధించిన 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభకు తెలిపారు. సోమవారం తమిళనాడులోని శ్రీ పెరంబదూర్ నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న డిఎంకె సభ్యుడు టిఆర్ బాబు, ఉత్తరప్రదేశ్‌లోని దౌరాహ్రా నుంచి సమాజ్ వాది పార్టీ నుంచి లోక్‌సభలో ప్రాతినిథ్యం వహిస్తున్న ఆనంద్ బహదూరియాలు అడిగిన ప్రశ్న (నెంబర్ :150)కు మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిస్తూ కేంద్రప్రభుత్వం సర్వీసులలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల పెంపుదలకు సంబంధించిన 8వ కేంద్రవేతన సంఘానికి సంబంధించి చైర్‌పర్సన్, సభ్యులతో ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించినట్లు వెల్లడించారు. 8వ కేంద్ర వేతన సంఘం చేసిన సిఫార్సులను అమలు చేయనున్నట్లు ఆయన లోక్‌సభకు తెలిపారు.

# భారతీయ చెస్‌కు గర్వకారణం కోనేరు హంపి

## అభినందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 21,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ వేదికపై కోనేరు హంపి మరింత ప్రకాశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్‌లు ఆకాంక్షించారు. ఫిడే వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరిన తొలి భారత మహిళగా ఆమె అరుదైన రికార్డు సాధించారని అభినందించారు. హంపి సాధించిన విజయం పట్ల గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు...భారతీయ చెస్‌కు గర్వకారణమైన క్షణం అని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. టైటిల్‌ను ఇంటికి తీసుకురావాలని కోరారు. అగ్రశ్రేణి చెస్ క్రీడాకారిణి,గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తోంది. గత ఏడాది ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా నిలిచిన ఆమె...ఇప్పుడు ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ సెమీ ఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది.

# మాజీ మంత్రి గైర్హాజర్

>> సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో నారాయణస్వామి ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీమంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీసులు జారీ చేసింది. లిక్కరు కుంభకోణంలో ఇప్పటికే 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఏ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేసారు.ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి కోట్ల రూపాయలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైఎస్సార్సీ నేత విజయసాయిరెడ్డి, జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఏ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్దిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది.

## వారం - వర్జ్యం

22-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి ఉ.7.06, త్రయోదశి తె.4.40
మృగశిర రా.7.26
వర్జ్యం : రా.3.19–తె.4.49
దు.ఉ.8.22–9.14, 2) రా.11.55–12.47
శుభసమయం: ఉ.7.30–8.15, సా.6.46–7.30
రాహుకాలం – మ.3.00–4.30

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. పెట్టుబడులకు తగిన సమయం.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాహ యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మిథునం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కర్కాటకం :** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** ఆర్థిక వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. ఇంటా బయటా చికాకులు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

**కన్య :** బంధువులతో ఏర్పడిన మనస్పర్థలు పరిష్కరించుకొంటారు. పెట్టుబడులలో స్వల్పలాభాలు పొందుతారు.

**తుల :** ఉద్యోగులకు విధి నిర్వహణలో ఎదురైన చికాకులు తొలగించుకొంటారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు చాకచక్యంగా పరిష్కరించుకొంటారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**ధనుస్సు:** మిత్రుల సాయంతో ముందుకు సాగుతారు. కాంట్రాక్టులు పొందుతారు. వృత్తి,వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** ఆర్థిక వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**కుంభం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం కోల్‌కతాలో అమరవీరుల సంస్మరణ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన టిఎంసి కార్యకర్తలు

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ఎపికి 606 కోట్లు, తెలంగాణకు1705 కోట్లు

## రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపీ రఘునాథరెడ్డి ప్రశ్నకు కేంద్ర గృహ పట్టణాభివృద్ధి శాఖ జవాబు

## సముద్ర వాణిజ్యం బిల్లుకు వైఎస్సార్సీ మద్దతు

**రాజంపేట, జూలై 21 ప్రభాతవార్త :** గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 మిషన్ కింద ఆంధ్ర రాష్ట్రానికి 606.15 కోట్లు కేటాయించినట్లు కేంద్ర పట్టణ గృహ నిర్మాణ శాఖ మంత్రి తోఖాన్ సాహూ పేర్కొన్నారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల్లో వైఎస్సార్సీ ఎంపీ మేడా రఘునాథ రెడ్డి రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా సంబంధిత మంత్రి లిఖితపూర్వక సమాధానం చెప్పారు. పిఎంఎవై 2.0 మిషన్ కింద దేశంలో 7.10 లక్షల కోట్ల మంది తక్కువ ఆదాయ, మధ్య ఆదాయ వర్గాల ప్రజలకు ఇల్లు నిర్మించాలని లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు 2.3 లక్షల కోట్లు వ్యయమవుతుందని, అందులో కేంద్రం వాటా 1.6 లక్షల కోట్లుగా పేర్కొన్నారు. దీని ప్రకారంగా ఆంధ్రకు 606 కోట్లు, తెలంగాణకు 1705.22 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం మార్గదర్శక సూత్రాల ప్రకారం రాష్ట్రస్థాయిలోనే లబ్ధిదారులను సర్వే చేసి ఎంపిక చేస్తారని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ నినాదంతో చేపట్టిన ఈ పథకాన్ని 1.9.2024 న దేశవ్యాప్తంగా ప్రారంభించి రాష్ట్రాలు అడిగిన మేరకు 10817.65 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇదిలావుండగా రాజ్యసభలో జరిగిన సముద్రం వాణిజ్యం బిల్లుకు వైఎస్సార్సీ తరఫున ఎంపీ రఘునాథరెడ్డి మద్దతు ఇచ్చారు. అలాగే అంతర్గత జల మార్గాల ఏకీకరణ బిల్లుకు కూడా వైఎస్సార్సీ మద్దతు ప్రకటించింది.

# జస్టిస్ వర్మ అభిశంసన!

>> ఓంబిర్లాకు ఈ నోటీసులను అందచేసారు. ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి, టిడిపి, జెడియు, జెడిఎస్, జనసేనపార్టీ, ఎజిపి, శివసేన షిండేవర్గం, ఎల్జేఎస్‌పి, ఎస్‌కెపి, సిపిఎం ఇతరులు ఈ తీర్మానంపై సంతకాలుచేసారు. ఎంపిలు అనురాగ్‌సింగ్ ఠాకూర్, రవిశంకర్‌ప్రసాద్, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, రాజీవ్‌ప్రతాప్‌రూడీ, పిపి చౌదరి, సుప్రియా సూలే,కెసి వేణుగోపాల్ తదితరులు స్పీకర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపి కె సురేష్ మాట్లాడుతూ తమ పార్టీ జస్టిస్‌వర్మపై ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణమద్దతు ఇస్తోందని అన్నారు. ఇండియా కూటమి పార్టీలుకూడా వర్మపై అభిశంసన తీర్మానానికి సంపూర్ణ మద్దతుప్రకటించాయన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికే 40 మంది ఎంపిల సంతకాలను సేకరించిందని, ఇతర విపక్ష పార్టీలసభ్యులతో కలిసి సమిష్టి కృషిచేస్తుందని చెప్పారు. ఈఏడాది మార్చి 15వ తేదీ జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో 500 రూపాయలనోట్లు కాలిన కట్టలు లభించిన అంశం తీవ్ర వివాదాస్పదం అయింది. వీటిపై సుప్రీం సిజెఐ నియమించిన త్రిసభ్య కమిటీ నివేదిక, ఆపై ఆనాటి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా సిఫారసులతో పార్లమెంటు ప్రస్తుతం అభిశంసనకు ముందుకువచ్చింది. అయితే వర్మ తన రాజీనామాచేసేందుకు తిరస్కరించారు. దీనితో ఇపుడు ఆయన తొలగింపు అనివార్యం అయింది. అయితే తనపదవీచ్యుతి తీర్మానం సవాల్‌చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్ విచారణకు రానున్నది. ఏకపక్షంగా విచారణ జరిగిందని, తన అభిప్రాయాలకు గౌరవం ఇవ్వలేదని, నోట్లకట్టలకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తన వాదనలు వినిపిస్తున్నారు.

# అచ్యుతానందన్ కన్నుమూత

>> ఒకరు. కేరళ రాజకీయ చరిత్రలో కీలక నేత అయిన అచ్యుతానందన్ దేశంలో అత్యంత గౌరవనీయ కమ్యూనిస్టు నేతల్లో ఒకరిగా పేరుగాంచారు. కార్మికుల హక్కులు, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేశారు. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేతగా పేరుంది. బాల్యంలో పేదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే చదువు ఆపేశారు అచ్యుతానందన్. ఆ తర్వాత దర్జీ దుకాణంలో, కొబ్బరి పీచు ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ జీవనం సాగించారు. కార్మిక ఉద్యమంలో అడుగుపెట్టి 1940లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. స్వాతంత్ర్యానికి ముందున్న ట్రావెన్‌కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో భాగంగా జైలుకెళ్లటంతో మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరింది. 1964లో సిపిఐ జాతీయ కౌన్సిల్‌ను వదిలేసి, సిపిఎం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. 1967 నుంచి 2016 వరకూ కేరళ అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్, ఒకసారి (2006-2011) ముఖ్యమంత్రిగా, మూడుసార్లు విపక్షనేతగా వ్యవహరించారు. అవినీతికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఎన్నడూ వెనకంజ వేయని అచ్యుతానందన్, రాష్ట్రంలో భూ ఆక్రమణదారులపైనా సిఎంగా ఉక్కుపాదం మోపారు. ఈ చర్యలతో అనేకమంది వ్యతిరేకమైనా ఆయన వెనుకడుగు వేయలేదు. ప్రజలు, పార్టీ మధ్య అంతరం వచ్చినప్పుడు మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణనూ పక్కనబెట్టి ప్రజల పక్షాన నిలబడటానికే పెద్దపీట వేశారు. ఈ క్రమంలో అవమానాలు ఎదురైనా తన నిజాయితీబాటను, నిరాడంబరతను ఏనాడూ ఆయన విడిచిపెట్ట లేదు. 1923లోపుట్టినా ఆధునిక అవసరాలనుకూడా అర్థం చేసుకున్న నిత్య అధ్యయనశీలి అచ్యుతానందన్. పాతతరంలో భూమి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైనట్లుగా, సాంకేతిక ప్రపంచంలో సాఫ్ట్‌వేర్‌ల రూపంలో కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం సాగుతోందని గుర్తించిన ఆయన, అందరికీ అందుబాటులో ఉండే ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ కోసం ఉద్యమాలు చేశారు. 2016లో 93వ ఏట ప్రవేశించినా కమ్యూనిస్టులకు అచ్యుతానందన్ విజయవంతమైన నేతగా నిలిచారు.

# రాయచూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికలలో మిశ్రమం

**గుంతకల్లు రైల్వే, జూలై 21,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని రాయచూరు రైల్వే ఇన్స్‌స్టిట్యూట్ పాలక మండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం 234ఓట్లకు గాను 219ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం రాయచూరు రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌లో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరిగింది. అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎంప్లాయిస్ సంఘ్ బలపరిచిన అభ్యర్థులు : కార్యదర్శిగా సంజీవ్,కోశాధికారిగా పల్లా చెన్నకేశవలతో పాటు మరో ముగ్గురు కమిటీ మెంబర్లను సభ్యులు ఎన్నుకున్నారు. మజ్దూర్ యూనియన్ బలపరిచిన అభ్యర్థులు : సంయుక్త కార్యదర్శిగా వి వెంకట ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మరో ముగ్గురు కమిటీ సభ్యులను సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఎన్నుకున్నారు. మొత్తం మీద పాలకమండలిలో ఎంప్లాయిస్ సంఘ్‌కు ఐదుగురు,మజ్దూర్ యూనియన్‌కు నలుగురు సభ్యులున్నారు.

# పెట్టుబడులు ఆకర్షించండి

>> భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందని సిఎం స్పష్టం చేశారు. అదే సమయంలో ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించటం అనేది కీలకమైన అంశమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులను ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆకర్షించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సిఎం సూచించారు. ప్రస్తుతం ఈ రంగంలో బెంగుళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత తీవ్రంగా ఉందని ఎపికి ఇది సానుకూల అంశమని... రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ పరిశ్రమల్ని స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని స్పష్టం చేశారు. వీటితో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామిక వేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

**విశాఖ, అమరావతి, తిరుపతి మూడు రీజియన్లు ఐటీ కంపెనీలకు అనుకూలం**

విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించటం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖలో ఐటి ఐటిఇఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని అన్నారు. ఈ ప్రాంతాల్లో కోవర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు.

# రాష్ట్రమంతా జోరుగా వర్షాలు

>> నీరు వచ్చి చెరువులు నిండు కుండల్లా మారుతున్నాయి. మార్కాపురం మండలం వేములకోట చెరువుకు పెద్ద ఎత్తున వాగు నుంచి వర్షపు నీరు వస్తుంది. గత పదేళ్లలో ఎన్నడూ లేని నీరు ప్రస్తుతం వస్తుండడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కోనసీమ జిల్లాలో నిన్న రాత్రి నుంచి వర్షం కురవడం మొదలైంది. జిల్లా కేంద్రమైన అమలాపురం, పి.గన్నవరం, అంబాజీపేట, సఖినేటిపల్లి ప్రాంతాల్లో తెలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఈరోజు తెల్లవారుజామున నుంచి కూడా మోస్తరు వర్షం అక్కడక్కడ కురుస్తున్నాయని విజయవాడ (అమరావతి) వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాబోయే 5 రోజుల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పిడుగులు కూడా పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాబోయే నాలుగు రోజులపాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఎపిలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.విజయవాడ నగరాల్లో ఉదయం, సాయంకాల సమయాల్లో కుంభవృష్టి కురుస్తుంది.దీంతో కొన్ని ప్రాంతాల్లో వాన నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతుంది,కొత్తవారి గుడి దగ్గరల్లోను, సోరంగం దగ్గరలోను, కరెన్సీ నగర్‌కు వెళ్లే దారుల్లో వాననీరు చేరుతుంది. గుంటూరులో వర్షం అధికంగానే ఉంది, ఏలూరు, కాకినాడ, భీమవరం, టమచిలీపట్టణం నగరాలపై వర్షం ప్రభావం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రల్లో వర్షం జనజీవనాన్ని ప్రభావితం చేస్తుంది.

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలీకాన్ఫరెన్స్**

ఇక వర్షాల ప్రభావంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయవాడ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాలు, ఈదురుగాలుల వల్ల కూలిన కరెంటు స్తంభాలను పునరుద్ధరించాలని అన్నారు. తెగిన విద్యుత్ తీగలు, దెబ్బతిన్న ఫీడర్ల పునరుద్ధరణ చర్యలను చేపట్టాలని తెలిపారు.



ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులు

## ఆక్వాటిక్ చాంపియన్ షిప్ పోటీలలో అనంతపురం క్రీడాకారుల ప్రతిభ

**అనంతపురం, జులై 21 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జూనియర్ సబ్ జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అనంతపురంకు చెందిన ఈత క్రీడాకారులు వారి ప్రతిభ చాటి అందరి మన్ననలను పొందారు. వివరాల మేరకు.. ఈ నెల 19, 20వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన సబ్ జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో అనంతపురం జిల్లాకు చెందిన ఈత క్రీడాకారులు 5 స్వర్ణం, 2 రజతం, 3 కాంస్య పతకాలను గెలుచుకొని రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో గ్రూప్-1 క్రీడాకారుడు ఎస్. కార్తికేయ 5 స్వర్ణ పతకాలను గెలుచుకోవడమే కాకుండా వ్యక్తిగత ఛాంపియన్షిప్ కైవసం చేసుకొని తన సత్తాను చాటుకున్నాడు. గ్రూప్-1 యస్.కార్తికేయ 50 మీటర్లు బ్యాక్ స్ట్రోక్ స్వర్ణం 00:29:85 సెకండ్స్, 100 మీటర్లు బ్యాక్ స్ట్రోక్ స్వర్ణం 01:06:10, 200 మీటర్లు బ్యాక్ స్ట్రోక్ స్వర్ణం 02:26:52, 100మీటర్లు ఫ్రీస్టయిల్ స్వర్ణం 00:58:30 సెకండ్స్, 200 మీటర్లు ఫ్రీస్టయిల్ స్వర్ణం 02:07:67, పి.అకుల్‌సాయి, 100మీటర్లు బ్యాక్ స్ట్రోక్ కాంస్యం 01:21:57, 200మీటర్లు బ్యాక్ స్ట్రోక్ కాంస్యం 03:00:29,

గ్రూప్-2 ఎమ్.ఎస్.ఎస్.జస్విన్ నాయుడు 100మీటర్లు బ్యాక్ స్ట్రోక్ రజతం 01:16:05, 200మీటర్లు బ్యాక్ స్ట్రోక్ రజతం 02:54:01, 50మీటర్లు బ్యాక్ స్ట్రోక్ కాంస్యం 00:34:84, పతకాలను గెలుచుకున్న ఈత క్రీడాకారులను జిల్లా ఈత సంఘం అధ్యక్షులు కామని రవిశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షులు వెంకట రెడ్డిలు అభినందించారు.

# ముసుగులో ఉన్న రాజకీయ నేరస్తుడు జగన్

### హోం మినిస్టర్ అనిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హోం మినిస్టర్ అనిత

**మడకశిర టౌన్ జూలై 21 ప్రభాతవార్త.** ముసుగులో ఉన్న రాజకీయ నేరస్థుడు జగన్మోహన్ రెడ్డి అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. మడకశిర పట్టణం లో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హోం మినిస్టర్ వంగ లపూడి అనిత మాట్లాడుతూ: రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏ ఒక్కరి పైన తప్పుడు కేసులు పెట్టలేదని. తప్పు చేసిన వారి పైనే కేసులు పెడుతున్నామన్నారు ఎంపీ మిథున్ రెడ్డిని కూడా చట్ట పరిధిలోనే అరెస్ట్ చేశామన్నారు. మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమ సక్రమ అనేది కోర్టు తేలుస్తుంది అన్నారు. గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపులు చేయడం లేదని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే ప్రజల్లోకి ధైర్యంగా తిరుగుతున్నామన్నారు. చేసిన మంచిని చెప్పుకోవడానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమను ప్రపంచవైపు చూసే విధంగా కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకువస్తుంది అన్నారు. అందులో భాగంగానే మడకశిర కు 2,700 కోట్లతో డిఫెన్స్ పరిశ్రమను ఈ ప్రాంతంలో 7,000 కోట్లతో 2,000 మెగా వాట్లు సోలార్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. రైతుల నుండి భూములు కూడా స్వీకరించడం ప్రారంభించింది అన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు పూర్తిగా తగ్గిపోయింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి రెండు డ్రోన్ కెమెరాలు అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు సినిమాలు సీరియల్ లో అధికంగా హింసను ప్రేరేపించే విధంగా చూపిస్తున్నారు. దీనిపై మేధోమదం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ అవసరమన్నారు. జిల్లాకు హంద్రీనీవా ద్వారా సాగునీరు త్రాగునీరు ఇచ్చామన్నారు 11 మందిని ఇచ్చి జగన్కు ఇంటికి పంపించిన ఇంకా బుద్ధి రాలేదు అన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు, గత ప్రభుత్వంలో నాడు నేడు ద్వారా పైన పటారం లోన లొటారం ల రంగులు వేసి నిధులు దోచుకున్నారు అన్నారు, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్. మండల కన్వీనర్లు. కౌన్సిలర్లు వైస్ చైర్మన్ లు వెంకట లక్ష్మమ్మ. ప్రభావతి. ఉమా శంకర్.శ్రీనివాసులు. సుభద్ర నాగేంద్ర. విక్రమ్. మేఘన రమేష్.కార్యదర్శి తిమ్మరాజు. నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యమత ఉద్యోగులపై చర్యలకు సిద్ధం!



**తిరుమల,జూలై 21ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో ఉద్యోగం చేస్తూ అన్యమతాన్ని ఆచరిస్తున్న, ఆ మత ప్రార్థనలు చేసుకుంటున్న టిటిడి ఉద్యోగులను సాగనంపాలని కృతనిశ్చయంతో ప్రభుత్వ ఆదేశాలతో టిటిడి పాలకమండలి సిద్ధమైంది. ఇప్పటికే కొందరు ఉద్యోగులు టిటిడిలో పనిచేస్తూ అన్యమతాన్ని ఆచరిస్తున్నారనే ఆధారాలతో వారందరిపై చర్యలు తీసుకున్న విషయం విదితమే. ఇప్పుడు టిటిడిలో హిం దూ మతంపై విశ్వాస మున్న ఉద్యోగులు పెద్దఎత్తున నిరసనలు తెలియజేసే రీతిలో ఉన్నారు. అన్య మత ఉద్యోగుల విషయంలో ఇక ఉపేక్షించ కూడదని బోర్డు కఠినంగా వ్యవహరించనుంది. దీనిపై ఇప్పటికే కేంద్ర మంత్రి, టిటిడి బోర్డు సభ్యులు కూడా తీవ్రస్థాయిలో ఆగ్రహం వెలిబుచ్చిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో మంగళవారం(నేడు) తిరుమల అన్నమయ్య భవనంలో జరిగే పాలక మండలి సమావేశంలో అన్యమత ఉద్యోగులను సాగనంపేందుకు ఆమోదం తెలపనున్నారు. ఇప్పటికే తిరుమలలో దుకాణాల లైసెన్స్‌ల రెన్యువల్, దుకాణాలు ఏర్పాటులో అవకతవకలు వంటి అంశాలతో బాటు తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో మరింత మెరుగ్గా పేదలకు వైద్యసేవలందించేందుకు అవసరమైన వైద్యుల నియామకం, మౌళిక సదుపాయాలు కల్పన, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న భవనాలను ఉపయోగంలోకి తీసుకురావ డానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతుండటంతో వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తున్నా ఆలయం వెలుపలకు క్యూలైన్లు రాకుండా చూడాలని సిఎం చంద్రబాబునాయుడు కూడా స్పష్టమైన ఆదేశాలి చ్చారు. ఈ నేపథ్యంలో తిరుమలలో వైకుంఠమ్ 3 క్యూకాంప్లెక్స్ నిర్మాణం సాధ్యాసాధ్యాలపై బోర్డు చర్చించి తగిన విధంగా నిర్ణయాలు తీసుకోనుంది. ఇక కాంట్రాక్టు ఉద్యోగుల సమస్య లపై బోర్డులో చర్చకు వచ్చే సూచనలు ఉన్నాయి.

# తిరుమల సమాచారం

## పల్లవోత్సవంలో చైర్మన్ నాయుడుతో మైసూరు మహారాజు కుటుంబం



**తిరుమల,జూలై 21ప్రభాతవార్తప్రతినిధి:** మైసూరు మహారాజు జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం తిరుమలలో పల్లవోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్ప స్వామి ఊరేగింపుగా కర్నాటక సత్రానికి చేరుకున్నారు. ఇక్కడ అర్చకులు, మైసూరు మహారాజు కుటుంబీకులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాద నివేదించారు. మైసూరు సంస్థానం రాజమాత ప్రమోదాదేవి, మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ్ వడియార్‌లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును దుశ్శాలువతో, మెమోంటోతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కర్నాటక దేవాదాయశాఖ కమిషనర్ ,బోర్డు సభ్యులు నరేశ్,కృష్ణమూర్తి ,తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,జూలై 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం ఎంపి కమ్మంపాటి రామ్మోహన్‌రావు, మాజీఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, హైకోర్టు జడ్జి జస్టీస్ చంద్రకుమార్ వేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్ రోడ్డుపైనే వన్యప్రాణుల సంచారం!

### - కాలినడక మార్గాల్లోనూ అలర్ట్ అయిన టిటిడి



**తిరుమల,జూలై 21ప్రభాతవార్తప్రతినిధి:** దట్టమైన శేషాచలం కొండల మధ్యలో తిరుమలకు ఉన్న రెండు ఘాట్‌రోడ్లలో మొదటిఘాట్‌రోడ్డుపైనే చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచారం ఎక్కువగా ఉంటుంది. తరచూ ఈ ఘాట్‌లో అటు వాహనదారులు,ఇటు కాలినడక భక్తులు కలిసే ఏనుగుల ఆర్చి వద్ద, ఏడవమైలు ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో చిరుతపులులు రోడ్డుదాటుతూ కనిపిస్తుండటం జరుగుతుంది. తిరుమల పుణ్యక్షేత్రం కావడంతో ఉదయం నుండి రాత్రి వరకు తిరుమలకు టిటిడి ఉద్యోగులు, స్థానికులు, వ్యాపారులు, ఇతరత్రా పనులపై ద్విచక్రవాహనాలపై అత్యధికంగా ఘాట్‌రోడ్లపై రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సమయాల్లో చిరుతపులులు తరచూ వాహనదారులకు కంటపడుతున్నాయి. అయితే సమాచారం అందుకుని టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు శబ్దాలు చేస్తూ వాటిని అడవిలోకి మళ్ళించేస్తారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం వన్యప్రాణులు సంతానోత్పత్తి జరుపుకునే సమయం కావడంతో ఆగస్ట్, సెప్టెంబర్‌మాసాల్లో వన్యప్రాణులు, చిరుతపులులు, ఎలుగుబంట్లు, అడవిలో ఒకచోటనుండి మరోచోటుకు సంచరిస్తూ కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లపై కనిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఏకంగా ద్విచక్రవాహనదారులను రాత్రి 9గంటల వరకే అనుమతించాలని టిటిడి నిర్ణయించింది. భక్తులేగాక స్థానికులు, వ్యాపారులు, టిటిడి ఉద్యోగులు విధులు ముగించుకుని సాయంత్రం తరూవాత ఘాట్‌లో ద్విచక్రవాహనాలపై తిరుపతికి దిగుతుంటారు. రాత్రి 11గంటల వరకు ఇలా వాహనాల్లో దిగుతుంటారు. వీరికి పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేసింది. అలాగే అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహాస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పంపుతున్నారు.

# పోలీసుకు సాంకేతిక పరిజ్ఞానం కీలకం, సత్యశోధనలో సృజనాత్మక దృక్పథం అవసరం : డిజిపి



**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (హైదరాబాద్) 77 ఆర్‌ఆర్ బ్యాచ్‌కు చెందిన 28 మంది ప్రొబెషనరీ ఐ.పి.ఎస్. అధికారులు స్టడీ,కల్చరల్ టూర్ లో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ శాఖలోని పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.ప్రధానంగా పోలీస్ శాఖలో అమలవుతున్న సంస్కరణలు, పోలీసింగ్ లో టెక్నాలజీ వినియోగం, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలను అరికట్టడానికి పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైజాగ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర విజయవంతానికి తీసుకున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ , క్రౌడ్ కంట్రోలింగ్ కు వాడిన సాంకేతికతను గురించి ప్రొబెషనర్ ఐ.పీ.ఎస్. అధికారులకు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖ రూపొందించిన "అస్త్రం" యాప్ గురించి, మహిళలు, బాలికల రక్షణకు రూపొందించిన శక్తి యాప్ "శక్తి టీమ్స్", రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటు చేసిన "ఈగల్ టీమ్స్ సాధిస్తున్న ఫలితాల, పనితీరు గురించి వివరించారు. నేరపరిశోధనలో "ఏఐఖి వినియోగం గురించి, పోలీసింగ్ మరియు ప్రజాసేవలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "ఏఐ హ్యాక్ థాన్"వివరాలను తెలిపారు. ఇందులో అభివృద్ధి చేసిన పలు సాంకేతిక అంశాల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగే కొద్దీ నేరస్తులు పోలీసు శాఖకు సరికొత్త సవాళ్లను విసురుతున్నారన్నారు. వీటిని అధిగమించడానికి యువ పోలీస్ అధికారులు టెక్నాలజీ మీద మరింత పట్టుసాధించాల్సిందిగా సూచించారు. పోలీసుకు సాంకేతిక పరిజ్ఞానం కీలకం, సత్యశోధనలో సృజనాత్మక దృక్పథం అవసరం అన్నారు.

యువ ఐ.పీ.ఎస్ అధికారులు పోస్టింగ్ పొందిన ప్రాంతాల్లో స్థానిక భాషల మీద పట్టు సాధించాలని ఉద్బోధించారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెరపాలంటే భాషే మార్గమన్నారు. కెరీర్ కొత్తల్లో తాము ఎదుర్కొన్న సవాళ్లను, పోలీస్ శాఖలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యలు, సవాళ్లపై తన స్వీయ అనుభవాలను యువ ఐ.పీ.ఎస్ అధికారులతో డీజీపీ పంచుకున్నారు

# విజయవాడలో 24వ తేదీన చదరంగం పోటీలు

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని ఠాగూర్ గ్రంథాలయం నందు జులై 24 వ తేదీ 135వ అయ్యంకి వెంకట రమణయ్య మెమోరియల్ సందర్భంగా సంయుక్తంగా జిల్లా స్థాయి చదరంగం పోటీలను నిర్వహిస్తున్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలలోని అన్ని వయస్సుల వారికి ఈ పోటీలు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు సరస్వతీ సామ్రాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీ అయ్యంకి మురళీకృష్ణ. గ్రంథాలయం గ్రేడ్ వన్ టి ఎం ఎల్ ఆఫీసర్ కె రమాదేవి తెలిపారు.ఈ చదరంగం పోటీలకు జిల్లాలలోని అన్ని స్కూలు విద్యార్థినీ విద్యార్థులు క్రీడాకారులు విజయవంతం చేయా లని వివరాలకు 778046 6509, 9030 308 811 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఎఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధపడిన జెసి

### ఎస్పీ అయినా, ఏఎస్పీ అయినా ఏమీచేయలేరంటూ చిందులు

**అనంతపురం, జులై 21, ప్రభాతవార్త బ్యూరో:** తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల పరిధిలో పోలీసు బందోబస్తు మధ్య పవర్‌గ్రిడ్ టవర్ల ఏర్పాటుకు ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి చర్యలు తీసుకోవడాన్ని నిరసిస్తూ బుధవారం ఏఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధపడినట్లు మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు. టవర్ ఏర్పాట్లకు భూములిచ్చిన రైతులు నష్టపోయారని, వారితో పెద్దఎత్తున తరలివచ్చి నిరసన తెలుపుతామని, చేతనైతే అడ్డుకోవాలంటూ ఏఎస్పీకి జేసీ సవాల్ విసిరారు. గతంలో ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన చైతన్యే నీకంటే మేలని, నీవు వచ్చీరాగానే మొదలు పెట్టావని, పవర్‌గ్రిడ్ వాళ్లతో ఎంత నొక్కావని ఏఎస్పీని ఉద్దేశించి మాట్లాడారు. గత అయిదేళ్లలో తాము తీవ్రంగా నష్టపోయామని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని మా కష్టాలు నీవు తీరుస్తావా, వాటన్నింటికీ సమాధానాలు చెప్పాలని జేసీ పేర్కొన్నారు. పోలీసు బందోబస్తుతో టవర్ నిర్మాణ పనులు చేపడతావా, మా అనుచరులపై కేసు నమోదు చేయిస్తావా అంటూ ఏఎస్పీపై ఊగిపోయారు. మా దగ్గర అన్ని జీవోలు ఉన్నాయని, నీవు ఫిర్యాదు చేస్తే మేము ఫిర్యాదు చేస్తామని, నీ మీద కేసు కూడా పెడతామని ఏఎస్పీని ఉద్దేశించి హెచ్చరించారు. తన భార్య, కోడలుతో ఏఎస్పీ కార్యాలయం వద్దకు బుధవారం ఉదయం వచ్చి కూర్చుంటామని, ఏఎస్పీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండు చేశారు. ఈ నెల 18న జరిగిన సంఘటనకు ఏఎస్పీనే కారణమని, అందులో కూడా మా అనుచరులపై కేసు నమోదు చేయడం ఏమిటని జేసీ ఏఎస్పీపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

# ప్రజాశ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా సేవలు

### ప్రతి గిరిజన గ్రామంలో అభివృద్ధి కనిపించాలి: మంత్రి సంధ్యారాణి



**తిరుపతి,జూలై 21ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాచరణతో ముందుకువెళుతున్నారని, సిఎంను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ కష్టపడి సంక్షేమాన్ని ప్రజలకు అందించాలని రాష్ట్రమహిళ శిశుసంక్షేమశాఖ,గిరిజనసంక్షేమశాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గిరిజన గ్రామంలో అభివృద్ధి ఫలాలు కనిపించాలని, సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్పులు,చర్యలు తీసుకోవడంలో అధికారులు ముందుండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్ళాలని మంత్రి అధికారులకు సూచించారు. సోమవారం మద్యాహ్నం తిరుపతి పద్మావతి విశ్రాంతిభవనంలో మహిళ స్త్రీసంక్షేమశాఖ, గిరిజనసంక్షేమశాఖల అదికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో గిరిజన విద్యాసంస్థలు,వసతిగృహాలు, శిశు సంక్షేమ కేంద్రాల అభివృద్ధికి అనేక నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బాలికల హాస్టల్ తిరుపతిలో కొత్తభవనాలు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణాలకు 352లక్షలు రూపాయలు, ఇఎంఆర్ఎస్ 2 క్రింద 180లక్షలతో అదనపు సిబ్బంది నివాసాల నిర్మాణాలు చేపడుతామన్నారు. శ్రీకాళహస్తిలోని అప్పర్‌బాలుర వసతిగృహంకు 240లక్షలు రూపాయలు, సిఎస్ఆర్ నిధులక్రింద 23సంస్థలకు కలిపి 176.55లక్షలు మరమ్మతులు, ఆధునీకరణకు వ్యయంచేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే తిరుపతిలజిల్లాలో గిరిజన విద్యాసంస్థలు, హాస్టల్స్, శిశుసంక్షేమ కేంద్రాలకు మౌళికసదుపాయాలు మెరుగవుతాయని అన్నారు. ప్రతి చిన్నారికి పోషకాహారం ,విద్య,ఆరోగ్యం చేరువకావాలన్నారు. పథకాల్లో పారదర్శకత ఉండాలని ,క్షేత్రస్థాయిలో సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలని మంత్రి ఆదేశించారు.

## వైసిపి నేత బిరదవోలు అరెస్టు : నేతలలో ఆందోళన

**పొదలకూరు (నెల్లూరు), జూలై 21, ప్రభాతవార్త :** పొదలకూరులోని రుస్తుం మైనింగ్ కేసులో వైసిపి నేత బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల ఈ కేసులో శ్రీకాంత్‌రెడ్డిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే రుస్తుం మైనింగ్ కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పలువురు రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. శ్రీకాంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో తన నివాసంలో అరెస్టు చేసి పోలీసులకు నెల్లూరుకు తీసుకొని వస్తున్నారు. విషయం తెలిసి వైసిపి నేతలలో ఆందోళన నెలకొంది.

# స్వచ్ఛ విజయవాడ, ప్లాస్టిక్ నిషేధంపై డ్యాన్స్ పోటీలు

### జూలై 27న కృష్ణాతీరంలోని హరిత బెరం పార్క్‌లో డ్యాన్స్ కాంపిటీషన్స్ ప్రారంభం : కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛ విజయవాడ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన పెంచేందుకు డ్యాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. బెరం పార్క్ లో డాన్స్ కాంపిటీషన్స్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొని పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఆదివారం జూలై 27న హరిత బెరం పార్క్ లో డాన్స్ కాంపిటీషన్స్ ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి వయసు గల వారికి వివిధ కేటగిరీలు ఉంటాయని, మొదటి క్యాటగిరిలో 6 కంటే తక్కువ వయసు, ఏడు నుంచి పది వయసుగల వారు రెండో కేటగిరీ, 11 నుండి 15 వయసు గల వారు మూడో క్యాటగిరి, 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారు నాలుగో కేటగిరీలో డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోలో,,గ్రూప్ పర్ఫామెన్‌లు క్లాసికల్,జనరల్ క్యాటగిరిలలో ఈ పోటీ కేటగిరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు విజయవాడ నగర పాలక సంస్థ వారి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పోస్ట్ లో ఉన్న రిజిస్ట్రేషన్ లింక్ ను క్లిక్ చేసి, వివరాలు నింపి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. లేదా కోడ్ ని స్కాన్ చేసి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె. చైతన్య, వెస్ట్ ఎమ్మార్వో షేక్ ఇంతియాజ్, విజయవాడ నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదు - మంత్రి నారాయణ

**విజయవాడ జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదని ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ పొంగూరు తెలిపారు.ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని తెలిపారు. కేబినేట్ సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకెళ్తామని తెలిపారు. అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నికల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. సోమవారం అమరావతి ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధానిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని చెప్పారు మంత్రి నారాయణ. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీ లోపు ఆయా నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులని ఆదేశించారు .ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయన్నారు.

# ఎర్రచందనం కేసులో ఐదేళ్లు జైలుశిక్ష మూడు లక్షలు జరిమాన

**రొంపిచెర్ల, జులై 21, ప్రభాతవార్త:** ఎర్రచందనం కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్లు జైలు శిక్ష, మూడు లక్షల జరిమానా విధిస్తూ తిరుపతి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎ. నరసింహమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. డిప్యూటీ రేంజ్ అధికారి బాబు ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... 2018వ సంవత్సరం జూలై 3న బెంగళూరుకు చెందిన టి.మునియప్ప, ఎం. మంజునాథలు ఆరు ఎర్రచందనం దొంగలను తరలిస్తుండగా రొంపిచెర్ల మండలం, మోటుమల్లెల గ్రామపంచాయతీ, పెండ్లికణం గుడి సమీపంలో అప్పటి రేంజ్ ఆఫీసర్ రామ్లా నాయక్, సెక్షన్ ఆఫీసర్ చిన్నబాబు, బీట్ ఆఫీసర్ జగదీష్ దాడి చేసి పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ఆరు ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకొని నిందితులతో పాటు కోర్టుకు అప్పగించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 16/MAU61-USI0HB(OTH)/335/2025-CETT Dt.19.07.2025.
E Procurement Short Tender Notice
Name of Work: "Providing Approach Roads to the Institutions allotted lands in the Amaravati Capital City"– Estimate Cost Rs.2,02,40,000/-
The bid can be downloaded on AP e-procurement portal from 23.07.2025 to 31.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 31.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 31.07.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది. యుద్ధానికి అది ఎంతవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

# ఉరి గురి?

పాకిస్థాన్‌లో ఇక మరణ శిక్షలుండవు. ఇక నేరగాళ్లు చెల్లాచెదురుగా విజృంభించవచ్చునేమో! అనుమానం రాక తప్పదు. పాక్ పార్లమెంటు క్రిమినల్ (అమెండ్‌మెంట్) 2025 చట్టంగా ఆమోదం పొందిన 'న్యాయ సవరణలు' మంచివే అనుకుందాం. కానీ భయం భక్తీ లేకపోతే ఎవరైనా, ఎంతకైనా తెగించి రెచ్చిపోయే కలికాలంలో ఉన్నాం కదా! ఆలోచించాలి. అవి ఎవరి సంస్కరణకు ఉపయోగపడతాయో! ప్రస్తుత పాకిస్థాన్‌లో సవరణ బిల్లు టెర్రరిస్టులకు హైజాకర్లకు ఆశ్రయం ఇవ్వడం, మహిళలకు బహిరంగంగా వలువలూడదీయడం వంటి నేరాలకు గతంలో ఉన్న మరణశిక్షను యావజ్జీవ ఖైదుగా మార్చారు. ఈ బిల్లును పాక్ హోంశాఖ సహాయ మంత్రి తలాల్ చౌదరి పాకిస్థాన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 354 ఎ, 402సి లలో సవరణ బిల్లు ప్రతిపాదించి నెగ్గించుకున్నారు. ఈ బిల్లు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారికీ మరణశిక్ష రద్దు చేస్తోంది. అంటే భారతదేశం భయపడుతున్నట్లుగానే ఏ దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టినా పాక్ రక్షణలో ఉన్న ఉగ్రవాదులకు పాకిస్థాన్ దేశ చట్టాల ప్రకారమే శిక్షలు ఉంటాయనే మిషతో వారిని జీవించినంతకాలం బతికించాలనే ఉద్దేశం కనపడుతోంది. మహిళలను వివస్త్రను చేసిన వారికి ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన వారికి మరణశిక్ష లేదంటే ఇకపై దుష్కృత్యాలకు పాల్పడే వారిని పరోక్షంగా కఠినశిక్షల నుంచి తప్పించినట్లే. అంతేకాదు ఇలాంటి నేరాలకు ఇక ఎంతో తేలికగా పాల్పడవచ్చునని దాయాది దేశ సంజాతులకు పరోక్ష వెసులుబాటే కదా! మరో అర్థం తారసిల్లదు. పాక్ సెనేట్‌లో తీవ్రంగా చర్చించినా వ్యతిరేకించిన వారి అభిప్రాయాలకు విలువ లేకుండా పోయింది. ఇలా ఎందుకు జరిగిందో పాకిస్థాన్ నడిగితే 'యూరోపియన్ యూనియన్‌తో పాకిస్థాన్‌కు ఉన్న 'జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ ప్లస్' వాణిజ్య ఒప్పందమేనంటారు. కానీ ప్రపంచమంతా నివ్వెరపోయేటట్లు 'ఉగ్రవాదులను ఉరి' నుంచి తప్పించే చర్యగా భావించాలి. ఎన్నో కేసుల క్షమాభిక్ష విషయంలో కూడా రాష్ట్రపతిని కోరేవారెవరూ తాము అమాయకుడిని కావున తమ శిక్షరద్దు చేయమని అడగడం కన్నా తమకు న్యాయం జరుగనందున కోర్టులు వేసిన కఠిన శిక్షల్ని తగ్గించమనే కోరుకుంటారు. ఎందుకంటే 'క్షమ' అనేది శిక్షల్ని రద్దు చేసేందుకు కాదు. కఠిన శిక్ష సాధారణ శిక్షల మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించి వ్యక్తుల్ని సంస్కరించ డానికి కాన న్నది న్యాయ శాస్త్రాలు చెబుతున్నాయి. కుటుంబపరువు దక్కించుకోవాలనే. అదేదో తీవ్రమైన నేరాలు చేసిన వారి శిక్ష రద్దు చేయడమంటే ఎన్ని ఘోరాలు నేరాలు చేసినా ఎక్కడో అక్కడ ఉపశమనం దొరుకుతుందిలే అనే తప్పు డు సంకేతాలు నేరస్తులకు వెళ్తాయనే. ఆంధ్రప్రదేశ్‌లోని చిలుకలూరి పేట బస్సు దహనం కేసులో ముద్దాయిలకు క్షమాభిక్ష లభించినా, పార్లమెంట్‌పై దాడి కేసులో అఫ్జల్ గురుకి క్షమాభిక్ష తిరస్కరించినా ఈ సిద్ధాంతాలకులోబడే జరిగింది. తనవారు పరవారని కాదు. ఆదిమ యుగంలో ఉన్నట్లు కన్నుకుకన్ను, పన్నుకుపన్ను అనే శిక్షలు కాల క్రమేణా మారిపోయి కారాగారా వాసానికి పరిమితమ య్యాయి. అందులోనే నేర తీవ్రతను బట్టి మరణశిక్ష, యావజ్జీవ ఖైదులుగా పొడిగించారు. ఏది ఏమయినా జీవించేహక్కు, యావజ్జీవం బందిఖానాలో ఉండడం వీటిలో ఏదైనా కఠినత్వమే. ఎవరూ కావాలని జీవించే హక్కును కాలరాసుకోరు అనే సూత్రానికి లోబడి 'ఉరిశిక్ష'లు రద్దుచేయాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వారు ఎంతో కాలంగా పోరాడుతున్నారు. భారీ జరిమానాలకు, జీవిత ఖైదులకు లొంగని, భయపడని నేరస్థులకు మరణశిక్ష వేయడం ఎంతమాత్రమూ అభ్యంతరం ఉండకూడని విష యం. మనిషిలోనే నేరాలోచన రాకుండా ఉండేందుకు, నేర ప్రవృత్తిని దూరం చేసేందుకు ఉపయోగపడే 'కఠిన శిక్ష'లే లేకుంటే కట్టుబాటుకో చట్టానికో లొంగే పరిస్థితి ఉండదు. ఎందుకంటే ఇతిహాసాల నీతి వాక్యాలకో, ఉప నిషత్తుల సారాంశాలకో, పేదరాశి పెద్దమ్మల కథల నీతి వాక్యాలకో లొంగే పరిస్థితులు కనపడటం లేదు. యూరో పియన్ దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంపొందించ డానికి, అంతర్జాతీయ వేదికపై పాక్ విశ్వసనీయలకు రెండు తీవ్రమైన శిక్షలను తప్పించాలనుకోవడం తిరోగ మన చర్య. అడుగడుగునా పరిశోధనల్లో అధునాతన సాంకేతికతను స్వీకరిస్తున్నా భారతీయులకు దాయాది దేశం చేస్తున్న న్యాయసంస్కరణలు ఏమాత్రం రుచించడం లేదు. మహిళలను వివస్త్రను చేయడమంటే ఆ నేరం హత్యతో సమానమైన నేరంగా పరిగణించాలని అందుకు మరణశిక్షే సమంజసమని సెనేటర్లు వాదించినా పాక్ సభలో ఆ దేశపు న్యాయశాఖామంత్రి అందుకు అంగీకరించలేదు. దానికి కారణం తమ రహస్య అజెండా కారణంగానే. సభలో జరిగిన చర్చకు ఆమాత్యుల వారి సమాధానమేమిటంటే మరణశిక్షల అమలులో లేని యూరప్‌లో నేర నియంత్రణ సజావుగానే ఉందికదా! అని సరిపెట్టుకున్నారు. ఇక్కడ యెమెన్‌లో 2017 నుండి ఒక హత్య కేసులో సనా సెంట్రల్ జైల్లో మగ్గుతున్న కేరళ నర్సు 'నిమిష ప్రియ' కేసు కూడా ప్రస్తావనార్హం. మరణశిక్ష పడిన 'నిమిష'ను ఆ శిక్షనుంచి తప్పుకోవాలంటే షరియా ప్రకారం ఉన్న ఒక అవకాశం దక్కినట్లయింది. కేవలం బ్లడ్‌మనీ (దియా)తో హతుని కుటుంబం నుంచి క్షమాభిక్ష లభిస్తే 'ఉరి' తప్పుతుంది. ఆమెకున్న అన్ని అవకాశాలు మూసుకుపోయినా ఆమె ప్రాణం 'ఉరికంబ' ఛాయల్లో ఊగిసలాడుతోంది. ఆమెకెవరు రక్ష. శిక్షల విషయంలో ప్రపంచమంతా ఒక ప్రాతిపదిక లేకపోవడాన్ని కూడా చర్చించాల్సి న సమయం ఆసన్నమైంది.

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కౌపర్

ఏదైనా పనిలో లీనమైనప్పుడు ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు. చాలా మంది వినోద సమయాలలో కూడా దీనిని పాటించలేరు.



చార్లెస్ కింగ్స్లే

## ప్రజావాక్కు



### ఓటర్ల జాబితా పారదర్శకంగా జరగాలి

ఇటీవల బీహార్ రాష్ట్రంలో ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియ తీవ్ర వివాదానికి దారి తీసింది. వేలాది మంది ఓటర్ల పేర్లు తొలగింపబడ్డాయన్న ఆరోపణలు, తప్పుడు చేర్పులు, ఒకే వ్యక్తికి బహుళ ఓటింగ్ హక్కులు లభించడం లాంటి విషయాలు ప్రజల్లో ఆందోళనకు దారి తీశాయి. ఒకవర్గం పేర్లు ఉద్దేశపూర్వకంగా తొలగించడమో, మరొక వర్గం పేర్లు చేర్చడమో జరిగితే ప్రజాస్వామ్యంలో విశ్వాసం నశిస్తుంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలి. జాబితా తయారీకిపూర్తి పారదర్శకత అవసరం. ఓటరు వివరాల ఆధార్ లింకింగ్, చిరునామా ధృవీకరణ వంటి ప్రక్రియలు నిబంధనల ప్రకారం, ప్రజల అవగాహనతో జరగాలి. ప్రతి మార్పుపై సంబంధిత వ్యక్తికి ముందుగానేసమాచారం ఇవ్వాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సాంకేతిక సమస్యలు సరిదిద్దాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రతీ నెల ఒకే రోజు క్లస్టర్ స్థాయిలో స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నది. అయితే సమావేశాల రోజున ఉపాధ్యాయుల హాజరు నమోదు, సమావేశపు ఫీడ్ బ్యాక్ విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలో కూడా ఇదేవిధంగా జరిగింది. కానీ విద్యా శాఖ సరిదిద్దడంలేదు. జూన్ నెలలో 19వ తేదీన జరిగిన స్కూల్ కాంప్లెక్స్‌లో సాయంత్రం ఐదు గంటలనుండిఉపాధ్యాయుల ఫేషియల్‌అటెండెన్స్ యాప్‌లో హాజరు పడక ఉపాధ్యాయ ఇబ్బందులుపడ్డారు. ఉపాధ్యాయులు ఫేసియల్ అటెండెన్స్ ఇన్ టైమ్ మధ్యాహ్నం ఒంటి గంటకు రిపోర్ట్ చేయాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### వృథా ప్రయాస

నదీ జలాల పంపకం పైన బనకచర్ల ప్రాజెక్టు విషయం పైనా కేంద్రమంత్రి ద్వారా వివాద పరిష్కారం చేసుకుందామని రెండు తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులైన చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఢిల్లీ వెళ్లి సమస్యను అలాగే వదిలి పెట్టి వచ్చేసారు. పరిష్కారానికి ఓ కమిటీని వేస్తారట. ఆ కమిటీ రిపోర్టు ఎప్పటికి వస్తుందో, వచ్చినా ఆమోదయోగ్యంగా ఉంటుందో లేదో చెప్పలేం.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### హిందీ భాషపై స్టడీ అవర్స్ అవసరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లు సాధించినప్పటికీసొంతంగా ప్రభుత్వాన్ని పెట్టుకోగలసత్తా ఉన్నప్పటికీ రాజకీయ అవసరాలు కారణంగా భారతీయ జనతా పార్టీ జనసేన పొత్తుపెట్టుకున్నది. సొంత నిర్ణయాలు తీసుకునే స్థితిలో పడిపోయింది. ఈ నేపథ్యంలో హిందీభాషను దక్షిణాది మీదరుద్దడానికి పవన్ కళ్యాణ్‌ను పావుగా ఎంచుకున్నది. విద్యా శక్తి పేరుతో ఐఐటి కాన్సెప్టును నాలుగు నుండి ఐదు వరకు స్టడీ అవర్‌గా మ్యాథమెటిక్స్ సైన్స్ ఇంగ్లీష్‌లతో సక్సెస్ స్టోరీలను చెబుతూ, కెరీర్ గైడెన్స్ చేస్తూ మోటివేట్ చేయమని సూచించింది. ఈనేపథ్యంలో హిందీ భాష ఆరవతరగతి నుండి పదవ తరగతి వరకు చదివినప్పటికీ హిందీలో ఏ విద్యార్థిని విద్యార్థి అనర్గళంగా మాట్లాడలేకపోతున్నారు. విద్యాశాఖ పర్యవేక్షణా అధికారులు కూడా హిందీ వారికి రాక హిందీ టీచర్ ఏమి రాస్తాది రైట్ అని టిక్ పెట్టి వెళ్ళిపోతున్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### స్థానికులుగా నిరూపించుకోవాలి

బీహార్‌లో ఎన్నికల ఓటర్ లిస్ట్ సమగ్ర సవరణ పేరుతో ఎన్నికల సంగం చేపట్టిన విధానం విమర్శలకు దారితీస్తోంది. ఏ విలువలు అయితే టీఎన్ శేషన్‌కాలంలో ప్రవేశపెట్టబడ్డాయో తరవాత జెఎం లింగ్డో వంటి వారు కొనసాగించి దాన్ని పటిష్టం చేశారు. కానీ గత దశాబ్దకాలంగా ఆ సంస్థ తన స్వతంత్రతను కోల్పోయింది. బీహార్ అంటే ఒక సుసంపన్నం అయిన రాష్ట్రం కానీ ప్రభుత్వ పాలసీలు లోపంవల్ల బీహార్ దేశంలోని ఒక వలసల రాష్ట్రంగాపెరుపొందింది. మరిఎన్నికల అధికారి జూలై 15 నుండి జూలై 28 వరకు ఇచ్చిన టైం లోనే మేము బీహార్ గడ్డ మీదేపుట్టాంఅనిరుజువు చేసుకోవాల్సి నదుస్థితిలోకి నెట్టబడ్డారు.

- భారత అవినాష్, జనగామ

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

రైతులు తమ పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలంలో పశువులకు లంపి స్కిన్ మిగతా వ్యాధులు మేకలు గొర్రెలకు కూడా రోగాలు వస్తాయి. ముద్దపు చర్మవ్యాధి సోకితే పాడి రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుంది. పశు సంవర్ధక శాఖ గ్రామాల వారీగా పశువులకు ముందస్తు టీకాలు వేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెలుగు రాష్ట్రాల నీటి వాటాలు తేలేదెప్పుడు?

*70వేల టీఎంసీల నీటితో దేశాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన వారికి ఒక్క ప్రాజెక్టును కూడా సరిగ్గా కట్టడం చేతకాలేదు. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళితే దేశం మొత్తం నీళ్ల ఇస్తామని ప్రగల్భాలు పలికారు. తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం పాటుపడిన కెసిఆర్ వాటర్‌మ్యాన్ అయితే, రేవంత్‌రెడ్డి వాటామ్యాన్ అని హరీష్‌రావు విమర్శిస్తున్నారు. ఎవరు వాటర్ మ్యానో, వాటా మ్యానో లక్షకోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎందు కు పనికిరాకుండాపోయి, వెక్కిరిస్తుండటం చూస్తే ప్రజలం దరికీ అర్థమవుతుంది. కాళేశ్వరం నిర్మించిన ఇద్దరు ఇంజి నీర్ల ఇళ్లల్లో సోదాలు చేస్తే రూ.300 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు ఏసీబీ దాడుల్లో గుర్తించారు. పిల్ల చేపల ఇళ్లల్లోనే ఇన్ని ఆస్తులు దొరికితే తిమింగలాలైన మీరు ఎన్నివేల కోట్లు కాళేశ్వరంలో దోచుకున్నారో ప్రజలకు అర్థమవుతున్నది.*

డా.కప్పంపల్లి సత్యనారాయణ

ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ గోదావరి బనకచర్ల ప్రాజెక్టును తలపెట్టిన విషయాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దానిని ఆపటానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి కేంద్రానికి ఈ ప్రాజెక్టుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలుమార్లు లేఖలు రాశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలవనరులశాఖ మంత్రిని కలిసి ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని వినతిపత్రాలు ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల ఎంపీలతో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సలహాలు, సూచనలు స్వీకరించింది. అవసరమైతే దీనిపై న్యాయపోరాటం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులను ఒడ్డుతున్నది. ముఖ్యమంత్రి తెలంగాణ నీటి ప్రయోజనాలకు మరణశాసనం రాస్తున్నారని హరీష్‌రావు మాట్లాడుతున్నారు. బనకచర్లకు బీజం పడిందే బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన 2016 సంవత్సరంలో. అదే సంవత్సరం ఈప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ మొదట జీ.ఓ. ఇచ్చింది. అప్పుడు మౌనంగా ఉండి ఈరోజు అధికారం పోయింది కాబట్టి ఏదోవిధంగా వివాదం సృష్టించి రాజకీయ లబ్ధి పొందటానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తరువాత రెండు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీ విషయమై 2016, సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ.. కృష్ణానదిలో రెండు రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న, ప్రస్తుత నిర్మాణంలో ఉన్న ప్రతిపాదిత ప్రాజెక్టుల కోసం వెయ్యి టీఎంసీలకుపైగా నీరు అవసరమవుతుందని, అదే సమయంలో గోదావరినదిలో ప్రతీ సంవత్సరం 3వేల టీఎంసీలకు పైగా నీరు సముద్రంలోకి వృథాగా వెళుతోందని, ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ ఎలా సమర్థంగా వినియోగించాలో నిర్ణయించుకోవాలని కెసిఆర్ పేర్కొన్నారు. దీనితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 మార్చిలో జీ.ఓ.ఆర్.టి.నం. 230జారీ చేసి గోదావరి వరద నీటిని కృష్ణానదిలోని ప్రకాశం బ్యారేజీకి తరలించి, ఆపై కొమ్మ మూరు కాలువ ద్వారా పెదగంజం వరకు, అక్కడి నుండి గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు ఎత్తిపోతల ద్వారా పంపించి, అక్కడి నుండి పెన్నా నదిలోని సంగం బ్యారేజీకి చేర్చే పథకానికి డీపీఆర్ తయారీకి వ్యాప్కో సంస్థను నియమిం చింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదే సంవత్సరం జూన్ నెలలో జీ.ఓ.ఎం.ఎస్. నం.51 జారీ చేసి, గోదావరి పెన్నా నదుల అనుసంధానికి ఫేజ్ 1లోని పనులకు రూ. 6020.15 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఆ తర్వాత 2018 సెప్టెంబర్ 5న జీ.ఓ.ఎం.ఎస్. నం. 98 ద్వారా కొన్ని మార్పులతో ఫేజ్1లోని గోదావరి పెన్నా నదుల అనుసంధానం పనుల కోసం రూ.6020.15 కోట్లతో పరిపాలన అనుమతులు ఇచ్చింది. తదుపరి అక్టోబర్‌లో ఈ ప్రాజెక్టు కింద రెండు ప్యాకేజీలకు టెండర్లు ఆహ్వానించారు. దీనితో గోదావరి, పెన్నా లింక్ ప్రాజెక్టు కింద పనులు

పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. దానికి ఇరు రాష్ట్రాల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర అధికారుల సమక్షంలో ఈ సమావేశం జరిగింది. ఇది రహస్యంగా జరిగిన సమావేశం కాదు. ఇందులో రాష్ట్రాల మధ్య నీటివాటాల విషయం చర్చకు రాలేదు. రాయలసీమకు గోదావరి నీటిని జగన్ చేతిలో కెసిఆర్ పెట్టారనే విషయం వీడియోలు, వివిధ పత్రికల్లో వచ్చి అప్పటి వార్తలు బహిర్గతమవటంతో.. ప్రజల దగ్గర బీఆర్ఎస్‌కు ముఖం చెల్లటం లేదు. దీనిని కప్పిపుచ్చుకోవటం కోసం చంద్రబాబు



కు గోదావరి నీటిని రేవంత్‌రెడ్డి ధారాదత్తం చేస్తున్నారు. దీనికి ఆధారాలు మాత్రం చూపటం లేదు. రాష్ట్రం విడిపోయిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కృష్ణాపై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో ఆ నీటిని తెలంగాణ ఉపయోగించుకోలేకపోయింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 1200 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ అదనంగా తరలించుకుపోయింది. బీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల రంగంపై పదేండ్లలో 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి, 199 టీఎంసీల నీటిని ఉపయోగించింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేనాటికి కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే.. ఎస్ఎల్‌బీసీకి 40 టీఎంసీలు, కల్వకుర్తికి 40, నెట్టెంపాడుకు 25, పాలమూరు రంగారెడ్డికి 95, డిండికి 30 టీఎంసీల నీళ్లు మనం ఉపయోగించుకునే అవకాశం ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో ఈప్రాజెక్టులు 70, 80శాతం పూర్తయ్యాయి. అయినా వాటిలో ఒక్క ప్రాజెక్టును కూడా బీఆర్ఎస్ పూర్తి చేయకపోవడంతో దక్షిణ తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది. కృష్ణాలో ఆంధ్రప్రదేశ్‌కు 512టీఎంసీలు, తెలంగాణకు 299టీఎంసీల చొప్పున నీటి కేటాయింపులకు 2016వ సంవత్సరంలో కెసిఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆంధ్రా 66, తెలంగాణ 34 నిష్పత్తిలో నీటిని వాడుకోవాలి. కానీ, ఏ ఒక్క సంవత్సరం కూడా తెలంగాణ తనకు కేటాయించిన నీటిని వాడుకోలేదు. గత 10ఏళ్లలో ఆంధ్రా మాత్రం ప్రతీ సంవత్సరం తనకు కేటాయించిన నీటికన్నా ఎక్కువ నీటిని తరలించుకుపోతుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తుండిపోయింది. బీఆర్ఎస్ పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులు పూర్తిచేయకపోవడంతోనే మనకు రావాల్సి న వాటా నీటిని కూడా ఉపయోగించుకోలేక పోయాము. నాడు అధికారంలో ఉండి అలయ్ బలయ్ చేసుకుంటూ ఇరు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై దృష్టిపెట్టలేదు. నేడు ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టగానే ఇరురాష్ట్రాల మధ్యజల వివాదాల పేరిట సెంటిమెంట్‌కు ఆజ్యం పోసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. కృష్ణా నీటిని అప్పటి ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌కు కెసిఆర్ తాకట్టుపెట్టినందుకే కృష్ణా బేసిన్ జిల్లాల్లోని మొత్తం 36 సీట్లలో మూడింటిని మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. కృష్ణా పరివాహక ప్రాంతం 70శాతం తెలంగాణలో ఉంటే, 30శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉందని, కనుక కృష్ణా జలాల్లో 70శాతం వాటా తెలంగాణకు కావాలని, గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తరువాతే ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం బనకచర్లపై నిరభ్యంతర పత్రం ఇవ్వాలని గతమార్చిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌ను కలిసి విన్నవించారు. సముద్రంలో కలుస్తున్న 70వేల టీఎంసీల నీళ్లు వృథాగా కలిసిపోతున్న 3వేల టీఎంసీల గోదావరి నీటిని కృష్ణాకు తరలించి ఉపయోగించుకోవాలని కెసిఆర్ జగన్‌కు సలహా ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలోని నదులలో ప్రవహించే నీటిపైనే కాదు.. దేశం మొత్తం ప్రవహించే నీళ్లపై సైతం నీటిపారుదల ఇంజినీర్ కెసిఆర్ అధ్యయనం చేసి నిగ్గు తేల్చారు. దేశంలో నీటి వసతి లేక దాదాపు 44కోట్ల ఎకరాల భూమి సాగుయోగ్యం కావడం లేదు. కనీసం ప్రతి ఏటా సముద్రంలోకి పోతున్న 70వేల టీఎంసీల నీటిని వాడుకోలేకపోతున్నామని, తాగు, సాగునీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2022వ సంవత్సరంలో టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. జాతీయ పార్టీ పెట్టి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పడం ద్వారా ఈ నీటిని పొలాలకు మళ్లిస్తానని ఆయన ప్రగల్భాలు పలికారు. రాష్ట్రంలో కట్టక కట్టక ఒకే ఒక్క కాళేశ్వరం లాంటి పనికిమాలిన ప్రాజెక్టు కట్టి తెలంగాణ ప్రజల నెత్తిన పెట్టారు. దేశ రాజకీయాల్లో చక్రంతిప్పుతానని అత్యాశకు పోయిన కెసిఆర్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా చుట్టి తెలంగాణ ప్రజలు ఆయనను ఫామ్ హౌస్‌కు పరిమితం చేశారు. 70వేల టీఎంసీల నీటితో దేశాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన వారికి ఒక్క ప్రాజెక్టును కూడా సరిగ్గా కట్టడం చేతకాలేదు. తాను జాతీయరాజకీయాల్లోకి వెళితే దేశం మొత్తం నీళ్ల ఇస్తామని ప్రగల్భాలు పలికారు. తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం పాటుపడిన కెసిఆర్ వాటర్‌మ్యాన్ అయితే, రేవంత్‌రెడ్డి వాటామ్యాన్ అని హరీష్‌రావు విమర్శిస్తున్నారు. ఎవరు వాటర్ మ్యానో, వాటా మ్యానో లక్షకోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు పనికిరాకుండాపోయి, వెక్కిరిస్తుండటం చూస్తే ప్రజలందరికీ అర్థమవుతుంది. కాళేశ్వరం నిర్మించిన ఇద్దరు ఇంజినీర్ల ఇళ్లల్లో సోదాలు చేస్తే రూ.300 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు ఏసీబీ దాడుల్లో గుర్తించారు. పిల్ల చేపల ఇళ్లల్లోనే ఇన్ని ఆస్తులు దొరికితే తిమింగలాలైన మీరు ఎన్నివేల కోట్లు కాళేశ్వరంలో దోచుకున్నారో ప్రజలకు అర్థమవుతున్నది. •

# ఇజ్రాయెల్ యుద్ధకాంక్షకు బలిపశువులెందరో!


మహమ్మద్ ఆరిఫ్

నేను ఎన్నో మృతదేహాల వాసనను భరించాను. ఇక భరించలేను..ఇది గాజా స్ట్రిప్, లెబనాన్ యుద్ధంలో సైనిక సేవల్లో పాల్గొన్న డానియర్ ఎడ్రీ అనే సైనికుడు తన సూసైడ్ నోట్‌లో రాసిన వ్యాఖ్యలివి. ఒక ఏడాది పాటు ఆపరేషనల్ డ్రైవర్‌గా పని చేసిన అతను తీవ్రమైన మానసిక ఒత్తిడితో 2025లో జూలైలో బిరియా ఫారెస్ట్‌లో తను తాను గన్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గాజాలో యుద్ధ అనుభవాల తర్వాత ఎలిరాన్ మిజ్రాహీ అనే సైనికుడు పోస్ట్‌ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీఎస్డీ) అనే మానసిక వ్యాధితో బాధపడుతూ మళ్లీ యుద్ధానికి పిలిచే ముందు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గోలానీ బ్రిగేడ్‌కు చెందిన మరో సైనికుడు స్డేతైమన్ సైనిక స్థావరంలో తన సహచరుడి రైఫిల్‌తో కాల్చుకొని సూసైడ్ చేసుకున్నాడు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. 2023 అక్టోబర్‌లో హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎంతో మంది ఇజ్రాయెలీ సైనికులు మానసిక కుంగుబాటుతో ప్రాణాలు తీసుకున్నట్టు అనేక నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. యుద్ధకాంక్షతో గాజాలో మారణహోమాన్ని సృష్టించడమే కాకుండా లెబనాన్ తోపాటు పలు దేశాలపై తరచూ దాడులకు పాల్పడుతూ సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇజ్రాయెల్ సొంత సైనికుల ప్రాణాల గురించి కూడా పట్టించుకోవడం లేదని స్పష్టమవుతున్నది. గాజాలో 2023 అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైన తర్వాత సుమారు 390 మంది సైనికులు మరణించినట్లు స్వయంగా ఐడీఎఫ్ వెల్లడించింది. అయితే ఇవి దీనికి రెట్టింపు ఉండవచ్చని తెలుస్తున్నది. సైనికుల కొరత కారణంగా ఇజ్రాయెల్ రిజర్విస్టుల పేరుతో లక్షలాది మందిని బలవంతంగా యుద్ధభూమిలోకి పంపిస్తున్నది. గాజాలో యుద్ధాన్ని విస్తరించడానికి ఇజ్రాయెల్ సుమారు మూడు లక్షల మంది రిజర్విస్టులను పిలిచింది. వీరిలో చాలా మందికి యుద్ధంలోకి వెళ్లడానికి ఇష్టం లేకపోయినా బలవంతంగా వెళ్లాల్సి వచ్చింది. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారినికూడా యుద్ధంలోకి తిరిగి పంపించినట్లు హారెట్జ్ అనే మీడియాసంస్థ తన నివేదికలో పేర్కొన్నది. మా సైనికులు యుద్ధం చేయడానికి నిబద్ధత చూపడం లేదు. అందుకే మేము మానసికంగా అస్థిరంగా ఉన్నవారిని కూడా నియమించుకోవాల్సి వస్తున్నది అని ఒక సైనిక అధికారి తమకు చెప్పినట్లు హారెట్జ్ తన నివేదికలో పేర్కొన్నది. సాధారణ పౌర జీవితంలో ఉన్న వారిని రిజర్విస్టులుగా, గాజా, లెబనాన్‌లో యుద్ధం కోసం ఇజ్రాయెల్ బలవంతంగా పంపించింది. యుద్ధ ఒత్తిడి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో ఈ రిజర్విస్టులు తీవ్ర మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. పదేపదే హింసాత్మక దృశ్యాలు, పౌర మరణాలు చూడడంతోపాటు మృతదేహాల రవాణా వంటి భయానక అనుభవాలను ఎదుర్కోవడంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో సైనికుల్లో పోస్ట్‌ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీడీఎస్) బాధితుల సంఖ్య పెరిగినట్టు అనేక నివేదికలు చెబుతున్నాయి. బలవంతంగా యుద్ధంలోకి నెట్టడం, మానసిక ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడంతో ఇజ్రాయెల్ సైనికుల ఆత్మహత్యల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతున్నది. ఇజ్రాయెలీ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ఆత్మహత్యల గురించి అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ హారెట్జ్, అల్ మయాదీన్ వంటి మీడియా సంస్థలు పలు అంశాలను వెలుగులోకి తెస్తున్నాయి. గాజాలోయుద్ధం ప్రారంభమైన 2023 అక్టోబర్ నుండి 43 మంది సైనికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ సంస్థలు నివేదించాయి. ఈసంఖ్య 2011 తర్వాత అత్యధికమని పేర్కొన్నాయి. కాగా, ఈ ఆత్మహత్యల్లో ఎక్కువ భాగం రిజర్విస్టులదని, వీరు గాజా, లెబనాన్‌లోని యుద్ధ రంగాల్లో తీవ్రమైన హింసను చూశారని పేర్కొన్నాయి. యుద్ధంలో ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలుకోల్పోతున్నా మానసిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, ఆ దేశ పాలకులు పట్టించుకోవడంలేదు. సైనికులకు మానసిక ఆరోగ్యం విషయంలో సహాయమందించడానికి 800మంది మానసిక ఆరోగ్య అధికారులను నియ మించినప్పటికీ చాలా మంది సైనికులు తగినసమయంలో సహాయం పొందలేకపోతున్నారు. ఒక నివేదికప్రకారం సుమారు9వేలమంది సైనికులకు మానసికంగా అశక్తులుగా ఇజ్రాయెల్ వర్గీకరించింది. •

# గురుకులాల్లో సౌకర్యాలోద్దా?

డాక్టర్ మోటె చిరంజీవి

నాలుగు గోడల తరగతి గది విజ్ఞానాన్ని అందించే నిధి. గురువులు కొలువుండే సన్నిధి, అజ్ఞాన అంధకారాన్ని తొలగించే దీపం, విజ్ఞాన కుసుమాలను వికసింపచేసే నందనవనం. క్రమశిక్షణను అలవరిచే కుటీరం, నల్లబోర్డు చూపును విశాల ప్రపంచం, సుద్దముక్క పంచును తరగని విజ్ఞానం. గురువు చేతి కర్ర నేర్పును విచక్షణా జ్ఞానం, కలలను సాకారం చేసే బృందావనం, గమ్యాన్ని నిర్దేశం చేసే గురుకులం, జీవితాలను నిలబెట్టే ఆలయం, ఒకప్పుడు గురుకులాలు అలా వుంటే, ఇప్పుడు గురుకులాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్యలు చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారు. పిల్లల మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపు కోత మిగుల్చుతున్నాయి. పేద విద్యార్థులకు విద్యతో పాటు వసతి, ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వసతి గృహాల్లో కనీససౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్నది. ఏడాదిగా హాస్టళ్లలో అనుమానాస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహారం తిని చనిపోవడం వంటి ఘటనలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో విద్యార్థినులు వ్యాధుల బారిన పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. దశాబ్దాలుగా సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగుపడకపోగా పాలకుల చిన్న చూపు కారణంగా దిగజారుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాటిలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతులు, సవాలక్ష



సమస్యలతో అస్తవ్యస్తంగా ప్రభుత్వ గురుకులాలు మారాయి. సరిపడా గదులు లేక కొన్ని, ఉన్నా శిథిలమై పెచ్చులూడే తరగతులు, కురుస్తున్న భవనాల కింద భయం భయంగా విద్యార్థులు చదువుకోవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. ఇక చాలాచోట్ల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, స్నానగదులు లేవు, వాటికి తలుపులు కూడా లేవు. మల విసర్జనకూ బాటిళ్లు తీసుకొని ఆరుబయటకు వెళ్లాల్సి నదుస్థితి దాపురించింది. ఈక్రమంలోపాములు, తేళ్లు వంటి విషపురుగులూ కుట్టిన సందర్భాలూ లేకపోలేదు. చాలా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించడం లేదు. గత ప్రభుత్వం గురుకులాలు, ఆశ్రమ పాఠశాలు, హాస్టళ్లకు సన్నబియ్యంతోపాటు బలవర్ధకమైన పౌష్టికాహారం సరఫరా చేసింది. విద్యార్థులు కూర్చునేందుకు కుర్చీలు, పడుకోనేందుకు గార్మెంట్స్ లేక నేలపైనే కూర్చోబెట్టి క్లాసులు చెప్పడం, రాత్రివేళల్లో అదే నేలపైనే పడుకోబెట్టడడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉన్న రాత్రి సమయంలో విపరీతంగా కొడుతున్నాయి అంటున్నారు విద్యార్థులు. వీటి నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలి. కలుషిత నీటి వల్ల విద్యార్థులు పలుమార్లు జ్వరాల బారిన పడుతున్నారు. అలాగే మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా అపరిశుభ్రంగానే ఉంటున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తోంది. అలాగే శుచి, రుచికరమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. బెంచీలు లేక విద్యార్థులు నేలపైనే కూర్చొని పాఠాలు వింటున్నారు. డార్మెట్రీలో బెడ్స్ కూడా లేక నేలపైనే పడుకోవాల్సి వస్తోంది. వసతి గృహంలో తలుపులు, కిటికీలు లేకపోవడంతో విద్యార్థులు రాత్రి సమయంలో భయపడుతున్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవు. అరకొర ఉన్న వాటికి సైతం తలుపులు లేవు. ఇంకా తీవ్రమైన సమస్య ఏంటంటే నీటి వసతి కూడా లేదు. ఇక ఇతర సమస్యలు ఎలాగో తిష్టవేసి కూర్చుని ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తెలంగాణలో అంతంత మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక గురుకులాలు ఏర్పడ్డాయి. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 200 హాస్టల్‌లు కూడా లేవు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సుమారు 1100 వరకు గురుకులాలు ఏర్పాటు చేసి, 6 లక్షలకు పై చిలుకు విద్యార్థులు చదువుతున్నారు. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన ప్రస్తుత ప్రభుత్వం గురుకులాల విషయంలో, అనేక మంది విద్యార్థులు అస్వస్తకు గురై చనిపోతున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కావలసిన నిధులను కుడా విడుదల చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన భోజనం, రక్షణ అందించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుకుంటున్నారు. •

# పహాల్గాంపై చర్చ జరపవలసిందే

## లోక్‌సభ, రాజ్యసభలో పట్టుపట్టిన విపక్షాలు

## చర్చకు సిద్ధమేనన్న ఎన్డీయే పక్షం

## తొలిరోజే ఉభయసభల్లో వాడివేడి చర్చలు






**న్యూఢిల్లీ,జూలై 21:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు లోక్ సభ, రాజ్యసభలో విపక్షాలు పట్టుపట్టాయి. భారత్ పాక్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డాయి. దీనిపై పార్లమెంటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై చర్చ కోసం రూల్ 267 కింద వారు రాజ్యసభలో వాయిదా నోటీసులను అందించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలపై చర్చలో పాల్గొనేందుకు నిరాకరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై రెండు రోజుల పాటు ఉభయ సభల్లో చర్చించాలని జీరో అవర్‌లో ఖర్గే డిమాండ్ చేశారు. దీనిపై విపక్ష ఎంపీలంతా పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. 12 గంటలకు రాజ్యసభలో క్వశ్చన్ అవర్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈక్రమంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను నేటికీ గుర్తించలేదన్నారు. ఉగ్రదాడి జరిగిన రోజు ఏప్రిల్ 22న పహల్గాంలో భద్రతా లోపాలు ఉన్నాయని స్వయంగా జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఆ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని అన్ని పార్టీలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన కొన్ని వివరాలను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్), డిప్యూటీ ఆర్మీ చీఫ్, మరో సీనియర్ ఆర్మీ ఉన్నతాధికారి వెల్లడించారని ఖర్గే చెప్పారు.

మరోవైపు విపక్షాల డిమాండ్‌పై రాజ్యసభలో కేంద్ర మంత్రి జెపి నడ్డా స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర చర్చకు నరేంద్ర మోడీ సారథ్యంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అలాంటి సైనిక ఆపరేషన్ ఎన్నడూ జరగలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడపైనా చర్చిస్తామని తెలిపారు. ఇంతకుముందు పార్లమెంటు బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలోనూ ఈ వివరాలను విపక్షాలకు తాము తెలిపామని నడ్డా చెప్పారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై సభ్యులు కోరుకున్నన్ని రోజులు పూర్తిస్థాయి చర్చ జరుగుతుందని విపక్ష ఎంపీలకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ కూడా హామీ ఇచ్చారు. దీనిపై తాను అన్ని పార్టీల నేతలతో మాట్లాడతా నన్నారు. అయితే ఆలస్యం చేయకుండా ఆపరేషన్ సిందూర్‌పై వెంటనే చర్చను మొదలుపెట్టాలని ఖర్గే కోరారు. దీనిపై నడ్డా స్పందిస్తూ, తాము చర్చ నుంచి తప్పించుకునే యత్నం చేయడం లేదన్నారు. ఈక్రమంలో రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్ కలుగజేసుకుంటూ, అన్ని పార్టీల ఎంపీలు పరస్పర గౌరవ భావంతో మెలగాలని కోరారు. పరుష పదజాలాన్ని, వ్యక్తిగత దూషణలను ఏ వేదికపైనా చేయొద్దన్నారు.

ఘర్షణలు, విమర్శలు అనేవి అర్థవంతమైన రాజకీయాలు కానే కావని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఏఒక్కరు కూడా భారత ప్రయోజనాలను వ్యతిరేకించరని ధన్‌ఖడ్ పేర్కొన్నారు. భారత నాగరికతలోని విలువలకు వ్యతిరేకంగా ఉండే నడవడిని వీడాలన్నారు. పార్లమెంటు సమావేశాలు అర్థవంతంగా జరగాలంటే, చర్చలు, సంప్రదింపులు మాత్రమే మార్గాలని జగదీప్ ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. భారతదేశ చారిత్రక బలం కూడా చర్చలు, సంప్రదింపులు, సంభాషణలపైనే ఆధారపడి ఉందన్నారు. ఆ బాటలోనే పార్లమెంటు చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. అంతర్గత కుమ్ములాటల వల్ల మన శత్రువులకు బలం వస్తుందని, మనల్ని విభజించే సామర్థ్యం వాళ్లకు లభిస్తుందన్నారు. తన నివాసంలో నోట్ల కట్టలు లభ్యమైన వ్యవహారంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై 200 మందికిపైగా ఎంపీలు పార్లమెంటులో సోమవారం అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 145 మంది ఎంపీలు, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఈ తీర్మానానికి సంబంధించిన నోటీసులు అందించారు. లోక్‌సభలో ఈ నోటీసులు అందించిన ఎంపీల్లో అనురాగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పిపి చౌదరి, సుప్రియా సూలే, కెసి వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మకు వ్యతిరేకంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద ఈ నోటీసులు అందించారు. జడ్జి తొలగింపునకు సంబంధించిన తీర్మానంపై కనీసం 100 మంది లోక్‌సభ ఎంపిలు, 50 మంది రాజ్యసభ ఎంపిలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. 145 మంది లోక్‌సభ ఎంపీలు, 63 మంది రాజ్యసభ ఎంపిలు సంతకాలు చేసినందుకు ఈ తీర్మానం తదుపరి దశకు చేరడం దాదాపు ఖాయమైంది. దీనిపై రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్ తుది నిర్ణయాన్ని తీసుకోనున్నారు. నివాసంలో నోట్ల కట్టలు లభ్యమైన వ్యవహారంతో తనకు సంబంధం లేదని జస్టిస్ యశ్వంత్ వర్మ అంటున్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన అంతర్గత దర్యాప్తు కమిటీ విచారణ జరిపి, నోట్ల కట్టలు లభ్యమైన స్టోర్ రూంపై జడ్జి, ఆయన కుటుంబానికే పూర్తి పట్టు ఉందని తేల్చింది.



## గాజాలో అన్నార్తులపై ఆగని దాడులు

### తాజా కాల్పుల్లో 90 మంది మృత్యువాత

**డెయిర్ అల్‌బలా, జూలై 21:** హమాస్ ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేపట్టిన యుద్ధం కారణంగా గాజా మరుభూమిగా మారిపోయింది. ఎక్కడచూసినా శిథిలాలే కనిపిస్తున్నాయి. అక్కడక్కడా గాజా పౌరులు దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారు. తిండి, నీరులేక ఆకలితో అలమటిస్తున్నారు. ఇటు ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు, అటు హమాస్ ఉగ్రవాదుల ఎదురుకాల్పుల మధ్య వారు నలిగిపోతున్నారు. ఈ నేపథ్యంలో గాజా పౌరుల ఆకలి తీర్చేందుకు ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు గాజాలో మానవతా సహాయ కేంద్రాలను ఏర్పాటుచేశాయి. ఈ కేంద్రాలవద్ద ఇజ్రాయెల్‌సైన్యం కాపలా కాస్తోంది. ఆకలి తట్టుకోలేక జనం ఈ కేంద్రాల వద్ద పోటెత్తుతున్నారు. వారిని నియంత్రించేందుకు సైనికులు కాల్పులు జరుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా నార్త్ గాజాలోని ఓ ఆహార పంపిణీ కేంద్రం వద్ద గుమిగూడిన జనాలను నియంత్రించేందుకు ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు జరిపిందని, ఈ ఘటనలో ఏకంగా 80 మంది మరణించారని గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ ఆరోపించింది. మరో రెండు కేంద్రాల వద్ద 10 మందికిపైగా గాజా పౌరులు మృత్యువాత పడ్డారని తెలిపింది. ఆకలి తట్టుకోలేక సాయం కోసం వచ్చిన అమాయకులపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) తూటాల వర్షం కురిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది.

కాగా, గాజాలో పౌరుల దీనస్థితికి అద్దంపట్టే సంఘటన గురించి ఐక్యరాజ్య సమితి అధికారులు వివరిస్తూ.. ఇటీవల గాజా సిటీలోకి ఐక్యరాజ్య సమితి వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ కింద 25 ట్రక్కులనిండా ఆహార పదార్థాలు, నిత్యా వసర వస్తువులను పంపించిందనిచెప్పారు. సరిహద్దుల్లో తనిఖీల తర్వాత ట్రక్కులు ఇలా గాజా సిటీలోకి ప్రవేశించాయో లేదో వందలాది మంది పౌరులు వాటిని చుట్టుముట్టారని తెలిపారు.

## అక్రమ వలసదారులను బయటకు విసిరేయాల్సిందే!

### సిబిపి అధికారిపై కాల్పులతో ట్రంప్ ఆగ్రహం

**వాషింగ్టన్,జూలై 21:** యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సిబిపి) అధికారిపై అక్రమ వలసదారుడు కాల్పులు జరిపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. అక్రమ వలసదారులను సరిహద్దు బయటకు విసిరేస్తామని చెప్పారు. దాడిచేసిన వ్యక్తిని 2023 ఏప్రిల్‌లో పట్టుకున్నప్పటికీ బహిష్కరించకుండా విడుదల చేశారని విమర్శించారు. కాల్పుల ఘటనపై ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ జో బైడెన్ పాలనలో విడుదలైన ఒక అక్రమ వలసదారుడు నిన్న రాత్రి న్యూయార్క్‌లో సిబిపి అధికారిపై కాల్పులు జరిపాడు. అతడిని 2023 ఏప్రిల్‌లో సరిహద్దు వద్ద పట్టుకున్నారు. కానీ బహిష్కరించకుండా విడుదల చేశారు. కాల్పుల్లో సిబిపి అధికారి గాయపడినప్పటికీ దాడి చేసిన వ్యక్తితో ధైర్యంగా పోరాడి ధైర్యాన్ని ప్రదర్శించాడు. డెమోక్రాట్లు మన దేశాన్ని నేరస్థుల ఆక్రమణలతో నింపారు. ఇప్పుడు వారందరినీ బయటకు విసిరివేయాలి, లేదా కేసులు నమోదు చేయాలి, ఎందుకంటే వారు మళ్లీ తిరిగి వచ్చే అవకాశం ఇవ్వకూడదు. వారు చాలా ప్రమాదకరమైన వారని ట్రంప్ ఆ పోస్టులో పేర్కొన్నారు.

న్యూయార్క్ పోలీస్ కమిషనర్ జెస్సికా టిష్ కథనం ప్రకారం.. ఈ ఘటన రాత్రి 11:50 గంటల సమయంలో ఫోర్ట్ వాషింగ్టన్ పార్క్‌లో జరిగింది. 42 ఏళ్ల ఫెడరల్ ఏజెంట్ ఒక మహిళతో కలిసి హడ్సన్ నది ఒడ్డున ఒక రాతిపై కూర్చొని ఉండగా ఇద్దరు వ్యక్తులు మోపెడ్‌పై వచ్చారు. ఒక వ్యక్తి దిగి అధి కారి వద్దకు వచ్చాడు. అతడు దోపిడీకి గురవుతున్నట్టు గ్రహించి వెంటనే తన సర్వీస్ వెపన్‌ను బయటకు తీశాడు. ఇద్దరూ కాల్పులు జరిపారు. అధికారి ముఖం, ఎడమ చేతికి గాయాలయ్యాయి. దాడిచేసిన వ్యక్తి కూడా గాయపడ్డాడు. తర్వాత నిందితులిద్దరూ పారిపోయారు. పారిపోయిన వారిలో ఒకరిని 21 ఏళ్ల అక్రమ వలసదారుడు మిగ్యూల్ మోరాగా గుర్తించారు.



## టేకాఫ్‌కు రెడీ అయిన బ్రిటిష్ రాయల్ నేవీ జెట్!

**తిరువనంతపురం,జూలై 21:** కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ నెల 14 నుంచి చిక్కుకుపోయిన బ్రిటిష్ రాయల్ నేవీ ఎఫ్35బి స్టెల్త్ యుద్ధ విమానం హైడ్రాలిక్ సిస్టమ్ లోపాన్ని ఎట్టకేలకు సరిచేశారు. ఈ విమానం యూకేకు బయలుదేరడానికి ముందు ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో రాయల్ నేవీకి చెందిన విమాన వాహక నౌక హెచ్‌ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ నుంచి విమానాన్ని డైవర్ట్ చేసి ఈ నెల 14న కేరళలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానం ఖరీదు దాదాపు 115 మిలియన్ డాలర్లు. హైడ్రాలిక్ వైఫల్యం కారణంగా గత నెల రోజులుగా ఇది తిరువనంతపురంలోనే హ్యాంగర్‌కు ఉండిపోయింది. ఈ నెల 6న బ్రిటిష్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఎయిర్‌బస్ ఎ400ఎం అట్లాస్‌లో వచ్చిన 25 మంది బ్రిటిష్ ఇంజనీర్ల బృందం ఎయిర్ ఇండియా మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్‌వో) హ్యాంగర్‌లో ఈ విమానానికి మరమ్మతులు ప్రారంభించింది. ఈ ఉదయం ఎఫ్35బి విమానాన్ని హ్యాంగర్ నుంచి బయటకు తీసుకొచ్చారు, మరమ్మతులు విజయవంతం కావడంతో యూకేకు తిరిగి వెళ్లేముందు నేడు కానీ, రేపు కానీ ట్రయల్ ఫ్లైట్ నిర్వహించేందుకుసన్నాహాలు జరుగుతున్నాయి.

## ముంబయి రైళ్లలో పేలుడు కేసులో సంచలన తీర్పు

### ప్రాసిక్యూషన్ విఫలం అయిందని బాంబే హైకోర్టు వెల్లడి

**ముంబయి,జూలై 21:** రెండుదశాబ్దాలనాటి ముంబయి రైళ్లలో పేలుళ్ల కేసులో 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2006లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి దోషులని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైందని జస్టిస్ అనిల్ కిలోర్ జస్టిస్ శ్యామ్ చందక్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిందితులు నేరం చేశారని నమ్మడం కష్టమని వివరించింది. అందువల్ల దిగువ కోర్టు విధించిన శిక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన బాంబే హైకోర్టు, వారిని నిర్దోషులుగా విడుదల చేయాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతర్వాత వివిధజైళ్లనుంచి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా కోర్టుముందుహాజరైన దోషులు తమ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై సుదీర్ఘ దర్యాప్తు అనంతరం 2015 అక్టోబరులో ప్రత్యేక కోర్టు 12 మందిని దోషులుగా నిర్ధారించింది.

వారిలో బాంబు అమర్చారన్న అభియోగాలపై ఐదుగురికి మరణ శిక్ష విధించింది. మిగతా ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ తీర్పు అప్పట్లో వెలువరించింది. అందులో దోషుల్లో ఒకడైన కమల్ అన్సారీ అనే వ్యక్తి 2021లో కొవిడ్ కారణంగా నాగ్‌పుర్ జైల్లో మృతి చెందాడు. అయితే ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై దోషులు హైకోర్టును ఆశ్రయించారు. వాటిని సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

## కేవలం రూ. 100కే ఇల్లు..! ఎక్కడో తెలుసా?



**ప్యారిస్, జూలై 21:** ఎప్పటికైనా సొంతిల్లు కొనుగోలు చేయాలనే ఆశ అందరికీ ఉంటుంది. తాము కలలు కనే నివాసం తక్కువ ధరకే.. విదేశాల్లో సొంతమయితే! ఇంకేముంది ఎగిరి గంతేస్తారు. ఇలా సొంతింటి కోసం కలలు కంటున్న ప్రజల కోసం ఫ్రాన్స్ ఓ సూపర్ ఆఫర్‌ను మన ముందుకు తీసుకువచ్చింది. ఆ దేశంలోని అంబర్ట్ అనే పట్టణంలో కేవలం ఒక్క యూరో (రూ. 100) చెల్లించి.. ఇల్లు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించింది. ఫ్రాన్స్‌లో పుయ్-డి-డోమ్ ప్రాంతంలో ఉన్న ప్రశాంతమైన పట్టణం అంబర్ట్‌లో రోజురోజుకు తగ్గిపోతున్న జనాభాను పునరుద్ధరించేందుకు ఈ వినూత్న ప్రయత్నం చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మెరుగైన మౌలిక సదుపాయాల కోసం ప్రజలు నగరాల వైపు తరలివెళ్లడంతో 19వ శతాబ్దం నుంచి ఈ ప్రాంతంలో జనాభా తగ్గుతూ వస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ పట్టణంలో 6,500 మంది నివసిస్తున్నారు. జనాభాను మరింత పెంచడానికి అక్కడి అధికారులు ఐదేళ్ల ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగానే ప్రజలకు రూ. 100కే ఇల్లు కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నారు. జనాభాను పునరుద్ధరించడం, స్థానిక పాఠశాలలు, వ్యాపారాలు వంటి వాటిని అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలతో ఈ ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇళ్లకొనుగోలుకు కేవలం వందరూపాయలు మాత్రమే అవుతున్నప్ప టికీ.. శతాబ్దాలనాటి అక్కడి భవనాలను పునరుద్ధరించడానికి దాదాపు రూ. 20నుంచి రూ. 50 లక్షలు ఖర్చయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంటిని కొనుగోలుచేసే సమయంలోనే కొనుగోలు దారులు ఆ ఇంటి పునరుద్ధరణకు కట్టుబడి ఉంటామని తెలియ జేస్తూ.. హామీ ఇవ్వాల్సి ఉంటుంది. ఫ్రాన్స్ ప్రజలతోపాటు, విదేశీయులు కూడా అంబర్ట్‌లో ఇళ్లను కొనుగోలు చేయవచ్చు. భవనాల పునరుద్ధరణకు డబ్బు కావాలనుకుంటే అక్కడి ప్రభుత్వం తక్కువ వడ్డీకి రుణాలు, పునరు ద్ధరణ గ్రాంట్లు వంటి రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది. అయితే ఇంటిని కొన్నాక కనీసం మూడేళ్లపాటు అక్కడే నివసించాల్సి ఉంటుంది. ఫ్రెంచ్‌భాష తెలిసిఉండడం తప్పనిసరి కానప్పటికీ అక్కడిస్థానికులు, వ్యాపారు లతో కమ్యూనికేట్ చేయగలిగితే బాగుంటుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అమెరికాలో గ్రీన్‌కార్డుకు రెడ్ సిగ్నల్..




**వాషింగ్టన్, జూలై 21:** అమెరికాలో ట్రంప్ సర్కారు వచ్చిన తర్వాత గ్రీన్‌కార్డులు, వీసాల జారీ, వలసపోవడం కష్టతరంగా మారాయి. అయితే.. వీటిల్లో వీసాలు, గ్రీన్‌కార్డుల జారీలో జాప్యం వల్ల ఇప్పుడు ఆ దేశ కార్పొరేట్ రంగంపై దుష్ప్రభావం చూపడం మొదలుపెట్టింది. వివిధ రంగాల్లోని కార్పొరేట్ లీడర్లు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల వర్క్ పర్మిట్లు ముగియడం.. వాటి పునరుద్ధరణ వెంటనే జరగకపోవడంతో వారు పదవుల నుంచి వైదొలగాల్సి వస్తోంది. ముఖ్యంగా శాశ్వత నివాసం కల్పించే గ్రీన్‌కార్డుల జారీలో జాప్యం వల్ల .. సక్రమమార్గంలో దేశంలోకి వచ్చి కొన్నేళ్లుగా వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న వారు కూడా వెళ్లిపోయేటట్లు చేస్తోంది. అమెరికాలోనే అతిపెద్దదైన మెట్రోపాలిటన్ ర్యాపిడ్ ట్రాన్సిట్ అథారిటీ (మార్టా) సిఇఒ కొల్లిన్ గ్రీన్‌వుడ్ జూలై 17న పదవి నుంచి వైదొలిగారు. ఆయనకు వర్క్‌పర్మిట్ కాలవ్యవధి ముగిసిపోవడం.. గ్రీన్‌కార్డ్ జారీలో జాప్యంతో ఆయన తన పదవిలో కొనసాగడం అసాధ్యంగా మారింది. దీంతో ముందస్తు రిటైర్‌మెంట్‌ను ఆయన ఎంచుకొన్నారు. ఆయన స్వస్థలం కెనడా. తమ సిఇఒకు గ్రీన్‌కార్డ్ త్వరలోనే వస్తుందని మార్టా చెప్పినా.. పదవిని వీడేందుకే గ్రీన్‌వుడ్ మొగ్గు చూపారు.

**భారతీయులకు గ్రీన్‌కార్డుల్లో భారీ జాప్యం..**

అమెరికాలో గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొన్న భారతీయులు.. ప్రాసెసింగ్‌లో తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఇమిగ్రేషన్ బ్యాక్‌లాగ్‌లో 1.13 కోట్ల దరఖాస్తులున్నాయి. ఈ స్థాయిలో పెండింగ్‌లో ఉండటం ఓ రికార్డ్. ఇక ఈ యేడాది రెండో త్రైమాసికంలో మరో 16 లక్షల కొత్త దరఖాస్తులు వచ్చి చేరనున్నాయి. ఇటీవల యుఎస్ సిఐఎస్ ప్రచురించిన డేటాషీట్‌లో ఈ వివరాలున్నాయి. ఇక రెండో త్రైమాసికంలో ప్రాసెస్ చేసిన దరఖాస్తుల సంఖ్య కూడా తగ్గింది. గతేడాది 3.3 మిలియన్ల చేయగా.. ఈసారి 2.7 మిలియన్లకే పరిమితమైంది. ఇక గ్రీన్‌కార్డ్ దరఖాస్తుదారులు వాడే ఫారమ్ ఐ-90 సగటు వెయిటింగ్ టైమ్ 0.8 నెలల నుంచి 8 నెలలకు చేరింది. ఫారమ్ ఐ-765ల్లో దాదాపు 2 మిలియన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

## 'ఒబామా అరెస్టు'! ఎఐ విడియో పోస్టు చేసిన ట్రంప్



**వాషింగ్టన్, జూలై 21:** డెమోక్రాట్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాజాగా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు సంబంధించి ఓ విడియో పోస్ట్ చేశారు. ఓవల్ ఆఫీసులో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) అధికారులు ఒబామాను అరెస్టు చేస్తున్నట్లుగా ఎఐ సాయంతో రూపొందించిన విడియో అది. 'చట్టానికి ఎవరూ అతీతులు కారు' అనే మెసేజ్ ఇస్తూ మాజీ అధ్యక్షుడిపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఆ విడియోలో తొలుత ఒబామా మాట్లాడుతూ.. 'చట్టానికి అధ్యక్షుడు అతీతుడే' అని అన్నట్లుగా ఉంది. ఆ వెంటనే పలువురు రాజకీయ నాయకులు 'చట్టం కంటే ఎవరూ ఎక్కువ కాదు' అని మాట్లాడినట్లు ఉంది. చివరకు ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఒబామా మాట్లాడుకుంటుండగా ఎఫ్‌బిఐ అధికారులు అక్కడికి వచ్చి మాజీ అధ్యక్షుడి చేతికి సంకెళ్లు వేసినట్లుగా ఈ విడియోను రూపొందించారు. ఆ సమయంలో ట్రంప్ నవ్వుతూ కన్పించడం గమనార్హం. తర్వాత ఒబామా ఖైదీ దుస్తుల్లో జైల్లో కూర్చుని ఉన్నట్లు చూపించడంతో విడియో ముగుస్తుంది. ఈ విడియోను ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేయగా..ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది. అధ్యక్ష ఎన్నికల్లో ఒబామా భారీఎత్తున మోసాలకు పాల్పడ్డారంటూ ట్రంప్ ఇటీవల ఆరోపించిన సంగతి తెలి సిందే. దాన్ని ఉద్దేశిస్తూనే అధ్యక్షుడు తాజావిడియో పోస్టు చేసినట్లు తెలు స్తోంది. గత వారం యుఎస్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ సంచలన ఆరోపణలు చేశారు. 2016 ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆతర్వాత ఆయనపాలనను నియంత్రించేందుకు ఒబామా సన్నిహిత వర్గాలు అసత్య ప్రచారం చేశాయని ఆమెఅన్నారు. ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందంటూ తప్పుడు వాదన తెచ్చారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి తన వద్ద బలమైన సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఒబామా హయాంలో పనిచేసిన వారందరినీ విచారించాలని తులసీ గబ్బార్డ్ పిలుపునిచ్చారు.

## సంక్షిప్తంగా..

### నన్ను మాట్లాడనీయడంలేదు: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూలై 21:** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోడీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు.

### అమర్‌నాథ్ యాత్రకు పెరుగుతున్న భక్తులు

**శ్రీనగర్,జూలై 21:** అమర్‌నాథ్ యాత్రకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఈ నెల 3న యాత్ర ప్రారంభం కాగా 18 రోజుల్లో మూడు లక్షలకు పైగా మంది భక్తులు హిమాలయాల్లోని మంచు శివలింగాన్ని దర్శించుకున్నారు. ఆదివారం నాటికి 3.07 లక్షల మంది యాత్రికులు పవిత్ర దర్శనం చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఆగస్టు 9న యాత్ర ముగియనుంది. ఇంకా 20 రోజులు మిగిలి ఉన్నందున ఈ ఏడాది 3.50 లక్షలకు పైగా మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉందని అధికారిక అంచనా. సోమవారం భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి రెండు ఎస్కార్ట్ కాన్వాయ్‌లలో 3,791 మంది యాత్రికులు లోయకు బయలుదేరారు. 1,208 మంది యాత్రికులతో బాల్టాల్ బేస్ క్యాంప్‌కు 52 వాహనాలతో కూడిన మొదటి ఎస్కార్ట్ కాన్వాయ్ తెల్లవారుజామున 3.33 గంటలకు బయలుదేరగా, 2,583 మంది యాత్రికులతో పహాల్గామ్ బేస్ క్యాంప్‌కు 96 వాహనాలతో కూడిన రెండవ ఎస్కార్ట్ కాన్వాయ్ తెల్లవారుజామున 4.06 గంటలకు బయలుదేరిందని అధికారులు తెలిపారు.

### డెల్టా ఎయిర్ విమానాన్ని ఢీకొట్టబోయిన యుద్ధ విమానం

**ప్యారిస్,జూలై 21:** ఆకాశంలో పెను ప్రమాదం తప్పింది. ఒక ప్రయాణికుల విమానం.. యుద్ధ విమానాన్ని ఢీకొట్టే ఘటన త్రుటిలో తప్పింది. గత వారం జరిగిన ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పారిస్ నుంచి సిన్సినాటి నార్తర్న్ కెంటకీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న డెల్టా ఎయిర్ లైన్స్ విమానానికి అమెరికాకు చెందిన యుద్ధ విమానం బీ52 బాంబర్ అతి సమీపానికి వచ్చింది. అప్రమత్తమైన డెల్టా విమాన పైలట్ ఫ్లైట్‌ను వెంటనే కొన్ని అడుగుల కిందికి దించడంతో ప్రమాదం తప్పింది. యుద్ధ విమానం సమీపంలోకి వచ్చిన విషయాన్ని 'ఎవరూ మాకు చెప్పలేదు' అని పైలట్ చెప్పడం గమనార్హం. రాడార్ కంట్రోల్‌లో కమ్యూనికేషన్ లోపం కారణంగానే ఇది జరిగినట్టు తెలుస్తోంది. ఈ నెల 10న ఒక బీ52 హెచ్ స్ట్రాటోఫోర్ట్రస్ బాంబర్ సమీపంలోకి వచ్చి డెల్టా విమానాన్ని ఢీకొన్నంత పనిచేసింది. అప్పుడు డెల్టా విమానం 30 వేల అడుగుల ఎత్తులో ఎగురుతోంది. బీ52 విమానం సమీపంలో ఉందని గుర్తించిన పైలట్ వెంటనే అప్రమత్తమై అగ్రెసివ్ మాన్యువర్ చేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

### బోర్డును తప్పుగా ప్రదర్శించిన కండక్టర్ సస్పెన్షన్

**తిరువణ్ణామలై,జూలై 21:** తిరువణ్ణామలై వెళ్లే బస్సులో తిరువణ్ణామలైకి బదులుగా అరుణాచలం అని బోర్డు ప్రదర్శించినందుకు తమిళనాడు ఆర్టీసీ యాజమాన్యం ఒక కండక్టర్‌ను సస్పెండ్ చేసింది. ఈ సంఘటన ఈ నెల 15వ తేదీన చోటు చేసుకుంది. కళ్లకురిచ్చి ప్రభుత్వ రవాణా సంస్థ డిపో నుంచి ఒక బస్సు బెంగళూరుకు బయలుదేరింది. ఈ బస్సు ముందుభాగంలో ఎల్‌ఈడీ తెరపై తిరువణ్ణామలైకు బదులుగా అరుణాచలం అని ఆంగ్ల అక్షరాలలో ప్రదర్శించారు. దీనిని గమనించిన కొందరు ప్రయాణికులు సెల్‌ఫోన్‌లో ఫొటో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఈ విషయంపై ప్రభుత్వ రవాణా సంస్థను ప్రశ్నించారు.

### సాంబార్‌లో విషం కలిపి భర్తను హత్యచేసిన భార్య

**చెన్నై,జూలై 21:** దేశ వ్యాప్తంగా భర్తలను హతమారుస్తున్న భార్యల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది. ఈ మధ్య కాలంలో ఈ ఘటనలు మరింత ఎక్కువయ్యాయి. తాజాగా తమిళనాడులో ఇదే కోవకు చెందిన ఘటన మరొకటి చోటుచేసుకుంది. తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో దారుణం జరిగింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ భార్య తన భర్తను సాంబారులో విషం కలిపి హతమార్చింది.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/21/2025 11:15 PM Page 1



## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం, జూలై 21, (ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గం పరిధిలో గల చోడవరం, మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 5 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సోమవారం పార్టీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఆరు లక్షల ,93వేల 528 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు అందజేశారు. చోడవరం గోవిందమ్మ కాలనీకి చెందిన గోల్కొండ అరుణ అనే ఆమె కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం లక్ష పదివేల రూపాయలు,తట్టబంద గ్రామానికి చెందిన నమ్మి అప్పారావుకు వెన్నుపూసకు ఆపరేషన్ నిమిత్తం2 లక్షల18 వేల 290 రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో మరణించిన గర్నికం గ్రామానికి చెందిన ఆర్లే నూకరాజు భార్య చిన్నమ్మలకు 1 లక్ష 24 వేల 015 రూపాయల చెక్కును ఇచ్చారు. పొన్నవోలు గ్రామానికి చెందిన ముచ్చకర్ల వరహాలమ్మకు శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష 20 వేలు చెక్కును అందజేశారు. మరుపాక గ్రామానికి చెందిన వి సత్యలక్ష్మి కి వైద్య సహాయం నిమిత్తం 1 లక్ష 21 వేల 223 రూపాయల చెక్కును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, గోవిందు, నాగేశ్వరరావు, రాంబాబు, ఈశ్వరరావు, రావికమతం మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మరుపాక ఎంపీటీసీ సూర్యనారాయణ మాజీ ఎంపిటిసి జెర్రిపోతుల రాంబాబు, గొర్లె శ్రీనివాసరావు, తట్టబంద ఎంపీటీసీ శేషుబాబు, గర్నికం గ్రామానికి చెందిన విశాఖ డైరీ అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ప్లై ఓవర్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల స్థల పరిశీలన

### - ఆందోళన బాటలో నాగరాజుపేట బాదిత కాలనీవాసులు

**పాయకరావుపేట,జూలై 21 (ప్రభాతవార్త**



స్థానికంగా గల తుని, పాయకరావుపేట జంట పట్టణాలలో విపరీతంగా పెరిగిన ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు వీలుగా నాగరాజు పేట రైల్వే గేటు నుంచి లింగాల తోట కాలనీ మీదుగా బైపాస్ వరకు గల జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ రూ.100 కోట్లతో ప్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు కాగా పోలీస్ బందోబస్తు నడుమ భూ సేకరణకు స్థానిక రెవెన్యూ అధికార యంత్రాంగం సోమవారం సన్నాహాలు చేపట్టింది. భూ సేకరణ విషయమై స్థానిక తహసిల్దార్ ఎస్‌వి మహేష్ రావు తమ రెవెన్యూ సిబ్బంది సహా పోలీస్ బందోబస్తుతో స్థల పరిశీలనకు అక్కడకు విచ్చేశారు.ఈ విషయం తెలిసిన పట్టణంలోని నాగరాజు పేట బాదిత కాలనీవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తమ విలువైన భవనాలు, ఇల్లు, వాకిళ్ల సహా కోట్ల విలువ కాగల స్థలాలలో ప్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపడతారన్న వార్త గుప్పుమ డంతో స్థానిక నాగరాజు పేట సహా లింగాల తోట కాలనీవాసులు ఆందోళన బాట పట్టారు.అప్పటి స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళనకు దిగిన బాధిత కాలనీవాసులకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికల గురించి కాలనీవాసులకు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు వివరించడంతో అక్కడి పరిస్థితి కొంత సద్దుమణిగింది.కాగా ఈ ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థానిక నాగరాజు పేట, లింగాల తోట కాలనీల లోని 33, 34, 35, 100,101 సర్వే నెంబర్లలో నాగరాజు పేట కాలనీ (స్టానిక్ బస్టాండ్) నుంచి బైపాస్ రోడ్ వరకు సుమారు 80 అడుగుల వెడల్పు వరకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ముందస్తు ప్రణాళికలననుసరించి స్థానిక రెవెన్యూ అధికార యంత్రాంగం అందుకు అవసరమైన స్థల సేకరణకు వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో ఎనిమిది మీటర్ల వెడల్పు న ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సహా రిటైనింగ్ వాలు, అలాగే ఇరువైపులా మూడున్నర మీటర్ల వెడల్పుతో సర్వీసు రహదారుల ఏర్పాటుకు వీలుగా స్థల సేకరణకు సన్నాహాలు చేస్తున్నట్లు రెవెన్యూ అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక తాహసిల్దార్ మహేశ్వర రావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ త్రినాధరావు, వీఆర్వో డి.సునీత సహా సంబంధిత రైల్వే, రహదారులు మరియు భవనాలు, నీటిపారుదల శాఖ ల అధికారులు సహా సిబ్బంది ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు.

## సర్పంచ్‌గా అప్పారావు సేవలు మరువలేనివి

**రాంబిల్లి జూలై 21 (ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో సీనియర్ నేత దివంగత ద్వారపురెడ్డి అప్పారావు పెద్దకర్మ సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు, ఈ సంస్మరణ సభకు మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఎలమంచిలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి రమణమూర్తి రాజు, చోడవరం మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు, నాయకులు ముందుగా అప్పారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అప్పారావు సర్పంచిగా సుదీర్ఘ కాలం పాటు గ్రామానికి మెరుగైన సేవలు అందించారని నాయకులు కొనియాడారు, ఈ రాజకీయ ప్రయాణంలో ఆయనతో గ్రామ అభివృద్ధి సేవలో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో వైసిపి జడ్పిటిసి సభ్యుడు ధూళి నాగరాజు, రాంబిల్లి అచ్చుతాపురం వైకాపా మండల అధ్యక్షుడు పిన్నమరాజు కిషోర్ రాజు, నాయకులు జీవి రమణమూర్తి రాజు (శ్రీనుబాబు), దేశం శెట్టి శంకర్రావు, లాలం రాము, నెట్టెం సత్యనారాయణ, కర్రి ఆదినారాయణ, మండల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో ఇళ్ల స్థలాలు..కేటాయింపు

**రాంబిల్లి జూలై 21 (ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం విజయరామపురం నారప్ప కొంప, అగ్రహారం గ్రామాలకు చెందిన నిర్వాసితులకు సోమవారం స్థానిక ఏపీఐఐసీ కార్యాలయంలో లాటరీ ద్వారా ఇళ్ల స్థలాలను కేటాయించారు. సెజ్ లో భూములు ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ లాటరీ పద్ధతిలో ఇళ్ల స్థలాలు కేటాయించడం ద్వారా బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న మాకు కూటమి ప్రభుత్వం మా ఆశలు నెరవేర్చిందని ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మరియు తహసీల్దార్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వాడరాంబిల్లి బీచ్‌లో వ్యక్తి..మృతి

**రాంబిల్లి, జూలై 21, (ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం వాడపాలెం బీచ్ లో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం రాంబిల్లి మండలం యాతపేట గ్రామానికి చెందిన పెనుగొండ అప్పలరావు (తాతాజీ) 52సం (సు దాసయ్య, ఈరోజు ఉదయం ఏడు గంటలకు స్నానానికి రాంబిల్లి బీచ్‌కు వెళ్లానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లడం జరిగింది, ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేస్తుండగా సాయంత్రం వాడపాలెం బీచ్‌లో మృతదేహం లభ్యమయ్యింది, మృతిని భార్య పోలమ్మ ఇచ్చిన వివరాలు ప్రకారం నా భర్త రోజు సముద్రం స్నానానికి వెళుతుంటాడు ఈరోజు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయి ఉంటారని పోలీసులకు కంప్లైంట్ చేశారు, ఈ కంప్లైంట్ ఆధారంగా కేసు నమోదు చేసి మరణించిన వ్యక్తిని అనకాపల్లి మార్చురీకి తరలించామని ఎస్సై డి.నాగేంద్ర తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి చంద్రబాబు లక్ష్యం: ఎమ్మెల్యే శిరీషాదేవి

**రాజవొమ్మంగి, జూలై 21, (ప్రభాతవార్త**




గ్రామాల అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. జడ్డంగి పంచాయితీ రేవటిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొని ఇంటింటా కూటమి పాలనలో అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గణజల తాతారావ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, వాసంశెట్టి గంగాధర్, కాక్కూరి సత్యసుందరరావు, కంఠపురెడ్డి వీరబాబు, చెక్కా పండుబాబు, గట్టి మాణిక్యం, వడల కుమార్ బాబు, ముప్పన మోహన్, రేలంగి శ్రీను, చెక్కా లోవరాజు, షేక్ బాజీ, వెల్లం వీరబాబు, బేసు నూకరాజు,సాగిన చిన్నమ్ములు, బత్తుల లక్ష్మి, పూజారి సత్యవతి, గూడెం సీత, గూడెం చిన్నాలమ్మ, గూడెం శ్రీను గూడెం గోపాలకృష్ణ, గంగిరెడ్ల బుజ్జి, తెల్ల లక్ష్మీ, కోఖరి గంగాధర్, మొండెం రాజబాబు, పోసిన బుజ్జి, జడ్డంగి పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు, సి. ఐ సన్యాసినాయుడు, ఎస్. ఐ.చినబాబు, అడిషనల్ ఎస్. ఐ విజయకుమార్, లత సిబ్బంది బందోబస్తు నిర్వహించారు

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం

### - బాబుషూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

**ముంచంగిపుట్టు, జూలై 21, (ప్రభాతవార్త**




కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంత దగా చేశారో ప్రజలకు వివరిద్దామని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జల్లిపల్లి సుభద్ర పిలుపునిచ్చారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టులో పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ముంచంగిపుట్టులో వైఎస్ఆర్సిపి శ్రేణులు చంద్రబాబు చేసిన మోసాలపై నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మీ, అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ముఖ్య అతిథులుగా హాజరైన కార్యక్రమాన్ని ఉద్దేశించి సుభద్ర మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమినేతలు ఇచ్చిన మోసపూరిత హామీలను వైయస్సార్సీపి పాలనలో జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాల వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని నెరవేర్చకుండా మోసగించాడని తమకు చేసింది ఏమీ లేదని ప్రజలు బాహాటంగానే మండిపడుతున్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ. 15000 రూపాయలు ఇస్తానని చెప్పి తల్లులను ఈరోజు మోసగించారన్నారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్న లేకపోయినా తామెప్పుడూ ప్రజాపక్షమేనని తెలిపారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తాం అని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని అప్పులే చేస్తున్నారన్నారు. వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి 5లక్షల పెన్షన్లను తొలగించారని ఆరోపించారు. 2.0లో అన్యాయంగా ప్రవర్తించిన నాయకులు అధికారులకు సినిమా చూపిస్తామని హెచ్చరించారు. వారు ఎన్ని రకాలుగా వేధిస్తే అంతకు అంత వడ్డీతో సహా చెల్లిస్తామని పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ రేషన్ బండ్లు తీసేయడంతో షాపులకు వెళ్లి బియ్యం తెచ్చుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఏడాది గడిచిపోయిందని నేటికీ పేదలకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. దీన్ని కప్పించుకోవడానికి ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలతో పాటు అదనంగా సూపర్ సెక్స్ హామీలు అమలు చేస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకుడు చెప్పారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్లు ఎంపీటీసీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**ముంచంగిపుట్టు, జూలై 21, (ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం, ముంచంగిపుట్టు మండలంలోకిలగాడ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముఖాముఖిగా ఉపాధ్యాయుడుగా మారి, విద్యార్థులతో మాట్లాడుతూ ఎలా చదువుతున్నారని పలు ప్రశ్నలు వేసి పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్1న ముఖ్యమంత్రి చంద్రబాబు అరకులోయలో పర్యటన..?

### - దత్త గ్రామం పెదలబుదులో సిఎం ఫించన్లు పంపిణీ

**పాడేరు, జూలై 21, (ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫించన్లు పంపిణీ కార్యక్రమానికి అల్లూరి జిల్లా పాడేరు లోపర్యటించను న్నరని గత రెండు నెలలుగా విస్తృతంగా ప్రచారం జరిగినా వాయిదా పడుతూ వస్తూ ఉంది.జూలై 1 వ తేదీన పాడేరు మండలం ఊగ్గంగొయ్యి గ్రామంలో సిఎం చంద్రబాబు పర్యటించి ఆదివాసీ గిరిజనులకు సిఎం చేతుల మీదుగా ఫించన్లు పంపిణీ చేపట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా ఊగ్గం గొయ్యి గ్రామానికి రోడ్డు కూడా నిర్మించారు.అలాగే సిఎం బహిరంగ సభకు గ్రౌండ్ కూడా అధికారులు సిద్ధం చేశారు. అయితే తుఫాన్ ప్రభావం తో పాడేరు సిఎం పర్యటన రద్దు అయింది. ఈసారి ఫించన్లు పంపిణీ అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు నియోజక వర్గం గతంలో చంద్రబాబు దత్తత తీసుకున్న పెదల బుడు గ్రామానికి ఆగస్టు 1వ తేదీన ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలిసింది.గత రెండు నెలలుగా జిల్లాలో సిఎం చంద్రబాబు పర్యటన వాయిదా పడుతూ రావడంతో ఆగష్టు 1 వ తేదీన ఖచ్చితంగా గిరిజన ప్రాంతంలో సిఎం పర్యటించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సిఎం అరకులోయ మండలం సిఎం దత్తత తీసుకునే పెదలబుడు గ్రామంలో ఫించన్లు పంపిణీకి రానున్నట్టు తెలిసింది.సిఎం పర్యటన గత రెండు నెలలుగా వాయిదా పడుతూ వస్తుండటంతో ఈ సారి ఖచ్చితంగా అరకులోయ లో సిఎం పర్యటన ఉంటుందని తెలుస్తోంది. అలాగే ఆగస్టు 9వ తేదీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. దీంతో జిల్లాలో ఒకే నెలలో సిఎం నారాచంద్రబాబు నాయుడు పర్యటనలు ఉండటంతో గిరిజనులకు వరాలు జల్లు కురిపించి అవకాశాలు ఉంటాయని గిరిజన ప్రజలు సిఎం పర్యటనపై ఆశక్తిగా ఉన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ

**పాడేరు, జూలై 21, (ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.టి విశ్వేశ్వర నాయుడు అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో ప్రసూతి వార్డు, గర్భవతుల వార్డు, బాలింతల వార్డు, చిన్నపిల్లలా వార్డు, ఎస్.యెన్.సి.యు తదితర వాటిని అయన తనిఖీలు చేసారు.ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుచున్న సుఖ ప్రసవాల గూర్చి, ప్రసవాంతరం మాతా శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గూర్చి వైద్యాదికారులను డీఎంఅండ్ హెచ్‌ఓ అడిగితెలుసుకున్నారు. అనంతరం మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ పి.హెచ్.సి వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో అర్హులైన ప్రతి గర్భిణిస్త్రీ సకాలంలో ఏ.ఎన్.ఏం ద్వార నమోదు చేయించుకోవాలని, మాతా శిశు సంరక్షణ కార్డు పొందాలని అన్నారు. మాతా శిశు సంరక్షణ కార్డు కార్డులో ఉన్న వివరాలను వైద్య సిబ్బంది విధిగా పూరించాలని అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ద్వార ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగు తనిఖిలలో గర్భిణి స్త్రీ ప్రతినెల 9వ 10వ తేదిన నాలుగు నెలల నుండి తొమ్మిదవ నెల వరకు తప్పనిసరిగా పరీక్షలు చేయించు కోవాలని అన్నారు. ఎపిడమిక్ సీజన్ కావడం వలన సిబ్బంది గ్రామ స్థాయిలో పర్యవేక్షణలు జరిపి రోగులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు, పాడేరు జీజీహెచ్ డిప్యూటీ సుపరింటెండెంట్ డా.టీ. నరసింగరావు, పి.హెచ్.సి వైద్యాధికారి డా. వి సాయిశ్రీ, డా.జి. మనోజ్ఞ, ఆరోగ్య విస్తరణ అధికారి జి. సింహాద్రి పర్యవేక్షకులు ఏం.సంజీవ్ పాత్రుడు, పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి: ఎమ్మెల్యే రేగం

**ముంచంగి పుట్టు, ప్రభాతవార్త**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్య లింగం అన్నారు. సోమవారం, ముంచంగిపుట్టు మండలంలోని కిలగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులు వైద్యం పొందుతున్న వార్డులను ఆయన సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంత రం ఆసుపత్రిలో పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు ప్రధానంగా వైద్యులు వైద్య సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించి,స్టాఫ్ నర్స్‌లు,వైద్యులు ఎంతమంది విధుల్లో ఉన్నారో ఆరా తీశారు. కొందరు ఉద్యోగులు విధులకు హాజరయినప్పటికీ హాజరు నమోదు చేయకుండా ఉండటాన్ని గమనించి ఆయన అసహనం వ్యక్తం చేస్తూ వారిని మందలించారు. అనంతరం సమయం 11 గంటలు అవుతున్న విధులకు హాజరు కాని ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు చరవాణి ద్వారా ఆదేశించారు.

## న్యాయంచేయకుంటే పార్టీకి మూకుమ్మడి రాజీనామా చేస్తాం..

### - తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి. శాస్త్రి బాబు

**ముంచంగిపుట్టు జూలై 21, (ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు న్యాయం జరగకపోతే పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక వర్గం కార్యకర్తలు నాయకులు అధిష్టానానికి సోమవారం మండల కేంద్రంలో ఒక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు మండల గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న సంస్థాగత గత ఎన్నికలకు సంబంధించి వివిధ పంచాయతీ గ్రామాల్లో నిర్వహిస్తున్న కమిటీల ఏర్పాటు విషయంలో పార్టీ నాయకులు మండల పరిశీలికులు అబ్జర్వర్ మండల అధ్యక్షులు కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వలన పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. మండలంలో గల అన్ని పంచాయితీల వివిధ హోదాల్లో ఉన్న కార్యకర్తలు నాయకులకు సంప్రదించకుండా సమన్వయ కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయకుండా నిర్ణయాలు తీసుకోవడం వలన కష్టపడి పనిచేసిన వారికి నష్టం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ ఇచ్చిన విధి విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కష్టపడిన వారిని కాకుండా కమిటీల్లో ఇతర పార్టీల వ్యక్తులకు గ్రామ కమిటీల్లో చోటు కల్పిస్తున్న పరిశీలికులు మండల అధ్యక్ష కార్యదర్శులు తప్పిదాలు చేస్తున్నారని దానివల్ల పార్టీకి నష్టం అవమానం జరుగుతుందని కార్యకర్తలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా వీరు చేస్తున్న అరాచకాలకు అంతులేని వీరిని కట్టడి చేయకుండా ఉంటే తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. అధిష్టానం తక్షణమే గుర్తించి పార్టీ గైడ్ లెన్స్ ను వ్యతిరేకంగా వ్యవహారిస్తున్న వారిపై చర్యలు తీసుకొని నిజమైన కార్యకర్తలు నాయకులకు న్యాయం చేయకపోతే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ నుండి మండలంలోగల 23 పంచాయితీల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సుమారుగా 500 మంది పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని ముంచంగి పుట్టు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పాంగి శాస్త్రి బాబు తెలుగుదేశం పార్టీ ముంచంగి పుట్టు మండల మాజీ అధ్యక్షులు రణసింగి నీలకంఠం పాత్రో మండల సీనియర్ నాయకులు కొచ్చో రామదాసు సీనియర్ నాయకులు గొల్లూరి రఘునాథ్ బూత్ ఇంచార్జ్ కూడా సుబ్రహ్మణ్యం యూనిట్ ఇంచార్జ్ పెనుమాల చిరంజీవి పార్టీ నాయకులు పాంగి రాము, వంతల నాగేశ్వరరావు మఠం అనిల్ కుమార్, అంబిడి నాగేశ్వరరావు, వెంగడ సదానందం వంతల కామేశ్వరరావు మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వ కోయ భాషా దినోత్సవం

**చింతూరు జూలై 21 (ప్రభాతవార్త**



చింతూరు మండలం చట్టి గ్రామములో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి, చింతూరు డివిజన్ కమిటీ, చట్టి పెస కమిటీ ఆధ్వర్యంలో విశ్వ కోయ బాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ హాజరైనారు. పొడియం రామకృష్ణ, జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్,. నేత్రుత్వంలో ముందు గా గ్రామ పూజారుల ద్వారా ఆదివాసీ ఉద్యమ కారులు కొమరం భీం,బిర్స్ ముండా ఫోటోలకు పూలమాలలు వేసి పూజ కార్యక్రమం నిర్వహించి, ఆదివాసీ జెండా ఎగరవేశారు. జాతీయ కోయ భాషా ప్రామాణిక డిక్షనరీ కమిటీ సమన్వయకర్త మడివి నెహ్రూ మాట్లాడుతూ.. కోయ భాషా దినోత్సవం ఉద్దేశ్యం ఈ దేశ అత్యంత ప్రాచీన మూల తెగ అయిన కోయ సమాజం దేశంలో పుస్కలంగా విస్తరించిన కోయ భాషా అంతరించే ప్రమాదంలో ఉండడం, ఉనికిని కోల్పోయే దుస్థితికి కారణం కోయ భాషా గుర్తింపు లేకపోవడం ప్రధాన కారణం అని అన్నారు.అందుకే కోయ భాషకి 8వ షెడ్యూల్ ప్రకారం భాషా గుర్తింపు లక్ష్యం తో మొదలు పెట్టడం జరిగిందని, అందుకు జాతీయ స్థాయిలో 2014 నుండి కృషి మొదలైందని 2017 లో ప్రామాణిక డిక్షనరి రూపొందించి కేంద్రప్రభుత్వానికి మరోసారి విన్నవించమని, అది ఇంకా ప్రభుత్వంలో పెండింగ్ లో ఉందని ఈ సభా ముకంగా ప్రభుత్వాన్ని 8 వ షెడ్యూల్ ప్రకారం కోయ భాషా గుర్తింపు అనివార్యమని డిమాండ్ చేశారు. అలానే ప్రామాణిక వర్క్ షాపులు నిర్వహించి డిక్షనరీలో మరిన్ని పదాలు చేరేలా భాషా సంవృద్ధి పెరిగే ల సహకరించాలని, మాతృ భాషైన కోయ భాషలో ప్రాథమిక విద్యాని అందించాలని, కోయ భాషా టీచర్ల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ 8 వ షెడ్యూలు ప్రకారం కోయ గోండి భాషా గుర్తింపు కోసం ప్రభుత్వానికి నీవేదిక పంపి కృషి చేస్తానని, ప్రామాణిక వర్క్ షాప్ లు నిర్వహించడానికి చింతూరు ఐటిడిఎ తప్పక ద్వారా సహకరిస్తామని, ప్రాథమిక విద్య కోయ భాషలో అందించేందుకు కృషిచేస్తామని, కోయ భాషా టీచర్ల నియామకం విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు.తరువాత చట్టి గ్రామ పూజారులు లకు,పెద్దలకు శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ లోని నాలుగు మండలాల ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ఆదివాసీ జేఏసీ చైర్మన్ జల్లి.నరేష్,ఆదివాసీ గిరిజన సంఘము రాష్ట్ర నాయకులు సిసం.సురేష్,ఆదివాసి సీనియర్ నాయకులు కుర్సం సుబ్బారావు, ఆత్రం నవీన్, న్యాయవాది ఇల్లా చిన్నారెడ్డి,తుర్రం రామయ్య, ఎపిఎజెఎసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, కూనవరం జెడ్పిటిసి గుజ్జా విజయ, ఆదివాసి ఉద్యోగ నాయకులు తిమ్మ సాయి పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలపై నిరసన..


**ముచంగిపుట్టు, జూలై 21, (ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, ఏపీ అంగనవాడి వర్కర్స్ (యూనియన్ సిఐటియు) మండల కార్యదర్శి, కె శంకర్‌రావు, మరియు యూనియన్ మండల కార్యదర్శి, ఎస్ ఈశ్వరి, అధ్వారంలో స్థానిక ఐసిడిఎస్ ఆఫీసులో పలు సమస్యలపై మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీ బాలింతలు చిన్నపిల్లలకు ఆహారం ఆరోగ్యం విద్యా అందించాలి, పోషణ ట్రాకర్ యాప్ బాల సంజీవిని యాప్ తీసుకొచ్చి లబ్ధిదారులకు ఓటిపి ద్వారా ఈ కేవైసీ చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబ్బందులను తొలగించాలని, గతం లో లాగా పాత పద్ధతి తో సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ అంగన్వాడీల కేంద్రాలో అందిస్తున్న ,సరుకులు పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్ ద్వారానే ఇవ్వాలని వాడు కోరారు. అన్నీ సరుకులు ఒక్కసారి రావడం లేదని, ఇచ్చేటప్పుడు అంగన్వాడి వర్కర్ ఫోటోతో పాటు లబ్ధిదారులకు ఫోటో తీసి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని లబ్ధిదారులు సరుకులు తీసు కోవడానికి వచ్చినప్పుడు ఫోన్లు పనిచేయకపోవడం, నెట్ సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పని చేయక పోవడం వలన అంగన్వాడి వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. కావున పాత పద్ధతిలోనే సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని ప్రీ స్కూల్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సెంటర్ నిర్వహణకు అన్ని సరుకులు ఒకేసారి ఇవ్వాలని మెనూ చార్జీలు పెంచాలని ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని కోరుతూ వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ నాయకులు పార్వతి సత్యవతి భవాని మోలమ్మ చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సియ్యారి దొన్నుదొర

**అరకు రూరల్, జూలై 21, (ప్రభాతవార్త**



ఇంటింటా కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. సోమవారం అరకులోయ మండలం కొత్తభల్లుగుడ పంచాయతీ గత్తరగూడ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ..దొన్ను దొర .. ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ఫలాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందన్నారు. ప్రతి ఇంటిలోనూ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు జమ చేయడంపై ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటివరకు రహదారులేని పల్లెలకు కూడా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణం చేపడుతున్నడం పై సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో ఒక్క మీటరు రోడ్డున వేసిన పరిస్థితి లేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన వెంటనే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సిసి రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి సమస్య పరిష్కారం త్వరితగతిన పూర్తవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాడి చందు, వంతల వెంకట్రావు, అరుకు నియోజకవర్గం కోఆర్డినేటర్ పెట్టెలి బాలు, బూత్ ఇంచార్జ్ కిల్లో జీనబంద్, పీసా కమిటీ అధ్యక్షుడు సమర్ధి నాగరాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## హామీలు అమలులో
# కూటమి ప్రభుత్వం విఫలం



చంద్రబాబు... పవన్ మాయమాటలతో గద్దె నెక్కారు -గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి

8లో

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు



బిల్లుకు అదనంగా ఎటువంటి ఛార్జీలు ఉండవు -వినియోగం, బిల్లు నియంత్రణ వినియోగదారుల చేతుల్లోనే : ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 20, ప్రభాతవార్త

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి స్పష్టం చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్డిఎస్ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభిం చిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరిలో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హై వేల్యూ) గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.


**ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు..**

స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు 8వ పేజీలో

## ఆగస్ట్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు
# అరకులోయలో పర్యటన..?

### దత్తత గ్రామం పెదలబుదులో ఫించన్లు పంపిణీ

పాడేరు,జూలై21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫించన్లు పంపిణీ కార్యక్రమానికి అల్లూరి జిల్లా పాడేరు లోపర్యటించనున్నరని గత రెండు నెలలుగా విస్తృతంగా ప్రచారం జరిగినా వాయిదా పడుతూ వస్తూ ఉంది.జూలై 1 వ తేదీన పాడేరు మండలం ఊగ్గం గొయ్యి గ్రామంలో సిఎం చంద్రబాబు పర్యటించి ఆదివాసీ గిరిజనులకు సిఎం చేతుల మీదుగా ఫించన్లు పంపిణీ చేపట్టేందుకు జిల్లా అధికార యంత్రాం గం అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా ఊగ్గం గొయ్యి గ్రామానికి రోడ్డు కూడా నిర్మించారు. అలాగే సిఎం బహిరంగ సభకు గ్రౌండ్ కూడా అధికారులు సిద్ధం చేశారు. అయితే తుఫాన్ ప్రభావంతో పాడేరు సిఎం పర్యటన రద్దు అయింది.ఈసారి ఫించన్లు పంపిణీ అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు నియోజక వర్గం గతంలో చంద్రబాబు దత్తత తీసుకున్న పెదలబుడు గ్రామానికి ఆగస్టు 1వ తేదీన ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలిసింది.గత రెండు నెలలుగా జిల్లాలో సిఎం చంద్రబాబు పర్యటన వాయిదా పడుతూ రావడంతో ఆగష్టు 1 వ తేదీన ఖచ్చితంగా గిరిజన ప్రాంతంలో సిఎం పర్యటించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యం లో సిఎం అరకులోయ మండలం సిఎం దత్తత తీసుకునే పెదలబుడు గ్రామంలో ఫించన్లు పంపిణీకి రానున్నట్టు తెలిసింది. సిఎం పర్యటన గత రెండు నెలలుగా వాయిదా పడుతూ వస్తుండటంతో ఈ సారి ఖచ్చితంగా అరకులోయలో సిఎం పర్యటన ఉంటుందని తెలుస్తోంది. అలాగే ఆగస్టు 9వ తేదీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.దీంతో జిల్లాలో ఒకే నెలలో సిఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటనలు ఉండటంతో గిరిజనులకు వరాలు జల్లు కురిపించి అవకాశాలు ఉంటాయని గిరిజన ప్రజలు సిఎం పర్యటనపై ఆశక్తిగా ఉన్నారు.

# నేడు అనకాపల్లిలో మంత్రి సవిత పర్యటన



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మంగళవారం పర్యటిం చనున్నారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామాత్యుల కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మధ్యాహ్నం 2.15 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి అనకాపల్లికి రోడ్డు మార్గంలో రానున్నారు. ముందుగా పట్టణంలో ఉన్న నూకాంభిక అమ్మవారిని మంత్రి సవిత దర్శించు కోనున్నారు. అనంతరం సుపరి 8వ పేజీలో

## సంక్షేమంతో పాటు
# అభివృద్ధికి ప్రాధాన్యం

### రూ.1.54 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటా



8లో

# నారా భువనేశ్వరిని కలిసిన 'కొప్పిశెట్టి'



8లో

## కమ్యూనిటీ హాల్స్ ప్రారంభోత్సవానికి, అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా కమ్యూనిటీ హాల్స్ ప్రారంభోత్సవం, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం అయిన ఐదవ జోన్ 46వ వార్డు పరిధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలు, కస్తూరి నగర్ కమ్యూనిటీ హాల్, లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్స్ ప్రారంభోత్సవానికి, 51వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, రెయి వెంకటరమణలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు 46 వార్డులో జీవీఎంసీ నిధుల నుండి సుమారు 15 లక్షలు వ్యయంతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు, సుమారు 18.90 లక్షల వ్యయంతో కస్తూరి నగర్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు, సుమారు 19.65 లక్షల వ్యయంతో లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ 2 అంతస్తులను ప్రారంభించడం జరిగిందని అలాగే 51 వ వార్డులో సుమారు 71.2 0 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కాలువలు, కల్బర్టు, బాక్స్ కల్వర్టులు నిర్మాణా నికి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రతి వార్డును అభివృద్ధి చేస్తుందన్నారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతుల తోపాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ ఉషా కిరణ్, బిజెపి ఇంచార్జ్ శ్యామల దీపిక, జోనల్ కమిషనర్ రాము కార్యనిర్వహక ఇంజనీర్ దిలీప్, సనపల కీర్తి, బి.లలిత గుడివాడ అప్పారావు, ఏడుకొండలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుప్పుమంటున్న
# గంజాయి



నిత్యం గంజాయి మత్తులోనే కొంత మంది యువత -నియంత్రణలేని తల్లిదండ్రుల పర్యవేక్షణ -గంజాయి వినియోగించే వారికి సహకరిస్తున్న కొందరు నాయకులు..!? -జ్ఞానాపురంలో విచ్చలవిడిగా గంజాయి వినియోగం, రవాణా..!? -పోలీసులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఏ మాత్రం భయం లేదు. తల్లి, తండ్రి అంటే భక్తి లేదు. తెల్లరిందా గంజాయి బిగించమా... మత్తులో బతుకుతున్నమా... ఇలా రోజులు గడుపుతున్నారు. పోలీసులంటే నిర్లక్ష్యం, పట్టుకుంటే ఎవరో ఒకరి రికమండేషన్. ఇంకే ముంది మళ్ళీ రోజు మామూలే. ఇది విశాఖలో తరచూ కొన్ని ప్రాంతాల్లో నిత్యం జరిగే తంతు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారుతున్నారు. ముఖ్యంగా జ్ఞానపురం ప్రాంతం లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది.. రైల్వేస్టేషన్ చేరువగ వుండటంతో అనేక ప్రాంతాల నుంచి గంజాయి విరివిగా జ్ఞానపురంలోకి తరలిస్తున్నట్టు తెలుస్తుంది. సమస్య లేని పరిస్థితి ఏర్పడిన తర్వాత నెమ్మదిగా నగరంలోని ఇతర ప్రాంతాలకు గంజాయి వెలుతున్నట్టు స్థానికులు చెబు తున్నారు. ఈ లోగా గంజాయికి అలవాటు పడిన యువత గంజాయి కొనుగోలు చేసి దర్జాగా వాడుతున్నారు. చదువు కుంటున్న పిల్లలతో పాటు చిన్నా చితకా పనులు చేసుకునే అనేక మంధి గంజాయికి బానిసలుగా మారుతున్నారు. జ్ఞానపురం ప్రధాన రహదారి కంటే చర్చ్ మైదానం బయట సిరిల్ వీధి నుంచి గెడ్డ వీధి వరకు అనేక మంధి కుర్రకారు గంజాయి మత్తులోనే జోగుతునట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాబుకాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీలో దర్జాగా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్టు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జ్ఞానపురంలోని కొన్ని వీధుల్లో కూడా గంజాయి లభిస్తున్నట్టు తెలుస్తుంధి. రాత్రి సమయాల్లో వీధుల్లో నిలిపిన ఆటోల్లో, వెలుగులేని ప్రాంతాలకు కుర్రకారు వెళ్ళి చీకట్లో కూర్చుని గంజాయి వినియోగిస్తున్నట్టు తెలుస్తుంది. సాయంత్రం 5 గంటల నుంచి గంజాయి తాగే బ్యాచ్‌లు రోడ్లపై చెలరేగిపోతున్నారు. గొడవలు, మహిళలపై తిరుగుబాటు, అసభ్య పదజాలాలతో మాట్లాడుకోవడం, ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్ళ ఇళ్లకు బ్యాచ్లుగా వెళ్ళి గొడవ చేయడం ఇలా ఎన్నో భాధలు స్టానికులు అనుభవిస్తున్నారు. జ్ఞానపురం పోలీసు ఔట్పపోస్ట్ ప్రధాన రహదారిపై వున్నప్పటికి, పోలీసు పహరా వున్నా గంజాయి బ్యాచ్‌లు నిర్విరామంగా గంజాయి తాగుతున్నారనే విమర్శలు లేకపోలేదు. పిల్లలను నియంత్రించాల్సిన తల్లిదండ్రుల్లు పిల్లలు చేస్తున్న తప్పులను నిరోధించలేకున్నారు. ఇటీవల కంచరపాలెం పోలీసులు యువకుణ్ణి అరెస్టు చేస్తే బాలుని తల్లి చాలా గొడవచేసి నా కొడుకు చాలా మంచివాడని, పోలీసులు కావాలని అరెస్ట్ చేసినట్టు వీరంగం సృష్టించి గందరగోళం చేసినట్టు పోలీసులు చెబుతున్నారు. ఇలా తప్పు చేసిన పిల్లలను నిరోదించలేని అనేక మంది తల్లిదండ్రులు తీరా అరెస్టు చేస్తే పోలీసులపై తిరుగుబాటు చేయడం 8వ పేజీలో

## సిఐ మల్లేశ్వరరావును కలిసిన వైకాపా శ్రేణులు



ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి 13వ వార్డు అధ్యక్షులుగా నియమితులైన సత్యాల వెంకట్ వార్డు నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హెచ్. మల్లేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యాల సాగరిక, బంగారు రాజు, బేతా దుర్గారావు, వంకర బాబురావు, వానపల్లి మంగరాజు, షేక్ బేగం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జోడుగుళ్లపాలెం బీచ్‌లో గుర్తు తెలియని మృతదేహం



ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త

జోడుగుళ్లపాలెం బీచ్‌లో సోమవారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గుర్తుతెలియని మృతదేహం బీచ్ ఒడ్డుకు కొట్టుకు రావడంతో స్థానికులు ఆరిలోవ పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల నుండి వివరాలు సేకరించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. గుర్తు తెలియని వ్యక్తి సుమారుగా 50 సంవత్సరాలు వయసు పైబడి ఉండవచ్చునని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే ఆరిలోవ పోలీసులకు తెలియజేయాలని సిఐ హెచ్. మల్లేశ్వరరావు కోరారు. సిఐ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్‌టిఎస్ రోడ్‌లో అదుపుతప్పిన లారీ



ఆరిలోవ జూలై 21, ప్రభాతవార్త

హనుమంతువాక నుండి సింహాచలం వెళ్లే బిఆర్టిఎస్ రోడ్డులో ఓ లారీ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ఎలెక్ట్రికల్ స్తంభాన్ని బలంగా ఢీకొన్న సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లారీ నడుపుతున్న డ్రైవర్ సురక్షితంగా బయటపడడంతో అటుపుగా వెళ్తున్న వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ప్రమాదం జరిగే సమయం లో వాహనాలు రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని చెప్పవచ్చు.

## అదృశ్యమైన మైనర్ బాలికను ట్రేస్ చేసిన పెందుర్తి పోలీసులు

### తల్లిదండ్రులకు అప్పగించిన వైనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తప్పిపోయిన మైనర్ బాలికను వేగంగా ట్రేస్ చేసిన పెందుర్తి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. మే 17న పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తవలస మండలం, దేశపాత్రిని పాలెం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు, వారి కుమార్తె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వెంటనే కేసు నమోదు చేసి, ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ మార్గదర్శకంలో, సబ్ ఇన్స్పెక్టర్ దేవుడు బాబు దుర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా విశాఖపట్నం పరిసర ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ బృందం, చివరకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద బాధిత బాలికను గుర్తించారు. వెంటనే బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఇంట్లో తల్లిదండ్రుల మందలింపు కారణంగా బాలిక కోపంతో ఇంటిని వదిలి, విశాఖపట్నం చుట్టుపక్కల ప్రాంతాలు తిరుగుతూ, చివరకు రైల్వే స్టేషన్ వద్ద షెల్టర్ తీసుకుని ఉన్నట్లు విచారణలో తేలింది. బాలికను సురక్షితంగా తిరిగి పొందిన తల్లిదండ్రులు, పెందుర్తి పోలీసుల శీఘ్ర చర్యపై హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. గ్రామస్తులు కూడా పోలీసులు చూపిన బాధ్యతాయుతమైన చర్యను ప్రశంసలు కురిపించారు. సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. పిల్లల మనస్థితి పట్ల మానవీయ దృక్పథంతో సమాజం ముందుకు రావాలని ఎవరికైనా ఇలాంటి పరిస్థితి ఎదురైతే,పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం జూలై 21 ప్రభాతవార్త

పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్యం, విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన 8వ జోన్ 96వ వార్డు పరిధిలోని పెందుర్తి శారద నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా వెంకటేశ్వర కాలనీలో జీవీఎంసీ నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రాజెక్టు ద్వారా వీరికి పోషక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలువురు అంగన్వాడి కేంద్రానికి కావలసిన సామాగ్రిని, పుస్తకాలను, ఇండక్షన్ స్టవ్ లు ను మేయర్ చేతుల మీదుగా అంగన్వాడి సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, అంగన్వాడి కేంద్ర అధికారులు, పలువురు నాయకులు వేగి దివాకర్, వేగి పరమేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ఆళ్ల రమేష్, కొల్లి రమేష్, పీల జితేంద్ర, వాసుపల్లి నరసింహులు, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నాకాబంది

### టూ టౌన్ పిఎస్ పరిధిలో ముఖ్య కూడళ్లలో తనిఖీలు -21 వాహనాలు సీజ్.. పలువురిపై కేసులు నమోదు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నాకా బంది నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, డీసీపీ-1 అజిత వేజెండ్ల, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ ఎర్రం నాయుడు తమ బృందంతో కలిసి సోమవారం ఉదయం అల్లిపురం నేరేళ్ల కోనేరు ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ మేరకు సరైన ధృవపత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని, కేసులు నమోదు చేశారు. ఎస్ఐలు మన్మథరావు, సింహాచలం, అప్పలనాయుడు, అదనపు ఎస్ఐలు మోహనరావు, సాయిరాం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతావాది పీఎంపాలెం ఎస్సై భాస్కరరావు

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి చేయూత -విషయాన్ని వాట్సప్ స్టేటస్ ద్వారా అందరికీ తెలియజేసి నగదు సమకూర్చిన వైనం -ఏసిపి అప్పలరాజు చేతుల మీదుగా రూ.లక్షా 58 వేలు మృతుని కుటుంబానికి అందజేత



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పీఎంపాలెం ఎస్సై భాస్కరరావు మరో సారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. పి.ఎం.పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిడంతో మృతుని కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు. దీంతో మానవతా దృక్పథంతో పి.ఎం.పాలెం పోలీసుస్టేషన్ ఎస్.ఐ. భాస్కరరావు జరిగిన విషయాన్ని తన వాట్సాప్‌లో స్టేటస్‌గా పెట్టారు. దీంతో స్టేటస్ చూసిన ప్రతీ ఒక్కరూ స్పందించి ఎవరికి తోచిన సాయాన్ని తమవంతుగా నగదు రూపంలో పంపించారు. సోమవారం సాయంత్రానికి రూ.లక్షా 58 వేలు సమకూరింది. దీంతో మృతుని కుటుంబసభ్యులకు ఏసీపీ అప్పలరాజు, సి.ఐ.బాలకృష్ణ సమక్షంలో ఆ మొత్తాన్ని అందజేశారు.దీంతో ఏసీపీ అప్పలరాజు, సి.ఐ.బాలక్రిష్ణ ఎస్.ఐ.భాస్కరరావును అభినందించారు.

## విశాఖ పోలీస్ కమిషనర్ 'పిజిఆర్ఎస్'కు 130 ఫిర్యాదులు



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. సీపీ శంఖబ్రత ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకొన్నారు. తర్వాత సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు

8వ పేజీలో

కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని సీఎండి తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

### మరింత పారదర్శకత పెరుగుతుంది..

పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని సీఎండి పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ ద్వారా 24.7 కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్‌కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్‌లో వినియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియచేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సహాయకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తికోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నెం.1912కు సంప్రదించవచ్చని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

## నేడు అనకాపల్లిలో మంత్రి సవిత పర్యటన

8వ పేజీలో

పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రజక కాలనీలో పర్యటించనున్నారు. కాలనీలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించనున్నారు. తరవాత, రింగురోడ్డులో ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాలులో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించనున్న సమావేశంలో మంత్రి సవిత పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, ఇతర టీడీపీ నాయకులు పాల్గొననున్నారని ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది.

## హామీలు అమలులో ..

గాజువాక, జులై 21, ప్రభాతవార్త

హామీలు అమలులో కూటమి ప్రభుత్వం పూర్తి గా విఫలం అయ్యిందని, ముఖ్య మంత్రి చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు మాయ మాటలు చెప్పి గద్దె నెక్కారని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి విమర్శించారు. సోమవారం నియోజకవర్గంలోని 64వ వార్డులో కొత్త దిబ్బపాలెంలో బాబు షూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. వార్డ్ వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమంలో గాజువాక వైకాపాఇంచార్జ్ తిప్పలదేవన్రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వైపల్యాలను ఎండగడుతూ ప్రజలకు కర పత్రాలు పంచారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజల కు సంక్షేమ పథకాలు అందించకుండా ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలకు క్లుప్తంగా వివరించేందుకు తమ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల తోకూడిన సూపర్ సిక్స్ పథకాలను నేటికీ అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజలకు తెలియజేసామన్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 15000 ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయకుండా ఆడపడుచులను మోసం చేసిందని, అలాగే నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తానని సంవత్సరం గడుస్తున్న నేటికీ ఇవ్వకుండా యువతను మోసం చేసిందని, అలాగే మిగిలిన పథకాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని ధ్వజ మెత్తారు. రానున్న రోజులలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు డి ఎస్ రెడ్డి, నాయకులు మార్తపూడి పరదేశి,కదిరి భూలోక,నొల్లి స్వామి,కదిరి తాతారావు,కదిరి సత్తిబాబు కొవిరి దేవుడు,నూకరాజు,గంటి పిల్లి అమ్మోరు,సంపంగి ఈశ్వరరావు. తిప్పల అప్పలస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన 'కొప్పిశెట్టి'

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరుని రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనేశ్వర్‌కి వెంకటేష్‌ను పరిచయం చేస్తూ పార్టీ కోసం కష్టపడిన పనితీరును ఆమెకు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను అభినందించారు.

## సంక్షేమంతో పాటు..

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రుషికొండ బీచ్‌లో రూ. 55 లక్షలతో నిర్మించనున్న 22 శౌచాలయాలు మల్లయ్య పాలెంలో రూ.99 లక్షలతో ప్రతిపాదించిన సీసీ రోడ్లు పార్కు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ అయిదేళ్ల పాలనలో అభివృద్ధి జాడ లేకుండా పోయిందని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పై ప్రజాల్లో మళ్లీ ఆశలు చిగురించాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి గానీ ఇబ్బంది లేకుండా నడిపిస్తున్నామన్నారు. రుషికొండలో శౌచాలయాలు నిర్మిస్తున్నప్పటికి సరైన నీటి సౌకర్యం లేకపోవడం ఎమ్మెల్యే దృష్టిదృష్టికి రావడంతో సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### సుపరిపాలన ప్రచారం..

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం జీవీఎంసీ 7వ వార్డు మల్లయ్యపాలెంలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. ప్రజలను కలుకుని ఇచ్చిన హమామీల అమలులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. అర్హుల్కెన వారందరికీ తొందర్లోనే పథకాలు అందజేస్తామని చెప్పారు. స్థానికంగా ఉన్న తాగు నీటి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ ఏపీటీడీసీ ఇంచార్జి ఆర్డీ జగదీష్, టూరిజం జిల్లా అధికారి మాధవి, ఏపీటీడీసీ అసిస్టెంట్ మేనేజర్ బసంత్, కార్పొరేటర్లు లోడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు శాఖరి శ్రీనివాస్, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, పిల్లా వెంట్రావు, మెఉల్లి లక్ష్మణరావు, మంగాదేవి, వాంద్రాసి అప్పలరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుప్పుమంటున్న..

8వ పేజీలో

లేదా నాయకులను ఆశ్రయిచడం చేస్తున్నారు. నాయకులు కూడా మొకము తిప్పితే ఓట్లు వేసి గెలిపించి తప్పు చేశామని పూరంత చెబుతున్నట్టు నాయకులు మదన పడుతున్నారు. అందుకే పోలీసులను బతిమలాడి గంజాయి వాడిన వారికి అండగా వుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. పిల్లలు ఇలా గంజాయి తాగేందుకు పేరెంట్స్ చూపిస్తున్న నిర్లక్షమే కారణమని పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పాఠశాల పిల్లలను నియంత్రించాల్సిన ఉపాధ్యాయులు పిల్లల చేష్టలపై కొంత కఠినంగా వుండాల్సి వుంధి. చదువులేని వారు, చదువుమధ్యలో మానేసి కూలి పనులు చేసుకుంటున్న బాలలే గంజాయికి ఎక్కువగా బానిసలుగా మారుతున్నారు. జ్ఞానపురంలో గంజాయి మత్తు నుంచి యువతను కాపాడవల్సిన బాధ్యత స్టానికులైన అందరిపై ఉంది గంజాయి తాగి అల్లరి చేస్తున్న వారిని ప్రశ్నించి, హెచ్చరించాల్సిన అవసరం ఉంది . పిల్లలు తిరుగుబాటు చేస్తే పోలీసు సహకారం తీసుకుని ఆయా పిల్లలను మత్తు నుంచి కాపాడవల్సిన అవసరం ఉంది . ఇక్కడ అనేక సంస్థలు ప్రజల కోసం వున్నాయి. అవసరం కాని ఎన్నో పనులు చేపడుతున్న సంస్థలు విశాఖలో విచ్చలవిడిగా గంజాయి లబించడాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ముఖ్యంగా జ్ఞానాపురంలోనే రాత్రి వేళల్లో సిరిల్ వీధి నుంచి గెద్ద వీధి, బాబు కాలనీ, గెడ్డ చివర ... ఇలా కొన్ని ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాల్సి ఉంది . పోలీసులకు స్థానికులు సహాయ సహకారాలు అందించాలిన అవసరం ఎంతైనా ఉంది .అందరి సమన్వాయంతో చెడు దారి పడుతున్న బాలలు,యువతను సక్రమ మార్గాన పయనించేలా చేసి వారిని రక్షిద్దామని పోలీసుల సూచిస్తున్నారు..

## భారత ప్రజా సంబంధాల సంఘం విశాఖ శాఖ

### డిజిటల్ యుగంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

ఆన్లైన్ డిజిటల్ లావాదేవీలు సౌకర్యవంతమైనవే అయినప్పటికి అవి సురక్షితంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి వినియోగదారుడి పైనా ఉందని ముఖ్యంగా తమకు చట్టం కల్పించిన హక్కుల పట్ల అవగాహనతో జాగ్రత్తతో ఉండడం ద్వారానే మోసాలను నివారించవచ్చునని జిల్లా వినియెఆగదారుల కమిషన్‌మాజీ సభ్యురాలు సీనియర్ మహిళా న్యాయవాది బి వరలక్ష్మీ, పేర్కొన్నారు. భారత ప్రజా సంబందాల సంఘం విశాఖ శాఖఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ఆన్‌లైన్ లావాదేవీలు సమయంలో వినియోగదారుల అవగాహన అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచం పూర్తిగా ఆన్‌లైన్‌కు మారు తోందని అయితే ఈ మార్పులో వినియోగదారుల అవగాహన అనేక సేవలు, ఉత్పత్తులు ఇంటి నుంచి ఆన్‌లైన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా పొందుతుందన్నారని, అదే సమయంలో మోసాలు నకిలీ వెబ్‌సైట్లు డేటా చోరీ వంటి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి వినియెఆగదారుడు డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్‌లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సైబర్ మెఆసాలు, నకిలీ ఆఫర్లు, డేటా దుర్వినియెఆగం వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇ కామర్స్ కంపెనీలపై మానిటరింగ్ పెంచడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా వినియెఆగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈసందర్భంగా ఆమె వినియోగదారుల హక్కులు వారి రక్షణకు సంబంధించి భారతదేశంలో ప్రత్యేక చట్టం 1986లో ప్రవేశపెట్టబడిందని తరువాత కాలంలో సరవరణలతో మరింత బలపరచబడిరదని పేర్కొన్నారు. చివరిగా 2019 లో వినియెఆగదారుల అవగాహన పెరిగిన కొద్దీ దేశంలో వ్యాపార సంస్కృతి మెరుగుపడుతుందని అందుకే ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమయాల్లో చట్టం ఆధారంగా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యం అన్నారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివి ఆర్ మూర్తి మాట్లాడుతూ యూరిపియన్ దేశాలు వినియెఆగదారుల కేవలం తమ హక్కుల గురించి తెలియజేయడమే కాకుండా దీర్ఘకాలిక సంతృప్తి కోసం జీవితం మెఉత్తం సేవలు అందించే విధానాలను కూడ ప్రవేశపెట్టాయని తెలిపారు. పిఆర్ఎస్ఐ విశాఖ శాఖ అధ్యక్షుడు ఎమ్‌కెవిఎల్ నరసింహం మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ వినియోగదారుల సంఖ్య వేగంగా పెరుగుతూ ఉండటంతో ప్రతి వ్యక్తి తన హక్కులు కర్తవ్యాలు గురించి జాగ్రత్తగా తెలుసుకోవడం అత్యంత అవసరమని అప్పుడే వినియోగదారులు తాము పొందిన సేవలను సురక్షితంగా ఆస్వాదించగలరన్నారు. ఇటీవల పిఆర్ఎస్ ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ పి ఎల్ కె మూర్తిని సన్మానించారు. పిఆర్ఎస్ఐ విశాఖ శాఖ కార్యదర్శిఎ గోవిందరావు, కోశాధికారి, ఎన్ వి నరసింహం పాల్గొన్నారు.

## శ్రీ ఎర్నిమాంబ ఆలయ ప్రతిష్టను దిగజార్చవద్దు

### ఆలయ అభివృద్ధిలో ఈవో సురేష్ బాబా పాత్ర ప్రశంసనీయం



విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త

కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానం, ఆలయ ఈవోపై తప్పుడు వార్తలు ప్రచురించడం సరికాదని ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, గ్రామస్తులు ఓ ప్రకటనలో హెచ్చరించారు. జ్ఞానాపురంలో కొలువైన దేవస్థానంకు విశాఖ జిల్లాలోనే భక్తులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి తరలివస్తున్నారని ఈ నేపథ్యంలో తప్పుడు వార్తల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని వారంతా హితవు పలికారు. కార్యనిర్వాహణాధికారి పాలవక వర్గం సమన్వయంతో ఉత్సవాలు నిర్వహణలోనూ దేవాలయ అభివృద్ధి విషయంలోనూ భక్తులు సౌకర్యం కల్పించడంలో, దేవాలయంలో ఖర్చు అయ్యే బిల్లులు యొక్క టెండర్స్ లీజులు వగైరాలు వంటి అన్ని విషయాల్లోనూ పారదర్శకంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అచ్చియమ్మపేట జ్ఞానాపురం గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి విషయంలో ముందుకు వెళ్లడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. అందరి సమన్వయంతోనే ఆలయ ఉత్సవాల్లో కానీ అభివృద్ధిలో కానీ ఈవో డివిఎస్ సురేష్ బాబా నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందని వెల్లడించారు. సురేష్ బాబా దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా భాద్యతలు చేపట్టిన నాటికి ఆలయ వార్షిక ఆదాయం రూ.81,46, 487లు కాగా నేడది ప 2కోట్ల 62 లక్షల 74 వేల 536 రూపాయలకు పెరిగిందని పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ లండ రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కే.ఆది నారాయణ, వి.నారాయణ, శ్యామ్ సుందర్ రెడ్డి, కే తేజా రత్నం, గౌరీ, దానయ్యమ్మ, అచ్చియమ్మ పేట గ్రామ అధ్యక్షుడు సూర్యారావు, గ్రామస్తులు కుమార్, సోమినాయుడు, జ్ఞానాపురం గ్రామస్తులు, ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమణ, రాజగోపాల్, ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు.

## పద్మనాభం మండలంలో వరినారులు, జీలుగ పంటలకు ప్రాణం పోసిన వర్షాలు

పద్మనాభం, జూలై 21, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాల లో ఇటీవల వేసిన వరినారులకు గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు ప్రాణం పోసాయి. రెండు వారాల కిందట రైతులు ముమ్మరంగా వరివిత్తనాలు, జీలుగ విత్తనాలు వేసారు. వరి విత్తనాలు నాటి నారులు నాలుగు సెంటీమీటర్ల పొడవు, జీలుగు పంట ఏపుగా పెరి గాయి. వర్షాలు ఇక కురిసే అవకాశం లేదని ఆందోళన చెందే సమయంలో వర్షాలు పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలుతో చెరువులు నిండక పోయినా వరినారుల, జీలుగు పంటలకి ఉపయోగపడ్డాయని రైతులు సంబరం పడుతున్నారు.

## అలిగి ఇంటి నుండి అదృశ్యమైన బాలిక

### సురక్షితంగా బంధువులకు అప్పగించిన పెందుర్తి పోలీసులు

### -చిన్నారుల భద్రత సమాజపు బాధ్యత : పెందుర్తి సిఐ సతీష్ కుమార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అలిగి ఇంటి నుండి అదృశ్యమైన ఓ బాలికను గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పెందుర్తి పోలీసులకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 13న వేపగుంట జంక్షన్ వద్ద, సుమారు 12 ఎలాన్ బాలిక అనాథలా తిరుగుతూ పోలీసులకు కనిపించింది. ఆమె ఎలాంటి వివరాలు చెప్పక, మాటలకు స్పందించకపోవడంతో పరిస్థితిని గమనించిన పెందుర్తి పోలీసులు వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి, బాలికను తమ సంరక్షణలోకి తీసుకున్నారు. విశాఖ వ్యాలీ స్కూల్ సమీపంలోని చైల్డ్ వెల్ఫేర్ హెూమ్‌కు కౌన్సిలింగ్, తాత్కాలిక సంరక్షణ నిమిత్తం పంపించారు. అనంతరం బాలిక వివరాలు సేకరించగా, ఆమె ఎస్.కోట మండలం, కాశీపట్నం గ్రామానికి చెందినదిగా నిర్ధారించుకున్నారు. దీంతో సోమవారం బాలికను తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. బాలిక గతంలో ఇంటిలో తల్లిదండ్రులతో తగాదాల కారణంగా బయటకు వచ్చిందని విచారణలో తెలుసుకున్నారు. పోలీసుల బాధ్యతాయుత చర్యను ప్రశంసిస్తూ, బాలిక బంధువులు, గ్రామస్తులు పెందుర్తి పోలీసుల సహాయక చర్యలకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ కె.వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల భద్రత సమాజపు బాధ్యత అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. బాలలపై అనుమానం కలిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ ఘటన ద్వారా, మానవతా విలువలతో కూడిన పోలీసు వ్యవస్థ పిల్లల భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టమవుతోందన్నారు.

## విశాఖ ఉక్కులో నాన్ ఎగ్జిక్యూటివ్‌ల అంతర్గత బదిలీలు

గాజువాక,జులై 21,ప్రభాతవార్త

విశాఖ ఉక్కులో మొదటిసారి 45 మంది నాన్ ఎగ్జిక్యూటివ్(కార్మికులను)ను ఒకేసారి వివిధ విభాగాలకు బదిలీ చేసింది. ఈమేరకు ఉక్కు యాజమాన్యం సోమవారం సర్క్యులర్ జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గతంలో ఒక విభాగం నుండి మరో విభాగానికి ఎగ్జిక్యూటివ్‌లను ఎక్కువగా బదిలీ చేసేవారే తప్ప, కార్మికులను మాత్రం 4 గురు లేదా 5 గురినే బదిలీ చేసేవారు. కానీ కర్మాగార చరిత్రలో ఒక్కసారిగా అకస్మాత్తుగా 45 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లను బదిలీ చేయడం విశేషమనే చెప్పాలి.

### ఈ బదిలీలు దేనికి సంకేతం..

అయితే ఈ ఆకస్మాత్తు బదిలీలు దేనికి సంకేతం అనే చర్చ నడుస్తోంది. కాగా, మొదటి వి ఆర్ఎస్‌లో సుమారు 1140 మంది ఉద్యోగులు బయటికి వెళ్లిపోవడం,ఈ మూడు నెలల్లో సుమారు 400 మంది ఉద్యోగులు రిటైర్ అవడం వల్లనే ఆయా విభాగాలలో మేన్ పవర్ తక్కువవ్వడం వల్లనే ఒకేసారి ఇంతమంది కార్మికులను ఒక విభాగం నుండి మరో విభాగాలకు బదిలీ చేసారని అంటున్నారు. మరోవైపు ఉక్కులో రెండవ విఆర్ఎస్ ప్రకటించిన నేపథ్యంలో ఈ అత్యధిక అంతర్గత కార్మికుల బదిలీలు నాన్ ఎగ్జిక్యూటివ్‌లలో అంతర్గతంగా ఆందోళన కలిగిస్తున్నాయనే చెప్పాలి. ముఖ్యంగా మిల్స్ వంటి విభాగాలలో పనిచేసేవారు తమను క్రిటికల్ విభాగాలకు బదిలీ చేస్తారేమోననే ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
షీలానగర్ బ్రాంచ్
లూథరన్ చర్చ్ ఎదురుగా, షీలానగర్, విశాఖపట్నం-530011.
ఫోన్ : 89034 50861, ఇ-మెయిల్ : ubin0815471@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం.54/2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 04.03.2025 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి రూ.17,80,175/- (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై వేల నూట డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు & హామీదారులు : శ్రీమతి కత్తి అన్నపూర్ణ సత్య రామ సుజాత, శ్రీ పావాడ సోము నాయుడు & శ్రీ మేడిశెట్టి మురళీ కృష్ణ వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారు సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని 17.07.2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, షీలానగర్ బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ.17,80,175/- (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై వేల నూట డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు మరియు హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

స్థిరాస్తి వివరములు:

జివిఎమ్‌సి పరిధి, గాజువాక రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, అక్కిరెడ్డిపాలెం గ్రామం, సర్వే నెం.6/19 నందు 118 చ॥గ॥లు లేదా 98.663 చ॥మీ॥లు స్థలంతో అందులోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 866 చ॥అ॥లుతో ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు డి.నెం.1-2-90, పాత అసెస్‌మెంట్ నెం.1088029103, కొత్త అసెస్‌మెంట్ నెం.1086386387, నీటి పన్ను అసెస్‌మెంట్ నెం.1099651325, కరెంట్ మీటర్ సర్వీస్ కనెక్షన్ నెం. 03726 001070 తో కలదు. హద్దులు: తూర్పు : పి. ఆచారి గారి ఆర్.సి.సి. ఇల్లు, పడమర: కె. మోహన్ రావు గారి ఆర్.సి.సి. ఇల్లు, దక్షిణం : ఇతరుల స్థలం, ఉత్తరం : 12 అ॥ల వెడల్పు రోడ్డు.

(గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ డాక్యుమెంట్ నెం.2020/2019 తేది.22.04.2019 ప్రకారం ఆస్తి శ్రీమతి కత్తి అన్నపూర్ణ సత్య రామ సుజాత గారి పేరున కలదు).

తేది : 17.07.2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## 50వ వార్డులో గ్రామ సభ నిర్వహించిన సనపల వరప్రసాద్



మాధవధార, జూలై 21, ప్రభాతవార్త

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి-4 సర్వే చేపడుతున్నట్లు 50వ వార్డు టిడిపి అధ్యక్షులు, విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు. జీవీఎంసీ 50వ వార్డు బృందావన్ పార్క్ లో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో 50వ వార్డు టిడిపి అధ్యక్షులు,విశాఖ పార్లమెంటరీ జిల్లా అధికారి ప్రతినిధి సనపల వరప్రసాద్, పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేదరికం అనేది లేకుండా చేయాలని అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పి4 సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. పి-4 సర్వే ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను గుర్తించి వారి జాబితా సచివాలయంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. వెనుకబడిన వారిని గుర్తించి వారి అభ్యున్నతికి అభివృద్ధి అందించి లబ్ది చేకూరే పనులు చేపట్టడం జరుగు తుందన్నారు. పి-4 విధానం ద్వారా పేదలకు ఆర్థిక సాధికారిత చేకూరుతుందన్నారు. ఇందులో భాగంగా బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆర్పీలు రామరాజ్యం, బంగారయ్య, చక్రి, సచివాలయం సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఇకనైన మారండి.. లేదంటే..!

### రౌడీ షీటర్లకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్ -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే -సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ -టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐ భాస్కరరావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్-1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఏసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి, వెస్ట్ ఏసిపి పృథ్వీ రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించ చేశారు. అలాగే టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐలు భాస్కరరావు ఆధ్వర్యంలో రెండు జోన్లలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు. సరైన నడవడికతో ఉండాలని ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు చేయొద్దని హెచ్చరించారు. నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రౌడీషీటర్లంతా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేలా ప్రతీ ఒక్కరూ ఆదివారం పోలీస్ స్టేషన్లో సంతకాలు చేసి వెళ్లాలని సూచించారు.జీవించడానికి సదరు వ్యక్తులంతా ఏయే వృత్తుల్లో ఉన్నారు అనే విషయాలను నమోదు చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు ఎటువంటి శాంతి భద్రతల సమస్య సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

### రౌడీ షీటర్లకు టాస్క్ ఫోర్స్ పోలీసుల కౌన్సిలింగ్..

సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆదివారం రౌడీషీటర్లకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కౌన్సెలింగ్ నిర్వ హించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు హెచ్చరించారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందన్నారు. విశాఖను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లకు,రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు ప్రభాత వార్తకు తెలిపారు.

## వ్యక్తిగత సమాచారం ఎప్పటికీ ఇతరులతో పంచుకోవద్దు

### తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు వంటివి మోసాలకు దారితీయవచ్చు - సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పెందుర్తి సీఐ కె.వి.సతీష్ కుమార్



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి సిఐ కె.వి. సతీష్ కుమార్ సూచించారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు జోన్-2 డీసీపీ మేరీ ప్రశాంతి మార్గదర్శనంలో వెస్ట్ సబ్‌డివిజన్ ఏసీపీ పృథ్వీ రాజు పర్యవేక్షణలో పెందుర్తి పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ కుమార్ 97వ వార్డు చినముషిడివాడ పాత గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్ యుగంలో సాంకేతిక ప్రగతితో పాటు సైబర్ నేరాలు కూడా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వివరించారు."గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, అనుమానా స్పద మెసేజ్‌లు, వాట్సాప్ లింకులు వంటివి మోసాలకు దారితీయవచ్చన్నారు. అలాంటివి వచ్చినప్పుడు స్పందించకుండా బ్లాక్ చేయాలన్నారు. వ్యక్తిగత సమాచారం ఎప్పటికీ ఇతరులతో పంచుకోవద్దు," అని ఆయన పేర్కొన్నారు."పిల్లలకు స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయాలన్నారు. తల్లిదండ్రులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని సూచించారు."మహిళలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే తక్షణమే పోలీసులను సంప్రదించాలన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజల రక్షణకు సిద్ధంగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో గ్రామస్తులు, మహిళలు, యువత, వృద్ధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి తరచూ నిర్వహించనున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు


### అక్రమ రవాణా, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడమే లక్ష్యం -పెందుర్తి సిఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గంజాయి అక్రమ రవాణా, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, జోన్-2 డీసీపీ మేరీ ప్రశాంతి మార్గదర్శనంలో, వెస్ట్ సబ్‌డివిజన్ ఏసీపీ పృథ్వీ రాజు పర్యవేక్షణలో, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ నేతృత్వంలో సరిపల్లి, పినగాడి, లర్నింగ్ ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టులు 24 గంటలు నాన్‌స్టాప్ విజిలెన్స్‌తో పనిచేస్తూ, ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ముందుగానే గుర్తించి అరికట్టేలా పనిచేస్తున్నాయని సిఐ సతీష్ కుమార్ తెలిపారు. ప్రతి చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిబంధన లకు కట్టుబడి, శ్రద్ధతో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పెందుర్తి మీదుగా విశాఖపట్నం సిటీలోకి, అరకు- పాడేరు ఏజెన్సీ ప్రాంతాలు, ఒరిస్సా సరిహద్దు దిశ నుండి జరిగే గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే ఉద్దేశంతో ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. ఈ చర్యలన్నింటిని స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పౌరులు పోలీస్ శాఖకు సహకరించి, చట్టబద్ధ సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు.

## అంబేద్కర్ సేవా శ్రీ అవార్డు గ్రహీతకు సత్కారం



గాజువాక, జూలై 21, ప్రభాతవార్త

సమాజ సంక్షేమం కోసం పాటుపడే ప్రతీ ఒక్కరికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. జీవీఎంసీ 69వ వార్డ్ కు చెందిన భెల్ ఉద్యోగి సూగురు జయప్రకాశ్ కు వరల్డ్ దళిత ఆర్గనైజేషన్ అంబేద్కర్ సేవా శ్రీ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆయనను ఘనంగా సత్కరించారు. జయప్రకాశ్ నిత్యం ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, బ్లడ్ క్యాంప్, మెడికల్ క్యాంప్, అన్నదానం, శ్రమదానం ఇలా ప్రతీ సేవా కార్యక్రమంలో ముందుండడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఆయనకు అవార్డు రావడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెట్ల అప్పన్న, సూర్యనారాయణ,పెట్ల శ్రీను, తాత పూడి నాగేశ్వరావు,గెడి తూరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్.పూర్ణచంద్రరావు




గాజువాక, జూలై 21, ప్రభాతవార్త

గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డిని వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్య క్షులు, అనకాపల్లి ఇంచార్జ్ ఎస్. పూర్ణచంద్రరావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పాలనని, ఎస్సీ ఎస్టీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ ద్వారా అన్ని నియోజకవర్గాల్లో ప్రజలకు తెలియపరిచే విదంగా కార్యక్రమం చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ తాడేపల్లిలో 26 జిల్లాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ ఎస్సీ సెల్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానికి ప్రతీ జిల్లాల్లోని ఎస్సీ ఎస్టీ వర్గాలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. గాజువాక నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అన్ని వార్డుల్లో కమిటీలు వేసి ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రచారం చేయాలని దేవన్ రెడ్డికి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపూడి పరదేశి, విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోనాల శివరామకృష్ణ, 55వ వార్డు కార్పొరేటర్ శశికళ, శేఖర్, శ్రీనివాసరావు, డేవిడ్, ములకలపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల చర్యలను తప్పుబట్టిన హిందూ సంఘాలు

గాజువాక, జూలై 21, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు, వాంబే కోలనీ గరుడాద్రి కొండపై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని విశ్వహిందూ పరిషత్, హిందూ ధర్మ రక్ష సమితి, హిందూ ధర్మ పరివార్ ప్రతినిధులు సోమవారం సందర్శించారు. ఇటీవల ఆలయం వద్ద చోటుచేసు కున్న ఘటనపై ఆరా తీశారు. ఆలయ చైర్మన్ దొడ్డి రమణ,ధర్మకర్త మంత్రి మంజులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండ పైభాగం నుంచి వర్షం నీరు ఆలయం ముందుకు వస్తున్న కారణంగా చుట్టూ ప్రహరీ నిర్మించాలని తలచి పనులు చేపట్టామని అయితే ఎలాంటి సమాచారం లేకుండా పెదగంట్యాడ రెవెన్యూ సిబ్బంది ఆలయం వద్దకు వచ్చి గోడను కూల్చే ప్రయత్నం చేశారని దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని నిర్వాహకులు తెలిపారు. దీనిపై హిందూ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ భక్తులను భయభ్రాంతులకు గురిచేసేలా అధికారులు ప్రవర్తించడం బాధాకరం అన్నారు. అధికారులు చర్యలు చేపట్టే ముందు సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాల్సి ఉండగా అవేమీ లేకుండానే కూల్చడానికి రావటం సరైన నిర్ణయం కాదన్నారు.లోక కళ్యాణార్థం నిత్యం అనేక కార్యక్రమాలు జరిగే ఈ ఆలయంపై ఈ విధంగా వ్యవహరించడం తగదన్నారు.హిందూ ఆధ్యాత్మిక సంఘాలన్నీ ఆలయానికి అండగా నిలవాలని సూచించారు.అనంతరం హిందూ ధార్మిక సంఘాలు అన్ని పెదగంట్యాడ తహశీల్దార్‌ని కలిసి వివరణ కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షణ సమితి సభ్యులు భువనేశ్వరి శర్మ, హరిత, విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పూడి పెద్ది శర్మ, హిందూ ధర్మ పరివార్ సభ్యులు సంతోష్ భవాని ప్రసాద్ శర్మ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణ లక్ష్మీ శారీ వాక్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

క్వీన్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శ్రావణ లక్ష్మి పేరుతో నిర్వహించిన సంప్రదాయ శారీ వాక్ విశాఖ వాసులను విశేషంగా అలరించింది. డాబాగార్డెన్స్ ఒక హోటల్లో జరిగిన శారీవాక్‌లో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, ఒడిశాల నుంచి హాజరైన పలువురు మహిళలు సం ప్రదాయ చీరకట్టుతో మిసెస్ శ్రావణ లక్ష్మి విభాగంలో పరికిణి ఓణీలతో యువతులు మిస్ శ్రావణ లక్ష్మి విభాగంలో ర్యాంప్పై నడుస్తూ అదరహో అనిపించారు. ముఖ్య అతిథులు వైసిపి జిల్లా మహిళ ప్రెసిడెంట్ పెడదా రమణి కుమారి, పీలా వెంకట లక్ష్మీ,వసుంధర జేవెల్లర్ శ్రీదేవి, రాజరాయ్ ప్రమోటర్స్ అప్పలకొండ, రమ సత్యనారాయణ తో కలిసి క్వీన్స్ ఈవెంట్స్ నిర్వాహకురాలు మోదవలస ఉషారాణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిసెస్ శ్రావణ లక్ష్మి విభాగంలో శారీ వాక్ చేసిన అనంతరం లక్ష్మీదేవి, శ్రావణ మాసం, పసుపు కుంకుమ, తాంబూలం తదితర అంశాలపై మహిళలు వివరించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సం గీత, మాధురి, నక్షత్ర, భాగ్యలక్ష్మి వ్యవహరించారు. మిసెస్ క్యాటగిరిలో మనీషా, మిస్ కేటగిరీలో తన్వీ సూచరిత విజేతలుగా నిలిచారు రన్నర్ లుగా విరోనికా, వెన్నెల, బిందు శ్రీ, దివ్య కిషోర్, రేష్మ, దివ్య రాజేష్ నిలిచారు.

## గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించండి..

### మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పెందుర్తి సిఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



చిన్నముషవాడ రాజ్యలక్ష్మి కళ్యాణ మండపంలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వార్డు, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో పెందుర్తి పోలీసులు సమీక్షా సమావేశం నిర్వహించారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల జనరల్ ట్రాన్స్ఫర్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శులతో పరిచయం కాగొనేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా వివిధ ముఖ్య అంశాలపై చర్చ జరిపారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు తన పరిధిలోని సమాచారాన్ని వేగంగా పోలీసులకు చేరవేయడం ద్వారా చట్టబద్ధంగా సమాజాన్ని రక్షించగలమనే విషయంపై చైతన్యం కల్పించారు. గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు మరిన్ని సదస్సులు నిర్వహించాలని సూచించారు. వారి ఏరియాలో అద్దెకు నివసిస్తున్నవారి వివరాలు, బెల్ట్ షాపుల సమాచారం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే భక్తుల వివరాలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, పోలీసులకు తక్షణ సమాచారం ఇవ్వాలనే దిశగా సూచనలు ఇచ్చారు. ఇవన్నీ ప్రజల సహకారంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.ఈ సమావేశంలో మహిళా సంరక్షణ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొని, తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజల మధ్య పోలీస్ శాఖను దగ్గర చేసే దిశగా ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.



## ఆగస్టు 6న స్థాయి సంఘం సభ్యుల ఎన్నిక


### నోటిఫికేషన్ జారీ చేసిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం జూలై 21 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నిక ఆగస్టు 6, 2025న నిర్వహించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రస్తుతం ఉన్న పదిమంది స్థాయి సంఘం కాల పరిమితి పూర్తి ముగియనున్నందున, తదుపరి నూతనంగా పదిమంది స్థాయి సంఘ సభ్యులను ఎన్నుకునేందుకు తేదీ 21.07.2025న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ నోటిఫికేషను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ అన్ని జోనల్ కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులలో ఓటర్ల జాబితా ఎలక్షన్ నోటీస్ ను ప్రచురించడమైనదని తెలిపారు. నామినేషన్ పత్రములను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కార్యదర్శి విభాగం పని వేళలలో పొందవచ్చునని తెలిపారు. నెల 21 నుండి 29 వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలోని అదనపు కమిషనర్ (జనరల్) కార్యాలయము నందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు. ఈనెల 29వ తారీ సాయంత్రం 5 గంటల వరకు మొత్తం అందిన నామినేషన్ల జాబితాను ప్రచురించబడు తుందని, ఈనెల 30 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూటీన్ని చేసిన పిదప అదే రోజు అర్హత గల ప్రామాణికమైన అర్హత కలిగియున్ననామినేషన్ల జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. తేదీ ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉంటుందని, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఆగస్టు 6 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నందు గల సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ ఓట్ల లెక్కింపు జరుపబడునని, అదే రోజు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

## అట్టహాసంగా పద్మనాభం పిఎసిఎస్ చైర్మెన్‌గా అన్నమయ్య పదవీ బాధ్యతలు

పద్మనాభం, జూలై 21,ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న పిఎసిఎస్ నూతన చైర్మెన్‌గా కృష్ణాపురం గ్రామానికి చెందిన మొకర అన్నమయ్య సోమ వారం ఆశాఖ కార్యాలయంలో అట్టహాసంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇతనుతో పాటు డైరెక్టర్లగా బి తాళ్లవలసకి చెందిన కొండపల్లి నారాయణప్పడు, బొత్సపేట కు చెందిన కిలారి రమణలు పదవీ భాద్యతలు స్వీకరించారు. అనంతరం వీరిని ఎఎంసి చైర్మన్ కె.రామస్వామినాయుడు, టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం సంఘంలో జరుగుతున్న మూడు కోట్ల వ్యాపారాన్ని పెంచి రైతులకు అండగా నిలబడతారని చైర్మన్ అన్నమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఇంటిపై ఉన్న నీటి ట్యాంకులను శుభ్రపరచండి..

### సురక్షిత నీటితోనే కలరా, డయేరియా నిర్మూలిద్దాం -తాగునీటి పైపులైన్ల లీకులు ఉంటే సమాచారం అందించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతినిత్యం సురక్షిత త్రాగునీటికి క్లోరిన్ కలిపి త్రాగునీటి నాణ్యత పరీక్షల నిర్వహించిన అనంతరమే ప్రజలకు త్రాగునీటి సరఫరా నిత్యం చేయబడుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

### విశాఖ నగర ప్రజలకు కమీషనర్ ముఖ్య విజ్ఞప్తి

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వ్యక్తిగత గృహాలు, బహుళ గృహ సముదాయాలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ గృహ సముదాయము, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ గృహ సముదాయం, కమర్షియల్ భవనాలు పై ఉన్న నీటిని నిలువ చేసుకునే సింటెక్స్ ట్యాంకులు, కాంక్రీట్ వాల్స్ లేదా ఇటుకలతో నిర్మించిన ట్యాంకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి శుభ్రపరచుకోవడం తోపాటు తప్పనిసరిగా పటిష్టమైన మూతలు అమర్చి లాకింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు తెలిపారు.

రానున్న రోజుల్లో నీటి ద్వారా సంక్రమించే వ్యాధులైన కలరా, డయేరియా, గ్యాస్ట్రోఎంటరాలజీ లాంటి వ్యాధులు సంక్రమించకుండా వివిధ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలకు కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో మీ ఇంటి సమీపంలో ఎక్కడైనా రక్షిత త్రాగునీటి పైపులైన్లు లీకులు, మురికి కాలువలపై పైపులైన్లు లీకులు గమనించిన ఎడల తక్షణమే ఆయా జోనల్ కమిషనర్ ను గాని, ఎమినిటీ వార్డు కార్యదర్శులను గాని, నీటి సరఫరా సహాయక ఇంజనీరును గాని, సిటీ ఆపరేషన్ సెంటర్ (సిఒసి) కు తగిన సమాచారం అందించాలని కమిషనర్ తెలియపరిచారు. త్రాగునీటి పైపులైనుకు సంబంధించి ఎటువంటి సమస్యనైన ప్రజలు తెలియపరచేందుకు జీవీఎంసీలో సిటీ ఆపరేషన్ సెంటర్ (సిఒసి) 24 గంటలు పనిచేస్తుందని అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెం. 1800 425 00009 ద్వారా, 0891-2507225 ఫోన్ నెంబర్ ద్వారా తెలియపరచగలరని ప్రజలకు కమిషనర్ తెలియజేశారు.

## టర్నర్స్ చౌల్ట్రీ అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



అన్న క్యాంటీన్‌లో ఆహారాన్ని నిత్యం రుచిగా, వేడిగా ఉండేలా చూడాలని పరిశుభ్రత పాటించాలని అన్నా క్యాంటీన్‌లో విధులు నిర్వహిస్తున్న వారిని జీవీఎంసీ కమిష నర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. సోమవారం ఆయన 4వ జోన్ పరిధిలోని టర్నర్స్ చౌల్ట్రీ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో ఆహారం నిత్యం వేడిగా, రుచిగా, పరిశుభ్రత కలిగి ఉండేలా చూడాలని విధులు నిర్వహిస్తున్న వారిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్లో ఆహారం భుజించే వారిని ఆహారం రుచిగా, వేడిగా ఉందా? ఏ పని మీద వచ్చి ఇక్కడ భోజనం చేస్తున్నారని కమిషనర్ ఆరా తీయగా, పూర్ణ మార్కెట్‌లో పని చేస్తున్నామని, పరిసర ప్రాంతాల దుఖానాలలో పనులు చేసుకుంటూ అన్న కాంటీన్‌లో భోజనానికి వచ్చామని, ఆహారం రుచిగా, వేడిగా ఉందని కమిషనర్‌కు వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. రోజుకు ఎంత మంది ఆహారం భుజిస్తారని, ఎంతమంది ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని కమిషనర్ సిబ్బందిని అడగగా రోజుకు 700 మంది ఆహారం భుజిస్తారని, ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నామ ని కమిషనర్‌కు తెలిపారు. అన్న క్యాంటీన్‌కు భోజనానికి వచ్చే వారికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని కమిషనరు పేర్కొన్నారు. తదుపరి ఆహార టోకెన్లు జారీ నుండి ఆహారం అందించే ప్రక్రియను నిశితంగా కమిషనర్ పరిశీలించి, అన్న క్యాంటీన్లో ప్రేమతో, శ్రద్ధతో భోజనం వడ్డించాలని, పరిసరాలు పరిశుభ్రంగా మన ఇంట్లో ఉండే విధంగా ఉండాలని, వ్యర్థాలు నిర్వహణ, కాలువలలో అడ్డంకులు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. అన్న క్యాంటీన్లకు వచ్చేవారు ఎండలో నిరీక్షించడం గమనించిన కమిషనర్ అన్న క్యాంటీన్‌కు వచ్చేవారు ఎండ, వాన నుండి రక్షణ పొందేలా అన్న క్యాంటీన్ ప్రాంగణంలో ఒక షేడ్ గ్రీన్ మ్యాట్, వర్షానికి గురికాకుండా టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలని కార్య నిర్వాహక ఇంజనీర్ నరసింగరావును అలాగే నిత్యం అన్న క్యాంటీన్ల నిర్వహణను గమనించే చర్యలు చేపట్టాలని జోనల్ ఈ కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొన్నారు కమిషనర్ మల్లయ్య నాయుడును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏపీడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఫోర్త్ ఎస్టేట్‌పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి..

### - విశాఖ జిల్లా కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేత



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

సమాజంలో ఫోర్త్ స్టేట్‌గా చెప్పబడుతూ ఒక గౌరవప్రదంగా వ్యవహరిస్తున్న మీడియాలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందనీ., ఇది ఎంత మాత్రం సమర్థనీయం కాదనీ సామాజిక వేత్త, ప్రముఖ న్యాయవాది గుండుపల్లి సతీష్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కి స్పందనలో వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు వేరు పత్రికా స్వేచ్ఛ వేరనీ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉందన్నారు. ఎవరు అభిప్రాయాలు వారు వ్యక్తపరచడంలో ఎలాంటి తప్పులేదన్నారు. ప్రతి వ్యక్తికి ప్రతి సంస్థకి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును అధికారం అడ్డుపెట్టుకొని కాల రాస్తామనడం సమాజం కాదన్నారు. నెల రోజులుకు పైగా సాక్షి మీడియా ప్రసారాలను కేబుల్ టీవీలో నిలుపు చేయడం ప్రభుత్వం పక్షపాత ధోరణిగా కనబడుతుందనీ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో దీనిపై అనేక మంది నిరసన తెలుపుతున్నారు. ఇది ఫోర్త్ ఎస్టేటా? ప్రభుత్వ ఎస్టేట్? అంటూ ప్రశ్నిస్తున్నారన్నారు. కేబుల్ టీవీలతోపాటు ప్రభుత్వ ప్రసార మాధ్యమాల్లో కూడా నిషేధించడం సమర్థనీయం కాదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించి, కేబుల్ టీవీలో ప్రసారం అయ్యేవిధంగా ప్రభుత్వపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల తరపున ఫోర్త్ ఎస్టేట్‌కి గౌరవం ఇస్తూ ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా కోరుతున్నామని తెలిపారు.

## జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 118 వినతులు : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 118 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జీవీఎంసీ కమీషనరు కేతన్ గార్గ్‌తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 118 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 21, 3వ జోన్ కు 17, 4వ జోన్ కు 12, 5వ జోన్ కు 16, 6వ జోనుకు 12, 8వ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 25 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 7, రెవెన్యూ విభాగమునకు 10, ప్రజారోగ్య విభాగమునకు 10, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజినీరింగు విభాగమునకు 27, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 10 కలిపి మొత్తంగా 118 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమీషనరు అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కమీషనర్ల తో ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజినీరు పల్లమరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, గోవిందరావు, సంపత్ కుమార్, కృష్ణారావు, డిడిహెచ్ ఎం. దామోదర రావు, యు సి డి -పిడి పీఎం.సత్యవేణి ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి. లక్ష్మి, పి.ప్రసన్న వాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, సివిఓ డాక్టర్ ఎన్. కిషోర్, డీసీపీలు హరిదాసు118 రామ్మోహన్, ఏసీపీ లు తిరుపతిరావు, రామక్రిష్ణ, రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, ఝాన్సీ లక్ష్మి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

### సైకిల్ మీద వెళుతుండగా స్కూల్ బస్సు ఢీ కొట్టిన వైనం -స్కూల్ బస్సు డ్రైవర్ పరారీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సైకిల్ తొక్కుతుండగా స్కూల్ బస్సు ఢీకొన్న ఘటనలో 14 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాద ఘటన పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం జరిగింది.. వివరాల్లోకెళ్తే బక్కనపాలెం, బాలాజీ ఎంక్లేవ్, ఫ్లాట్ నెంబర్ 203లో ప్రమోద్ సింగ్, పుష్పసింగ్ దంపతులు తమ కుమా రుడు హర్షవర్ధన్ సింగ్ అలియాస్ హ్యాపీ సింగ్(14)తో కలిసి నివాసం ఉంటున్నారు. హర్షవర్ధన్ ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సెయింట్ జాన్స్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ మేరకు సోమవారం సాయంత్రం తన తండ్రికి సెల్ఫోన్ చార్జర్ ఇచ్చేందుకు సైకిల్ మీద కార్ షెడ్ వెళ్ళేందుకు బక్కనపాలెం నుండి పీఎం పాలెం లాస్ట్ బస్టాప్ మీదుగా ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో శ్రీ ప్రకాష్ స్కూల్ బస్సు బాలుడని బలంగా ఢీ కొట్ట అతని పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బాలుడు హర్ష వర్ధన్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారణమైన స్కూల్ బస్సు డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కేజీహెచ్ కు తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్కూల్ బస్సు డ్రైవర్ అతివేగంగాను, నిర్లక్ష్యంగాను బస్సును నడపడమే ప్రమాదానికి కారణంగా స్థానికులు తెలుపుతున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మారడించాడని విషయం తెలుసుకున్న బాలుడు తల్లిదండ్రులు తల్లడిల్లారు. ఈ సంఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/21/2025 11:16 PM Page 1






## ఎంపీ మిధునరెడ్డి అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నాం:ఎంపీపీ బోదుపు గోవింద్

**ఎలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇస్తానన్న సూపర్ సిక్స్ హామీలను పక్కనపెట్టి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు అని ఎంపీపీ గోవింద్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బోదుపు గోవిందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంఅక్రమ కేసులు అరెస్టులు పెట్టి వైయస్సార్ నాయకులపై కార్యకర్తలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు. వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం షాపులు నిర్వహించడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఊర్లో వీధి వీధికి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు ఇదేమిటి అని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన ఎంపీ మిధున రెడ్డి ని మద్యం కేసులో అరెస్టు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు త్రినాథ్,జడ్పిటిసి సంధ్య రాము ,మండల పార్టీ ప్రెసిడెంట్ కొల్లు త్రినాథ్ ,ఎడ్ల వాసు, ఆదిరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవతో రైతులకు పెట్టుబడి సాయం :తహశీల్దార్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అన్నదాత సుఖీభవతో రైతులకు పెట్టుబడి సాయం పొందేందుకు అవకాశం ఉందని సద్వినియోగపరుచుకోవాలని తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి పిలుపు నిచ్చారు. మండలంలోని మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి దారులు 12421 ఉన్నారు ఒక 1335 మంది కి ఆధార్ సీడింగ్ తప్పుగా ఉన్నవారు సరిచేసుకోవాలి, దీని పై ఆర్ ఎస్ కె సిబ్బంది కి ,వి ఆర్ ఓలకు ఆదేశాలు ఇచ్చారు. వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి కౌలు పత్రాలు, రైతులు అందరికీ ఈ పంట నమోదు చేయాలి అని కోరారు. ఈ సమీక్షలో ఆర్ ఎస్ కె సిబ్బంది, ఏఈఓ లు సాయి కుమారి,శ్రీనివాస్, వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 35 ఫిర్యాదులు స్వీకరణ

**అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల వేదికలో ఈ రోజు మొత్తం 35 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ఆస్తి సంబంధిత వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత సంఘటనలు వంటి వివిధ అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సానుకూలంగా విని, సంబంధిత అధికారులకు తక్షణమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పేర్కొంటూ, "ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరుగుతూ ఉండేందుకు నిరంతరం కృషి చేస్తాము," అని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో తీసుకొని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీస్ వద్ద వ్యక్తపరిచి సహకరించవలసిందిగా కోరారు.

## రైతులందరూ జీవన ఎరువులు వాడుకోవాలి: ఏఓ ఉమాప్రసాద్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం, గోడిచర్ల గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేసి వరునారుమళ్లను సోమవారం వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పరిశీలించారు. తరువాత రైతులకు జీవన ఎరువులు వినియోగిస్తే 10 ఎరువుల ఆదా చేయవచ్చని తెలపడం వివరించారు. జీవన ఎరువులతో పంటకు బలం. జీవన ఎరువులలో నత్రజని ఎరువులు, రైజోబియం, అజటోబాక్టర్, వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగపడుతుంది. ఈ క్షేత్ర పర్యటనలో ఏఈఓ సత్యనారాయణ, ఏఈఓ శ్రీనివాసు, సిబ్బంది ప్రశాంతి , స్థానిక రైతులకు ఎరువులు అందజేశారు .

## కవలపాడులో కాలువ పూడికతీత పనులు ప్రారంభం

**పాయకరావుపేట, జూలై 21 ప్రభాతవార్త**



మండలంలోని కవలపాడు ముఠా కాలువ పూడిక తీత పనులకు మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు) సోమవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.1.6 లక్షలు మంజూరు చేయడం ముఠా కాలువ ఛైర్మన్ చింతలపు రామారావు ఆధ్వర్యంలో 1.5 కిలోమీటర్ల పొడవు కాగల ముఠా కాలువ పూడికతీత పనులకు ముహూర్తం చేసి జెసిబి తో పనులు ప్రారంభించారు. ఈ కాలువ పూడిక తీత పనులు పూర్తయినట్లయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో కవలపాడు పంచాయతీ లో సుమారు 600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరాకు వీలు కలుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 వ క్లస్టర్ వంకా రమణ సహా ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లిలో మంత్రి సవిత పర్యటన

**అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త**



అనకాపల్లి పట్టణంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామాత్యుల కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మధ్యాహ్నం 2.15 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి అనకాపల్లికి రోడ్డు మార్గంలో రానున్నారు. ముందుగా పట్టణంలో ఉన్న నూకాంబిక అమ్మవారిని మంత్రి సవిత దర్శించుకోనున్నారు. అనంతరం సువరి పాలెంలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రెఖ కాలనీలో పర్యటించనున్నారు. కాలనీలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించనున్నారు. తరవాత, రింగురోడ్డులో ఉన్న పెంకోట కన్వెన్షన్ హాలులో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించనున్న సమావేశంలో మంత్రి సవిత పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర,ఇతర టీడీపీనాయకులు పాల్గొంటారని ఆ ప్రకటనలో మంత్రికార్యాలయం తెలిపింది.

## నక్కపల్లికి అదనపు ఎంఈఓగా రుత్తల నాగన్నదొర నియామకం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలానికి అదనపు విద్యాశాఖాధికారిగా రుత్తల నాగన్నదొర నియమితులయ్యారు. ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. అదనపు ఎంఈవోగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం స్థానిక హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలు ఆయన సందర్శించి చిన్నారులను పలుప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. ఎలాంతరం పాఠశాలలకు సరఫరా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ల వివరాలు పరిశీలించారు. సోమవారం పాఠశాలల వివరాలతో అనంతరం ఆయనను కలసిన వారిలో సిబ్బంది దూస్సి, సి.ఆర్.పి.లు డి.అప్పారావు, జ్యోతి, శేఖర్,దేవి, గంగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## లాలం జయంతి వేడుకల్లో గంట,పంచకర్ల,సుందరపు

**రాంబిల్లి, జులై 21, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దివంగత లాలం భాస్కరరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ముందుగా మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే అయినా గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను 1999లో అనకాపల్లి ఎంపీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు స్థానికేత్రుడనని ప్రత్యర్థులు ప్రచారం చేశారన్నారు. అప్పుడు లాలం భాస్కరరావు లాలంకోడూరు తరపున దత్తత తీసుకోవడం ద్వారా రాజకీయాల్లో తనకు స్థానం కల్పించారని గుర్తు చేసుకున్నారు. భాస్కరరావు కుమారుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లాలం భరత్ మాట్లాడుతూ దివంగత లాలం భాస్కరరావు పేరుమీద వచ్చే మూడేళ్లలో స్థానికంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించనున్నట్లు తెలిపారు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భాస్కరరావు ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎమ్మెల్యేలు తెలిపారు, ఈ సందర్భంగా కొంతమంది డాక్టర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం భవాని భాస్కర్ మండల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## రాజీనామాపై వెనక్కి తగ్గిన ఎంపిపి బొలిశెట్టి.!

### - ఫలించిన వీసం చర్చలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండల పరిషత్ అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు తన పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన 24 గంటలు కాకముందే తన రాజీనామాను వెనుకకు తీసుకున్నారు. బొలిశెట్టి గోవిందు రాజీనామా చేశారని విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణులు, ఎంపీటీసీలు, సర్పంచులు ,గోవింద్ ను మిమ్మల్ని నమ్ముకొని ఉన్న మమ్మలను విడిచిపెట్టి ఏ విధంగా రాజీనామా చేస్తారని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలోనూ.. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన పరిస్థితులను గోవిందు వేదికపై వివరించారు. ఈ మేరకు సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయం వద్ద తనను కలుసుకోవడానికి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో గోవిందు సమావేశం ఏర్పాటు చేశారు. గోవిందు రాజీనామా విషయాన్నీ తెలుసుకున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసినదే.! తక్షణమే గోవిందతో మాట్లాడమని అధిష్టానం వీసం రామకృష్ణ పంపించింది. ఈ మేరకు రామకృష్ణ ,ఎంపిపి బొలిశెట్టి గోవిందరావుతో పూర్తిస్థాయిలో జరిగిన పరిస్థితులపై చర్చించారు. జరిగిన పరిస్థితులను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని, తొందరపడడం మంచిది కాదని, పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనపై ఎంత నమ్మకంతో ఇటువంటి బాధ్యతలను అప్పజెప్పారని, ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం చేయరని రామకృష్ణ వివరించారు. ఎట్టి పరిస్థితిలో నీకు అండగా ఉంటామని తొందరపాటు మంచిది కాదని, మనలను నమ్ముకున్న పార్టీ నాయకులను, కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,అది మన నాయకుడు నుంచి పొందగలుగుతామని గోవిందుకి చెప్పారు. నీలాంటి వ్యక్తి పార్టీకి ఎంతో అవసరమని, నీవు రాజీనామా చేయడం అనేది సరైనది కాదని, జిల్లా పార్టీ పెద్దలు, రాష్ట్ర నాయకులకు పరిస్థితు లను వివరించి నిర్ణయం తీసుకోవడం మంచిదే తప్ప ఈ విధంగా రాజీనామా చేయడం మంచిది కాదని, రామకృష్ణ పూర్తిస్థాయిలో చెప్పడంతో ఆ మాటలకు తలొగ్గిన బొలిశెట్టి గోవిందు తన రాజీనామా ను నాలుగు రోజులు పాటు వెనుక తీసుకుంటున్నానని, ఎప్పటినుంచో పార్టీలో ఒకే కుటుంబ సభ్యులుగా కొనసాగుతున్నామని గోవిందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. రాజీనామా విషయమై అధిష్టానం దృష్టికి వెళ్ళడంతో రామకృష్ణ వచ్చి మీ సమస్యల పరిష్కారానికి అధినేత వద్దకు తీసుకు వెళతామని హామీ ఇచ్చినట్లు గోవిందు తెలిపారు. నాలుగురోజుల్లో పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రామకృష్ణ ఇచ్చిన మాటకు కట్టుబడి అంతవరకు రాజీనామా వెనుకకు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. రామకృష్ణ ఈ విషయాన్ని తనతో పాటు పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు అందరికీ సూచించడంతో రాజీనామా అంశాన్ని నాలుగురోజులు వాయిదా వేస్తున్నట్లు ఎంపిపి గోవిందరావు తెలిపారు. అధినేత వద్ద తమ సమస్యలు పరిష్కారం కాకపోతే రాజీనామాకు కట్టుబడి ఉంటానని ఎంపిపి బొలిశెట్టి గోవిందరావు స్పష్టం చేశారు. గోవిందు రాజీనామా విషయమై వైకాపా నేత వీసం రామకృష్ణ చేసిన ప్రయత్నం ఒక విధంగా సఫలమైందని చెప్పవచ్చు..! ఇప్పటికే రామకృష్ణతో అధిష్టానం గోవింద విషయమై పూర్తిస్థాయిలో మాట్లాడుతున్నట్లు తెలిసింది.! ఈ విలేకరుల సమావేశంలో జెడ్పీటిసి కాకర దేవి, కొణతాల శ్రీను, ఎంపిసిలు, సర్పంచ్ కర్రీ సత్యనారాయణ తో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఉన్నారు.



## నారా భువనేశ్వరుని కలిసిన "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరుని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమం లో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనేశ్వర్‌కి వెంకటేష్‌ను పరిచయం చేస్తూ పార్టీ కోసం కష్టపడిన పనితీరును ఆమెకు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను అభినందించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా

**ఎలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త**



అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు, మినీ వర్కర్లకు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని, సెంటర్ నిర్వహణకు ఒక్క యాప్ మాత్రమే నిర్వహించాలని కోరుతూ మండలంలోని లైన్ కొత్తూరు వద్ద అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు యలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ, ప్రాజెక్ట్ లీడర్ శశికళ, సుజాత, జయ, నారాయణమ్మ లు మాట్లాడుతూ ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారం, ఆరోగ్యం, విద్య అందించాలని అన్నారు. పోషణ ట్రాకర్ యాప్ బాల సంజీవిని యాప్ తీసుకొచ్చి లబ్ధిదారులకి ఆహారము ఓటీపీ ద్వారా ఈ కేవైసీ చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనను తొలగించాలని కోరారు. గతంలో వలె లబ్ధిదారులకు సంతకం పెట్టించుకొని సరుకులు ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలు పిల్లలకు అందిస్తున్న సరుకులు పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్ ద్వారానే ఇవ్వాలని నిర్ణయించారని అన్నారు. బియ్యం పప్పు ఆయిల్, గుడ్లు కిట్లు, ఈ సరుకులు అన్నియు ఒక్కసారిగా రావడం లేదని. ఈ సరుకులు ఇచ్చేటప్పుడు అంగన్వాడి వర్కర్ ఫోటోతో పాటు, లబ్ధిదారులకు ఫోటోలు తీసి మాత్రమే ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. లబ్ధిదారులు సరుకులు తీసుకోవడానికి వచ్చినప్పుడు ఫోన్లు పనిచేయక పోవడం, నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడంతో వారు విసిగిపోతున్నారు. రెండు మూడు గంటలకు కూర్చొని సరుకులున్న ఇవ్వలేని పరిస్థితిలో లబ్ధిదారులు అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. అంగన్వాడీలకి 2022లో ఫోన్ ఇచ్చారని, 90 ఫోన్లు చెడిపోయిందని, యాపులకు నిర్వహణకు కావలసిన నెట్ స్పీడ్ ఇవ్వలేదని అన్నారు. ఎటువంటి ట్రైనింగు లేదని, గ్రామాల్లో మారుమూల ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో అసలు సిగ్నలే ఉండదని, కానీ లబ్ధిదారుల రిజిస్ట్రేషన్, సరుకుల పంపిణీ, మొత్తం ఆన్లైన్ ద్వారానే జరగాలని అధికారులు పెట్టే ఒత్తిడితో ప్రీస్కూల్ దెబ్బతింటుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వవార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం

**ఎలమంచిలి, జూలై 21, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 12వ వార్డు లోని సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ 12వ వార్డులో క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, 12 వార్డు అధ్యక్షుడు ఊట సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు , సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు ఆదేశాల మేరకు 12వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, శివ, బూత్ ఇన్చార్జ్ మంజునాథ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీని ప్రభుత్వపరంగా ఉంచండి: మాజీ ఎమ్మెల్యే

**మాకవరపాలెం, జూలై 21, ప్రభాతవార్త**



మాకవరపాలెంలో ఆగిపోయిన మెడికల్ కాలేజీ ప్రవేటు పరం చేయడానికి ప్రత్నం చేస్తున్నట్లు సమాచారం ఉందని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం మాకవరపాలెంలో రుత్తల గోపాత్రుడు గ్రౌండ్ లో వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. మండల వైసిపి అధ్యక్షులు చిటికిల రమణ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గణేష్ మాట్లాతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. మాకవరపాలెంలో వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో 500 కోట్లతో మెడికల్ కళాశాల తీసుకువచ్చి నిర్మాణం చేపట్టిన విషయం గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రవేట్ పరం చేయడానికి కుట్ర జరుగుతుంధన్నారు. గ్రామీణ ప్రజలు దృష్టిలో ఉంచుకొని కళాశాల నిర్మాణం చేపట్టడం జరిగింది అన్నారు , ప్రవేటుకు వారికి ఇస్తే ప్రజలు అధిక భారం అవుతుందన్నారు. ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుని ప్రత్యేకంగా అభ్యర్థిస్తూ మెడికల్ కళాశాల ప్రైవేటుపరం చేయొద్దని కోరారు. పేద ప్రజల కోసం చేపట్టిన మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వపరంగా ఉంచగలిగితే తానే స్వయంగా వెళ్లి అయ్యన్నపాత్రుని ధన్యవాదాలు చెప్తానని గణేష్ అన్నారు. రాచపల్లి రెవిన్యూ పరిధిలోని 737 సర్వేనెంబర్ లో ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు నిర్మాణం చేశారని, రోడ్డు నిర్మాణానికి తాను వ్యతిరేకం కాదని అనుమతులతో కూడిన నిర్మాణం చేపట్టాలని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు స్పష్టమైన అనుమతులు తీసుకొని రోడ్డు నిర్మించాలని ఈ సందర్భంగా గణేష్ సూచించారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు తాను బాపిరాజు కొత్తపల్లి నుంచి వచ్చానని విమర్శించేముందు, మీ నాయకుడు అల్లిపూడి నుంచి వచ్చారన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆరు గ్యారంటీల హామీతో ఎన్నికల్లో గెలిచిన తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో విఫలమైందని గణేష్ విమర్శించారు. మహిళలను విద్యార్థులను, యువకులను మోసం చేశారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అధికారం రావడం ఖాయమని, ఈసారి అధికారం వచ్చాక గ్రామస్థాయిలో నాయకులే బటన్ నొక్కి సంక్షేమ ఫలాలు అందించే దిశగా అధినేత జగన్ నిర్ణయం తీసుకున్నట్లు గణేష్ ప్రకటించారు.కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) వైస్.ఎంపీపీలు, రాజారావు, లక్ష్మి వైసిపి సీనియర్ నాయకులు రుత్తల వాసు, పెట్ల భద్రాచలం, మాజీ ఎంపీపీ రుత్తల సత్తిబాబు, వెలగా వెంకటరమణ, బొడ్డు గోవిందరావు, కృష్ణం రాజు, కన్నూరి (బంకు)నాయుడు,గవిరెడ్డి ప్రసాదు,రుత్తల రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వం నుండి ఉన్న స్మశానంలోనే..

### - ప్రస్తుత స్మశాన వాటిక నిర్మాణం..కూటమి నాయకులు,గ్రామస్తులు

**గొలుగొండ జులై 21, ప్రభాతవార్త**



పూర్వం నుండి దహన సంస్కారాలు జరుగుతున్న స్మశాన స్థలంలోనే స్మశాన వాటిక నిర్మాణం చేపడుతుంటే వైసీపీ సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు అధికారులకు తప్పుడు ఫిర్యాదులు ఇస్తూ అడ్డుకోవడం తగదని కూటమి నాయకులు అన్నారు. గ్రామ ప్రజలతో కలిపి టిడిపి జనసేన నాయకులు మాజీ సర్పంచ్ కొలగాన రామారావు, బొప్పన ప్రసాదు, రేగుబల్ల శివ, సేనాపతి వరహాలు బాబు ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న స్మశాన వాటిక స్థలాన్ని చూపించారు. తాత తండ్రుల నుంచి ఇదే స్మశాన వాటికను ఉపయోగిస్తూ వస్తున్నామని గ్రామస్తులు కూడా ముక్తకంఠంతో పలికారు. ఈ విషయంపై సర్పంచ్ ఫిర్యాదు పై స్పందిస్తూ సోమవారం సిహెచ్ నాగపురంలో నిర్మిస్తున్న స్మశాన వాటిక వద్ద సమావేశం ఏర్పాటు చేసి విలేకరులను ఆహ్వానించారు. కొనసాగుతున్న గ్రామ స్మశానంగా పిలవబడుతున్న స్థలంలోనే స్మశాన వాటిక నిర్మాణం జరుగుతుందని అన్నారు. గ్రామంలో మృతి చెందిన వారి సమాధులు స్కూలుకు ఎదురుగా 20 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని అటువంటిది పాఠశాలకు 150 మీటర్ల దూరంలో స్మశాన వాటిక నిర్మిస్తుంటే కావాలనే రాజకీయం చేస్తున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం తగదని హితవు పలికారు. గత వైసిపి ప్రభుత్వం లో అదే స్మశాన వాటికకు రహదారి కల్వర్టు నిర్మించడంతోపాటు సర్పంచ్ రఘురామచంద్రరావు కు చెందిన ఆవు మృతి చెందగా ఇక్కడే పాతిపెట్టారన్నారు. సర్పంచ్ బంధువులు కొంతమంది బంధువులను పాఠశాల ఎదురుగా స్మశానం లోనే దహన సంస్కారాలు చేశారని గుర్తు చేశారు. అప్పుడు సర్పంచ్ కు ఇక్కడ పాఠశాల ఉన్నట్లుగా గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హాయములో స్మశానాన్ని ఆనుకొని 20 మీటర్ల దూరంలో నాగపురం, కుమారపురం, గ్రామానికి చెందిన ప్రజలకు జగనన్న కాలనీ ఇవ్వడం తప్పులేదా అని ప్రశ్నించారు. స్మశాన వాటికకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తే పంచాయతీ తీర్మానం సర్పంచ్ ఇవ్వకపోవడంతో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తులందరూ సంతకాలు చేసి అంగీకారం తెలిపారన్నారు. గ్రామంలో పూర్వపు నుండి స్మశాన వాటిక అక్కడే ఉండేదని గెడ్డను ఆనుకొని ఉన్న స్మశాన స్థలానికి సరైన రహదారి లేకపోవడంతో ప్రస్తుత ప్రాంతంలోనే దహన సంస్కారాలు పూర్వం నుంచి చేసేవారిని ఈ నేపథ్యంలో స్మశాన వాటిక నిర్మాణం చేపడితే అడ్డుకోవడం దారుణమని అన్నారు. పాఠశాలకు ప్రహరీ లేనప్పుడే ఆ ప్రాంతంలోదహన సంస్కారం జరిగేవని ప్రస్తుతం పాఠశాలకు ప్రహరీ గోడ కూడా ఉందని స్మశాన వాటిక కూడా నిర్మాణానికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని విద్యార్థులకైతే ఎటువంటి ఇబ్బంది ఉండదని స్కూల్ చైర్మన్ జైతి అప్పారావు అన్నారు. ఏది ఏమైనా స్మశాన వాటికి నిర్మాణం ఎవరైనా అడ్డుకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదని అందరికీ ఆమోదయోగ్యమైన స్మశాన వాటిక నిర్మాణానికి రాజకీయ కక్షపూరితంగా, అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అవసరమనుకుంటే అభివృద్ధికి సహకరించాలని కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులను రెచ్చగొట్టి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ సేనాపతి సత్తిబాబు, యర్రా మురళి, పోలిశెట్టి జగ్గయ్య దొర, వెంకటేశ్వరరావు , అప్పన నాగేశ్వరరావు, దుంపలపూడి వెంకటరమణ, మంతెన సూర్యనారాయణ, కలం సత్యనారాయణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## నాలుగు రోజులు..ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం: ఎంపీడీవో మేరీ రోజ్

**గొలుగొండ జులై 21, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీరాజ్ అధికారిని సూచనలతో మండలంలో నాలుగు రోజులు పాటు పారిశుధ్యం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో డి బాబురావు తో కలిసి ఆమె పంచాయతీల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గొలుగొండ మండల కేంద్రంలో జరుగుతున్న కాలవల్లో పూడుకు తీత పనులను పరిశీలించి పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామపంచాయతీలో అన్ని మురికి కాలువలలో పూడుకుతీతలు తొలగించాలని వర్షాలకు ముందస్తు చర్యగానే ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గ్రామపంచాయతీలో డ్రైన్స్ శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గొలుగొండ, పుత్తడి గైరంపేట, ఏటిగైరంపేట మొదలగు పంచాయతీలను సందర్శించి పారిశుధ్య కార్మికుల కు మరియు పంచాయతీ కార్యదర్శులకు అందుకు అనుకూలమైన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీలో కూడా పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు నిర్వహించాలని ఈ సందర్భంగా అన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/21/2025 11:16 PM Page 1






## పాసింజర్ రైలులో అక్రమ గంజాయి రవాణాపై
# డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు

**అరకులోయ, జూలై 21, ప్రభాతవార్త**



అరకులోయ పోలీస్ సర్కిల్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా పై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఒకవైపు వచ్చి పోయే వాహనాల తనిఖీలు చేస్తుండగా, మరోవైపు విశాఖ కిరండోల్ రైలు లో ప్రతి భోగిని క్షుణ్ణంగా డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపడుతున్నారు. దీనిలో భాగం గా సోమవారం అరకు సీఐ హిమగిరి నేతృత్వంలో, రైల్వే సీఐ శ్రీనివాసరాజు సహకారంతో లాఅండ్ ఆర్డర్, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పిఎస్ పోలీసులు గంజాయి అక్రమ రవాణా పై అరకు రైల్వే స్టేషన్ లో డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరా లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేశారు. అలాగే కిరండోల్ విశాఖ ప్యాసింజర్ రైల్ లో ప్రతి భోగిని డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతాధికారుల ఉత్తర్వులు, అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు అరకు సర్కిల్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నా మని, దీనిలో భాగంగా రైలు లో గంజాయి అక్రమ రవాణా జరగకుండా ప్రతి భోగిని క్షుణంగా డాగ్ స్క్వేడ్ తో తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. అలాగే రైల్వే స్టేషన్‌లో ప్రతి ఒక్కరి లగేజీలను డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశామని చెప్పారు. గంజాయి జోలికి వెళ్ళవద్దని, బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఈ సందర్భంగా సిఐ పిలుపునిచ్చారు.

## బహుళ ప్రయోజన గోడౌన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో రూ. 45 లక్షలు నాబార్డు నిధులతో నిర్మించిన బహుళ ప్రయోజన గోడౌన్ ను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సోమవారం ప్రారంభించారు. గోడౌన్ లో నిల్వ సామర్థం 500 మెట్రిక్ టన్నులు అని సి. ఇ. ఓ గోపాలకృష్ణ ఎమ్మెల్యే కు వివరించారు. ఎరువులను రైతులకు ఎమ్మెల్యే అందించారు. రైతులకు నిర్ణిష్టధరకు అందించడా నికి 60 మెట్రిక్ టన్నుల యూరియా, 10 టన్నుల వేప పిండి, ఐదు టన్నుల జింకు ఉన్నాయని, యూరియా 50 కిలోలు రూ. 280లు, జింకు 10 కిలోలు రూ. 900లు, వేపపిండి 40 కిలోలు రూ. 1,050 లు అని సి. ఇ. ఓ గోపాలకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యే ను సొసైటీ సిబ్బంది సన్మానించారు.అనంతరం చిన్నయ్యపాలెం గ్రామ సమీపంలో ఉంటున్న వలసబడినికి రహదారి, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని గిరిజనులు ఎమ్మెల్యేకు అర్జీని ఇచ్చారు. ఏ. బి కాలనీ గ్రామానికి చెందిన దివ్యాంగులు యెజ్జు రాజేశ్వరరావు మూడు చక్రాల సైకిల్ ను ఇప్పించాలని ఎమ్మెల్యే ను కోరారు. రేవటిపాలెం గ్రామంలో సువరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన కరపత్రాలను ఎమ్మెల్యే అందించి సమస్యలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గుణాల తాతారావ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, వానంశెట్టి గంగాధర్, కాళ్ళకూరి సత్యసుందరరావు, కంకిపాటి చంద్రరావు, చెక్కా పండుబాబు, గట్టి మాణిక్యం, చవల కుమార్ బాబు, ముప్పన మోహన్, రేలంగి శ్రీను, చెక్కా లోవరాజు, షేక్ బాజీ, వెల్లం వీరబాబు, బేకు నూకరాజు,సాగిన చిన్నమ్ములు, బత్తుల లక్ష్మి, పూజారి సత్యవతి, గూడెం సీత, గూడెం చిన్నాలమ్మ, గూడెం శ్రీను, గూడెం గోపాలకృష్ణ,.గంగిరెడ్ల బుజ్జి, తెల్ల లక్ష్మి, కోపూరి గంగాధర్, మొండెం రాజబాబు, పోసిన బుజ్జి, రాజవొమ్మంగి సొసైటీ సి. ఇ. ఓ. గోపాలకృష్ణ, అప్పారావు, జడ్డంగి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సి. ఐ సన్యాసినాయుడు, ఎస్. ఐ.చినబాబు, అడిషనల్ ఎస్. ఐ విజయకుమార్, లత సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## మూడు నెలల మగ శిశువు మృతి

- 5 ప్రభుత్వ ఆసుపత్రులకు తిప్పినా దక్కని ప్రాణం
- గిరిజన మాతృమూర్తి కన్నీటి పర్యంతం
- మాతా శిశు సంక్షేమంపై సమీక్షలు ఏవి

**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయితీ ఒకుర్తి గ్రామానికి చెందిన మూడు నెలల మగ శిశువు మృతి చెందాడు. ఐదు ప్రభుత్వ ఆసుపత్రులను తిప్పినా శిశువు ప్రాణం దక్కలేదు. 19 తేదీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఒకుర్తి గ్రామానికి చెందిన గిరిజన మహిళ గల్లెం సరోజ నాలుగో కాన్పుగా ఏలేశ్వరం సి. హెచ్. సి లో ఏప్రిల్ 19 తేదీన మగ శిశువుకు జన్మనిచ్చింది. 2.800 కిలోలు బరువుతో ఆరోగ్యంగా శిశువు పుట్టినట్లు అంగన్ వాడీ వర్కర్ రాణి తెలిపారు. ఈనెల 18 తేదీన ఆశ శువుకు అనారోగ్యానికి గురికాగా జడ్డంగి పి. హెచ్. సి కి 108 వాహనంలో తీసుకొని వచ్చారు. డా. నాగార్జున వైద్య పరీక్షలను చేసి అడ్డతీగల రిఫర్ చేశారు. అడ్డతీగల, రంపచోడవరం, రాజానగరం, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి శిశువును వైద్యాధికారుల ఆదేశాలతో తిప్పినా ప్రాణం దక్కలేదు. శిశువు మరణంతో కుటుంబం లో విషాదం అలుముకొంది. అన్ని ఆసుపత్రులను తిరిగినా నాబిడ్డ ను కాపాడుకోలేక పోయామని మాతృమూర్తి కన్నీటి పర్యంతమవుతోంది. మాతా శిశు మరణాలు జరిగినప్పుడు కనీసం సమీక్షలను పి. ఓ స్థాయి అధికారి నిర్వహించడం జరిగేది. ప్రతి ఆసుపత్రులను జరగాల్సిన ప్రసవాలు, వాటిలో ప్రమాదకర స్థాయిలో ఉన్న వాటిని గుర్తించడం, ప్రసవానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని రావడం వంటి కార్యక్రమాలను చేయడం జరిగేది. ఇంటింటికీ గృహసందర్శన కార్యక్రమాలను ఐ. సి. డి. ఎస్, వై ద్య సిబ్బంది సంయుక్తంగా నిర్వహించడం, తల్లికి పాలు పట్టే పద్ధతిపై అవగాహన కార్యక్రమాలు చేసే పద్ధతి కొనసాగటం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి వచ్చే వారికి భోజన, అల్పాహార సౌకర్యాలను నిలుపుదల చేశారు. బర్త్ వెయిటింగ్ హాలు ఉన్న ఆసుపత్రిలో మాత్రమే ఈ సౌకర్యం. ఉంది. దీనివల్ల మండలంలో రాజవొమ్మంగి పి. హెచ్. సి లో సౌకర్యం ఉంది. మూడు పి. హెచ్. సి ప్రసవాలు కంటే రిఫర్లు ఎక్కువగా ఉన్నాయి. ఎప్పటికి మార్పు వస్తాదో చూడాలి మరి.

## సనాతన ధర్మంపై కంచిపీఠం స్వామీజీ ప్రచారం

**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**





లబ్బర్తి పంచాయితీ లబ్బర్తి, నెల్లిమెట్ల గ్రామాల్లో సోమవారం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దార్మిక సంఘాల ప్రతినిది డి. వి. డి ప్రసాద్, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వర్యంలో కంచి పీఠం నుండి వచ్చిన శ్రీశ్రీ అరుణ నంద స్వామి ఇంటింటా సనాతన ధర్మం పై ప్రజలకు అవగాహనను కల్పించారు. ముందుగా లబ్బర్తి రామాలయంలో సనాతన ధర్మంపై భక్తులకు తెలిపి రక్షబందనం చేసి పళ్ళు పంపిణీ చేశారు. స్వామీజీకి భక్తులు పూల మాలలు వేసి శా లువా వేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో తాము సూరిబాబు, ఉపసర్పంచ్ బత్తిన రాజేశ్వరి, బొరగా రామకృష్ణ, ఈకా శ్రీనుబాబు, సుర్ల రమణ, గోపి మాణిక్యం, రెడ్డి అప్పలనాయుడు, మాడెం సత్యవేణి, మాడెం కళ్యాణం, బత్తిన రామకృష్ణ, కొరుపాకల రాజు, సుబ్రమణ్యం, భారీగా భక్తులు పాల్గొన్నారు.

## నేడు గిరిజన చట్టాలపై వర్క్ షాప్

**పాడేరు,జూలై21, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు నేతృత్వంలో ఐటీడీఏలో ఈనెల22 వతేదీన(మంగళవారం) నిర్వహించనున్న వర్క్‌షాప్‌కు ఐటిడిఏ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే గిరిజన సంఘాలకు, ఉపాధ్యాయ సంఘాలకు, వివిధ యూనియన్లకు సమాచారం పంపించారు. వర్క్ షాప్‌లో జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై చర్చిస్తారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## ఆదివాసీలకు 100 రిజర్వేషన్ ఇచ్చిన తరువాతేనే
# ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలి

- మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహాయించాలి
- 48 గంటల దీక్షలో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస డిమాండ్

**పాడేరు, జూలై 21, ప్రభాతవార్త**



ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు ఐ టి డి.ఏ వద్ద ఆదివాసీ డిఎస్సీ సాధన కమిటీ మరియు ఆదివాసీ నిరుద్యోగుల సంఘం అధ్వర్యంలో అభ్యర్థులు, నిరుద్యోగులు 48 గంటల ధర్నా ను ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస ప్రారంభించారు.పి. అప్పల నరస మాట్లాడుతూ ఆదివాసీ డిఎస్సీ సాధన కమిటీ ఉద్యమం తో ఏజెన్సీలో స్థానిక ఆదివాసులకే ఉపాధ్యాయ, ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారని కానీ ఆచరణ లో జాప్యం కావడం వల్ల వేలాది మంది ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మెగా డిఎస్సీలో ప్రకటించిన ఏజెన్సి ప్రాంత ఉపాద్యాయ పోస్టులను స్థానిక ఎస్టి అభ్యర్థులతో భర్తీ చేయాలనీ, ఉద్యోగ నియామకాల చట్టం చేయాలన్న ఆదివాసుల డిమాండ్ నెరవేర్చిన తరువాతనే టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలనీ అప్పల నరస డిమాండ్ చేశారు.ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్. ధర్మన్న పడాల్ మాట్లాడుతూ 50 శాతం క్యాప్ పాలసీ ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడో దాటిపోయాయని, రాష్ట్రంలో ప్రస్తుత రిజర్వేషన్లు 59.5 శాతంకు జనాభా ఆధారిత కోటా విషయానికి వస్తే, షెడ్యూల్ ప్రాంతంలో జనాభా ఆధారిత రిజర్వేషన్లకు తావులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ రాధాకృష్ణ,భాను సిహెచ్ రావు, డిఎల్ వో జిల్లా అధ్యక్షులు కే. కొత్తయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ నాయకులు చిన్నారావ్,మహిళా సంఘం నాయకురాలు హైమావతి, స్వరూప డీఎస్సీ అభ్యర్థులు ఎం. భవాని వి.చిన్న తల్లి,కృష్ణం పడాల్, శంకర్,రాజం నాయుడు,ప్రవీణ్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికులపై కక్ష సాధింపు తగదు

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయపడాల్ హెచ్చరిక

**చింతపల్లి జూలై 21 ప్రభాతవార్త**



కక్ష సాధింపుల్లో మధ్యాహ్న భోజన కార్మికులను తొలగిస్తే చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్న భోజనం కార్మికులచే చింతపల్లి తాసిల్దార్ కు,స్థానిక ఎంఈఓ కు మధ్యాహ్నం భోజనం కార్మికులు వినతి పత్రాలు ఇచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులు స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లు మధ్యాహ్న భోజన నిర్వాహకులపై వ్యక్తిగత కక్షలతో రాజకీయ వేధింపులతో తీర్మానాలు చేసి తొలగిస్తామని చేస్తున్న వంట పనికి ఆటంకం కలిగిస్తూ ప్రతిరోజు కావాలని కొంతమంది వేధిస్తున్నారని చిన్నయ్య పడాల్ ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా అతి తక్కువ జీతాలు తీసుకొని జీతాలు పెరుగుదల కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాల నిర్వహిస్తున్నారని సరి చెప్పవలసిన విద్యాశాఖ అధికారులు నోరు మెతపడం లేదని మండిపడ్డారు. చాలామంది మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇంట్లో ఉన్న లేకపోయినా అప్పులు చేసి పిల్లలకు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారని అయినా కొంతమంది గ్రామ స్థాయిలో పిల్లలు ఉంటేనే వంట చేయాలనే నిబంధన లేనప్పటికీ తెరమీద ఈ అంశాన్ని తీసుకొచ్చి తొలగించాలని ఉపాధ్యాయుల మీద ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లకు మధ్యాహ్నం భోజనం కార్మికురాలు ఏం చేయాలో చెప్పాలని తీర్మానం చేసినంత మాత్రాన తొలగిస్తామంటే సహించేది లేదని అన్నారు. సాలిచాలని జీతాలతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులపై కక్ష సాధింపు చర్యలు విడనాడాలని. చింతపల్లి మండలంలో గతంలో చిన్న గడ్డ స్కూళ్లలో ఇలాగే జరిగిందని. ఇప్పుడు చింతపల్లి మండలంలో రింతాడ స్కూల్లో జరుగుతుందని మండల స్థాయి విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే జిల్లావ్యాప్తంగా వంటలు బంద్ చేసి చలో కలెక్టరేట్ మధ్యాహ్న భోజన కార్మికుల నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిరంజీవి. మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం జిల్లా అధ్యక్షులుపసుపులేటి లక్ష్మి,మండల అధ్యక్షులుపద్మ, జ్యోతి,సింహాచలం, వెంకటరావు, మరియు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

- బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠంశాంతకుమారి

**పాడేరు, జూలై 21, ప్రభాతవార్త**



అరకు పార్లమెంట్ పరిధిలోనీ పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గం లో నూతన జిల్లా బాధ్యతలు తీసుకున్న బీజేపీ కార్యకర్తలు, నాయకులు బీజేపీ బలోపేతానికి కృషి చెయ్యాలని బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులతో కలిసి నూతన బాధ్యతలను ఆమె ప్రకటించారు, మూడు నియోజకవర్గాల నుంచి అన్ని సామాజిక వర్గాల ను న్యాయం చేస్తూ నూతన జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు ఈ రోజు ప్రకటించడం జరిగింది అన్నారు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గా నందోలి ఉమా మహేష్ (పాడేరు ) బిమిడి డోంబునాయుడు (అరకు ) ఈరోజు స్వప్న కుమారి (రంపచోడవరం ), ఉపాధ్యక్షులు గా తాంగుల సత్యవతి (అరకు ) జన్ని చిన్నతల్లి (అరకు ) కుడుముల వెంకటరమణ (పాడేరు ) శెట్టి రాజు బాబు (అరకు ) వంతల రామ్ చందర్ (అరకు ) ఈక బుల్లి కొండలు దొర (రంపచోడవరం ), రిమాలి రాజేశ్వరి (పాడేరు ), జిల్లా కార్యదర్శులు గా మోదుగు పెరమయ్య (రంపచోడవరం ), బొర్ర కామేశ్వరి (రంపచోడవరం )స్వాభి రామ్ చందర్ (అరకు ) వంతల గాసన్న (అరకు ) సాగెని సింహ చలం ( పాడేరు )మచ్చల మంగ తల్లి (పాడేరు ) కంద్రాల లక్ష్మి గురు ప్రసాద్ (రంపచోడవరం ) లోత భారతి (రంపచోడవరం ), కోశాధికారి గా కొర్ర ఆనంద రావు (అరకు ), ఐటీ ఇంచార్జి గా పండా ఈశ్వర్ రావు (పాడేరు ), బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ పాంగి మత్స్య కొండ బాబు (అరకు ) తదితరులు నియమితులైనట్లు శాంతకుమారి తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యులు కూడా కృష్ణరావు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శులు సలా రామకృష్ణ,కె. రాఘవేంద్ర రావు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, ఏటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- పిసాచట్టం అమలు కమిటీ పాడేరు డివిజన్ ప్రతినిధి దొండా ప్రసాద్

**కొయ్యూరు జూలై 21 ప్రభాతవార్త**



ఏజెన్సీలో గ్రామాభివృద్ధికి ఉపకరించే పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పీసా చట్ట అమలు కమిటీ పాడేరు డివిజన్ ప్రతినిధి దొండా ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌కు ప్రత్యేకంగా వినతి అందించినట్లు ఆయన వివరించారు. గ్రామసభల నిర్వహణ ద్వారా గ్రామాలలో సమస్యలను తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ గ్రామసభల నిర్వహణకు గాను గతంలో మాదిరిగా నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. గ్రామాల పటిష్ట అభివృద్ధికి రక్షణకు పిసా కమిటీ కవచంలా ఉంటుందని, ఈ చట్ట బలోపేతం ఎంతైనా అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు.

## కేరళ మాజీ సిఎం వి.ఎస్.అచ్యుతా నందన్ మృతికి సంతాపం

**పాడేరు, జూలై 21, ప్రభాతవార్త**

కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఐ(యం) పూర్వ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతానందన్ (101) అనారోగ్యంతో తిరువనంతపురం ఆసుపత్రిలో మరణించడంపట్ల తీవ్ర సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని సిపిఐ(యం) జిల్లా కమిటీ కార్యదర్శి పీ.అప్పలనర్స సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేయాలని పార్టీ కమిటీలకు తెలియజేసారు. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడిగా అనేక పోరాటాల్లో కీలకమైన వ్యక్తిగా వ్యవహరించారు. 17 సంవత్సరాలకేకమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరారు. కామ్రేడ్ కృష్ణ పిళ్లై నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాల్లోపాల్గొన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికుల పోరాటాలకు ప్రత్యక్ష నాయకత్వం వహించారు. కేరళలో కమ్యూనిస్టు పార్టీనిఅభివృద్ధి చేయడంలో కీలకమైన పాత్ర నిర్వహించారన్నారు. కేరళ అసెంబ్లీకి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు ప్రతిపక్షనేతగానూ, 2006 నుండి 2011వరకు ముఖ్యమంత్రిగానూ సేవలందించారు. ముఖ్యమంత్రిగా ఆయన పాలనలో ప్రజలకు సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన అఖిలభారత మహాసభల్లో పాల్గొన్నారు. వివిధ సందర్భాల్లో ప్రజాసంఘాల కార్యక్రమాలు,బహిరంగ సభల్లో పాల్గొన్నారు.8 దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమంలో వి.ఎస్. అచ్యుతానందన్ కేరళ ఉద్యమానికి కీలకమైన మనిషిగా ప్రత్యక్షంగాపాల్గొన్న నాయకుడిగా ఉన్నారు. ఆయన మృతి పార్టీ ఉద్యమానికి, ప్రజలకు తీరని నష్టం అని అప్పలనర్స అన్నారు.

## తహసీల్దారు వెంకట్ అప్పారావుకి విఆర్ఏలు శుభాకాంక్షలు

**అరకులోయ, జూలై 21, ప్రభాతవార్త**

అరకులోయ మండలం నూతన తహసిల్దార్ వెంకట్ అప్పారావుకి సోమవారం స్థానిక వీఆర్ఏల అసోసియేషన్ అధ్యక్షులు నరాజీ అప్పారావు ఆధ్వర్యంలో విఆర్ఏలు మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నత పై అరకులోయ తహసీల్దార్‌గా ఐ వెంకట్ అప్పారావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు వీఆర్ఏలు తహసిల్దార్‌ను కలుసుకొని పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియపరిచారు. అలాగే వీఆర్ఏ ల సమస్యలు ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా విఆర్ఏలు కోరారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు: సర్పంచ్‌లు

**డుంబ్రిగుడరూరల్, జూలై 21, ప్రభాతవార్త**



సోవ్వా,కొల్లాపూటు పంచాయితీలో సచివాలయంలో సోమవారం నూతనంగా వచ్చిన సచివాలయం సిబ్బందితో స్థానిక సర్పంచ్‌లు పి. సొయిత, రామ్మూర్తి, ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ సచివాలయంలో సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావాలని, ప్రజా ప్రతినిధులతో గ్రామ వార్డు సభ్యులతో ఫెసా కమిటీ సభ్యులతో గ్రామ పెద్దలతో పరిచయం చేసుకోవాలన్నారు. సచి వాలయనికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ ప్రభుత్వం నుండి వచ్చే సేవలు అలసత్వం చెయ్యకుండ సకాలంలో అందించాలని సూచించారు. 23వ తేదీన జరిగే పీ.4 గ్రామసభను ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లు యల సుధ, గురుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## జిఓ నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుంది

- రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, జూలై 21, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు మేలు జరుగుతుందని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేసారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో జీవో నెం.3పై రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు.కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు మేలు జరుగుతుందని గతంలో జీవో నెం. 275 ను అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమని ప్రత్యేకంగా గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం జిఓ నెంబర్.3 తీసుకొచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టీడీపి ప్రభుత్వానిదని వైసీపీ ప్రభుత్వం జీవో నెం.3 పై కనీసం సుప్రీం కోర్ట్ కి వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని గిరిజనుల మనోభావాలను గౌరవిస్తూ ఎన్నడూ లేని విధంగా జీవో నెం.3పై కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం జీవో నెం.3 పై వర్క్ షాప్ పెట్టి గిరిజనుల మనో భావాలను గౌరవించ్చిందని రద్దు అయినా జిఓ నెం.3పై కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్ మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,టీడీపీ నాయకులు బుక్క జగదీశ్, కిల్లో లైకోన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐ సి డి ఎస్ కార్యాలయంలో ఆందోళన

**డుంబ్రిగుడరూరల్, జులై 21, ప్రభాతవార్త**



అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే టెక్ హోమ్ రేషన్ నిబంధన, ఎఫ్ ఆర్ సి విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల కేంద్రంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు, లబ్ధిదారులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం మారుమూల గ్రామంలో సెల్ సిగ్నల్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి ప్రాంతాల్లో అమలు చేయడం ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం అనంతరం సిడిపిఒకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు కె కొండమ్మ, పవిత్ర, సత్యవతి, రాధ, నీలమ్మ, సీతమ్మ, అంగన్వాడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అడవుల వ్యాప్తికి ఉపకరించే సమస్త జీవరాశిని కాపాడండి

- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం

**చింతపల్లి జూలై 21 ప్రభాతవార్త**



అడవుల వ్యాప్తికి ఉపకరించే సమస్త జీవరాశిని కాపాడండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. సోమవారం మధ్యాహ్నం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం తాజంగి గ్రామానికి చేరువులో ఉన్న పలు వృక్షాల మీద మరలా జీవనం ఏర్పాటు చేసుకున్న గబ్బిలాలను, ఇతర పక్షులను గ్రీన్ క్లైమేట్ టీం నేతృత్వంలో పలు ఎన్జీవోల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రాంతాల నుంచి చెల్లాచెదరైన పక్షులు అక్కడక్కడ పూలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నాయని అన్నారు. వాటి జీవనం దెబ్బ తినడం కన్నా అవసరమైన పెద్ద పెద్ద చెట్లను కాపాడాలని కోరారు. సిఫా ట్రస్ట్ సీఈవో డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ సమస్త జీవరాశిని కాపాడవలసిన బాధ్యత మానవాళిదే అన్నారు. అందుకే తమ సంస్థ మన్యంలో రహదారుల వెంబడి, కొండల మీద విత్తనబంతులు జల్లి అడవి వ్యాప్తికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే అడవుల వ్యాప్తికి సహకరించే గబ్బిలాలు ఇతర జీవులను కాపాడాలని కోరుతున్నామన్నారు. ఊరి బయట చెట్ల మీద జీవిస్తున్న ఈ జీవుల వల్ల అడవులు విస్తరిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, శ్రీనివాస్, రాజు, రాకేష్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## గొబ్బిలమడుగు గ్రామంలో సంచార చికిత్స శిబిరం

**రాజవొమ్మంగి, జూలై 21, ప్రభాతవార్త**



గడుఓకుర్తి పంచాయితీ గొబ్బిలమడుగు గ్రామంలో సోమవారం సోమవారం సంచార చికిత్స శిభిరాన్ని నిర్వహించారు. లాగరాయి పి. హెచ్. సి వై ద్యాధికారిణి డా. పావని 45 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డా. పావని అవగాహన కల్పించారు. గ్రామంలో గల పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, విద్యార్థులకు డా. పావని వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు.ఈకార్యక్రమంలో డా. పావని, యం. ఎల్. హెచ్. పి. సుష్మ, ఏ. ఎన్. యం కృష్ణవేణి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, అంగన్వాడీ వర్కర్ రత్నం, ఆశ వర్కర్లు సుభద్ర, వెంకటలక్ష్మి, రాఘవ, దేవి పాల్గొని సేవలను అందించారు.



## బెల్లంఊట ధ్వంసం

కురుపాం,జూలై 21, ప్రభాతవార్త: ఆంధ్ర, ఒడిస్సా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు మెరుపు దాడి నిర్వహించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మన్యం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి బి. శ్రీనాద్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ సూపరెండేంట్ ఎ. సంతోష్ ఆధ్వర్యంలో ఆంధ్ర సరిహద్దు ఒడిస్సా రాష్టానికి చెందిన సందుబడి గ్రామంలో సారా వంటకాల ప్రాంతాలల్లో దాడి నిర్వహించమన్నారు.ఈ దాడిలో 5,600 లీటర్ల సారా తయారీకి అవసరమైన పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు అలాగే 30 డ్రమ్‌లలో ఉన్న 780లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో పార్వతీపురం, విజయనగరం, సాలూరు,ఇ ఎస్ ఐ లు,ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, గజపతినగరం, బొబ్బిలి ఎక్సైజ్ సిబ్బంది, కురుపాం ఎక్సైజ్ ఎస్ ఐ జె. రాజశేఖర్, సిబ్బంది పాల్గున్నారు.



## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

కురుపాం, జూలై 21, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ప్రభుత్వ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో కురుపాం మండలం, కురుపాం గ్రామానికి చెందిన నందిస శ్రీదేవి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నందిస శ్రీదేవికి 53,836 రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. ఈ చెక్కును ఆమె అందజేశారు. కార్యక్రమంలో కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్,సోషల్ మీడియా కన్వీనర్ సుకేష్ చంద్ర పండా,నాయకులు ప్రసాదరావు, మౌళి, తదితరులు పాల్గొన్నారు.

## నేను విన్నాను... నేను ఉన్నాను..: కుమ్మరి కాలనీవాసులకు 'వలిరెడ్డి' భరోసా

చీపురుపల్లి,జూలై 21, ప్రభాతవార్త:ప్రజల కష్టాలకు నేను అండగా నేను ఉన్నాను నేను విన్నాను అనే నినాదంతో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జడ్పిటిసి ప్రతినిధి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు సోమవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని కుమ్మరి కాలనీలో



ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు.కొత్త కుమ్మరి కాలనీలో అనారోగ్యంతో హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న కాలనీ వాసి నిర్మలని, పార్టీ కార్యకర్త రమణ ఇంటిలో ఇటీవల మృతి చెందిన శిశువు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, అలిగి శ్రీను, గవిడి సురేష్, కుర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, వెంకీ, కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలకు పరిష్కరించండి సారూ: అధికారులకు వినతి

చీపురుపల్లి,జూలై 21, ప్రభాతవార్త: చీపురుపల్లి మండలం గొల్లలములగం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గడే సన్యాసప్పలనాయుడు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు సోమవారం నాడు



వినతి పత్రం అందజేశారు. గొల్లలములగాం గ్రామంలో పంతులు గారి తోట దగ్గర ఉన్న డి.పి. కరెంట్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. డిపి కరెంటు సమస్య కారణంగా రైతులు సాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా వినతిలో వివరించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు కూడా వినతి పత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో గొల్లలములగాం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంట్యాడ సత్యనారాయణ, గడే సత్యనారాయణ, కలిశెట్టి రాము నాయుడు,పిసిని నారాయణరావు,లెంక సూర్యారావు,గొర్లె బోగియ్య, గంట్యాడ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదం వితరణ



చీపురుపల్లి, జూలై 21, ప్రభాతవార్త: చీపురుపల్లి పట్టణానికి చెందిన సూరు నిర్మల తన కుమారుడైన సూరు దిలీప్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నాడు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 30 మంది రోగుల సహాయకులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా పతివాడ రాజేష్



నెల్లిమర్ల,జూలై 21, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ విజయనగరం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా పూసపాటిరేగ మండలం రెల్లివలస గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు పతివాడ రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. రాజేష్ బిజెపి పార్టీలో గత పది సంవత్సరాల నుంచి కొనసాగుతూ పార్టీ పటిష్టానికి విశేష కృషి చేస్తున్నారు. పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జిగా, విజయనగరం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా గతంలో పనిచేసి రాష్ట్రస్థాయి నాయకులనుంచి ప్రశంసలు అందుకున్నారు. కూటమి పార్టీల మధ్య నెలకొన్న పొత్తు ధర్మాలకు కట్టుబడి పని చేస్తానని రాజేష్ అన్నారు. జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా పదవి రావడం పట్ల పార్టీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## 'కంటి పరీక్షలు తప్పనిసరి'

గుర్ల, జూలై 21, ప్రభాతవార్త: ప్రతిఒక్కరూ సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు పోలుపల్లి కనక రాజు సూచించారు. సోమవారం చింతలపేట గ్రామంలో ఆయన గాయత్రి సూపర్ స్పెషాలిటీ యొక్క సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సుమారు 200మంది రోగులు



కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అవసరమైన రోగులకు ఉచింగా మందులు పంపిణీచేశారు. మండల ప్రధాన కార్యదర్శి ఆకులు మహేష్, జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్, వెంపటాపు చంద్రశేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నివర్గాలను వంచించిన 'కూటమి' ప్రభుత్వం: చిన అప్పలనాయుడు విమర్శ

బొబ్బిలి, జూలై 21, ప్రభాతవార్త: పాత బొబ్బిలిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి పాల్గొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు



ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. సోమవారం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల పాత బొబ్బిలిలో వైసీపీ శ్రేణులతో కలిసి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయనగరం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,2వ వార్డు కౌన్సిలర్ కోట పెద రాములు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, వైసీపీ సీనియర్ ఇంటి గోపాలరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలన్నీ పరిష్కారం కావాలి: డీసీఎంఎస్ చైర్మన్

శృంగవరపుకోట, జూలై 21, ప్రభాతవార్త: ఏఒక్క సమస్య ఉన్నా పరిష్కారం కావల్సిందేనని డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎస్.కోట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సాయిబాబా ఆలయం వరకు విశాఖఅరుకు ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరును డీసీఎంఎస్ చైర్మన్



తోపాటు డీపీఓ పరిశీలించారు. ఈసందర్భంగా గొంపక్రిష్ణ మాట్లాడుతూ ఎప్పటి నుంచో సమస్య ఉందని రోడ్డు పక్కన కాలువలుపై ఆక్రమణలు పెరిగిపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు. అధికారులు స్పందించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనువాసరావు, ఎంపీడీవో సతీష్, ఈఓ, ఆర్అండ్ బీ అధికారులు పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## గ్రామకమిటీలతో పార్టీని బలోపేతం చేయాలి: అప్పల నరసయ్య

దత్తిరాజేరు, జూలై 21, ప్రభాతవార్త: గ్రామ కమిటీల ద్వారా వైయస్సార్ పార్టీని బలోపేతం చేయాలని గజపతినగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు.



చిన్న పంచాయతీకి పదిమంది పెద్ద పంచాయతీకి 20 మంది చొప్పున గ్రామలో కమిటీలను నియమించి సూపర్ సిక్స్ పథకాలు పేరుతో చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలోని కోమటిపల్లి కృష్ణాజీ లేఔట్‌లో పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున అధ్యక్షతన జరిగిన వైసిపి మండల స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభమై 14 నెలలు కావస్తున్న ఇంతవరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేకపోయారన్నారు. చంద్రబాబు మాయమాటలు భ్రమలో పడి వైసీపీని ఓడించారని. ఇప్పుడు ప్రజలంతా చేసిన తప్పు తెలుసుకొని వైసీపీకి మొగ్గు చూపుతున్నారన్నారు. ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి సభ్యులు రౌతు రాజేశ్వరి వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయడు మిత్తి రెడ్డి రమేష్ నాయుడు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్ర అప్పలనాయుడు మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు 'స్త్రీనిధి' రుణాలు

- -125 రకాల జీవనోపాదులకు 11 వడ్డీకే స్త్రీనిధి రుణాలు
- -స్త్రీనిధి రుణాలతో చిరు వ్యాపారాలకు ప్రోత్సాహం
- -లక్ష్యసాధనకు ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి ప్రత్యేక దృష్టి
- -డ్వాక్రా మహిళలు పారిశ్రామిక వేత్తలు కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయం





గరుగుబిల్లి,జూలై 21, ప్రభాతవార్త: స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర పేదరిక నిర్మూ లన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో స్త్రీనిధి ద్వారా 125 రకాల చిరు వ్యాపారాల నిమిత్తం స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11శాతం వడ్డీకే రుణాలను అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా ఉన్నతాధికారుల సూచనలు సలహాలు మేరకు వెలుగు ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో స్త్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నారు. గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీనిధి ద్వారా 11 వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నారు. స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వెలుగు అధికారులు ప్రోత్స హిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలకు సంబం ధించి తిరిగి బ్యాంకుకు చెల్లించే సమయంలో ఆన్ లైన్ లో పే టి ఎం ద్వారా (ఆర్థిక సేవల సంస్థ) చెల్లింపులు చేసే విధానమును తీసుకురావడం జరిగింది. ఈ నేపథ్యంలో స్త్రీ నిధి ద్వారా రుణాలు తీసుకున్న సంఘ సభ్యులు ఆన్‌లైన్‌లో చెల్లింపుల విధానంలో భాగముగా గ్రామ పంచాయతీ పరిధిలోని వివోఏలకు పేటీఎం యంత్రాలను అందజేశారు. పేటీఎం యంత్రం ద్వారా ఆన్‌లైన్‌లో రుణ వాయిదాలను చెల్లింపులు చేసేలా వెసులుబాటు కల్పించారు. వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న పలు పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించేలా వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, మరియదాసుతో పాటు వెలుగు సిబ్బంది కొప్పర రమేష్, ఉడ మల శాంతి కుమారి (శాంతి)లు తగు చర్యలు చేపడు తున్నారని తెలిపారు. ఈ లక్ష్యాలను అధిగమించేందుకు గ్రామ పంచాయ తీల పరిధిలో వెలుగు ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, అల్లు ఉషారాణి, ఒలేటి పావని, గొట్టాపు సుజాత, బంటు రాజేశ్వరి, పెనుగంటి తులసి, మండల కళ్యాణి, చదురు వరలక్ష్మి, బోను విజయలక్ష్మి, బేత సరస్వతి, బడే సుధా రాణి, గంట యశోద, నెల్లి లీలా కుమారి, వెలగాడ శ్రీదేవి, చింతా ఉషారాణి, డొల్లు మానస, అల్లు యశోద, బలగ మంగమ్మ, గుల్ల రాజేశ్వరి తదితర గ్రామాల వివోఏలు స్త్రీనిధి రుణాలు కావలసిన మహిళా సంఘాల సభ్యుల వివరాలను వెలుగు సిబ్బంది దృష్టికి తీసుకు వచ్చి త్వరిత గతిన రుణాలు మంజూరయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నారని ఎపిఎం అప్పల నాయుడు వెల్లడించారు. అదే విధం గా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించేలా ఇటు వెలుగు సిబ్బంది అటు గ్రామ పంచాయతీ వివోఏలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎపిఎం అప్పల నాయుడు తెలిపారు.

## నేను విన్నాను... నేను ఉన్నాను..: కుమ్మరి కాలనీవాసులకు 'వలిరెడ్డి' భరోసా



చీపురుపల్లి,జూలై 21, ప్రభాతవార్త:ప్రజల కష్టాలకు నేను అండగా నేను ఉన్నాను నేను విన్నాను అనే నినాదంతో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి జడ్పిటిసి ప్రతినిధి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు సోమవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని కుమ్మరి కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించారు. కొత్త కుమ్మరి కాలనీలో అనారోగ్యంతో హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న కాలనీ వాసి నిర్మలని, పార్టీ కార్యకర్త రమణ ఇంటిలో ఇటీవల మృతి చెందిన శిశువు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, అలిగి శ్రీను, గవిడి సురేష్, కుర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, వెంకీ, కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల ను పరిష్కరించండి సారూ: అధికారులకు వినతి

చీపురుపల్లి,జూలై 21, ప్రభాతవార్త: చీపురుపల్లి మండలం గొల్లలములగం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గడే సన్యాసప్పలనాయుడు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. గొల్లలములగాం గ్రామంలో పంతులు గారి తోట దగ్గర ఉన్న డి.పి. కరెంట్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. డిపి కరెంటు సమస్య కారణంగా రైతులు సాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా వినతిలో వివరించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు కూడా వినతి పత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో గొల్లలములగాం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంట్యాడ సత్యనారాయణ, గడే సత్యనారాయణ, కలిశెట్టి రాము నాయుడు,పిసిని నారాయణరావు,లెంక సూర్యారావు,గొర్లె బోగియ్య, గంట్యాడ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## అన్నప్రసాదం వితరణ



చీపురుపల్లి, జూలై 21, ప్రభాతవార్త: చీపురుపల్లి పట్టణానికి చెందిన సూరు నిర్మల తన కుమారుడైన సూరు దిలీప్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నాడు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 30 మంది రోగుల సహాయకులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## 'కంటి పరీక్షలు తప్పనిసరి'



గుర్ల, జూలై 21, ప్రభాతవార్త: ప్రతిఒక్కరూ సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు పోలుపల్లి కనకరాజు సూచించారు. సోమవారం చింతలపేట గ్రామంలో ఆయన గాయత్రి సూపర్ స్పెషాలిటీ యొక్క సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సుమారు 200మంది రోగులు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన రోగులకు ఉచింగా మందులు పంపిణీచేశారు. మండల ప్రధాన కార్యదర్శి ఆకులు మహేష్, జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు వెంపటాపు చంద్రశేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రజాసంక్షేమమే 'కూటమి' ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే జగదీశ్వరి

కొమరాడ, జూలై 21, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. సోమవారం కొమరాడ మండలం తొడుము, పులిగుమ్మి గ్రామాల్లో మండల టీడీపీ కన్వీనర్ ఉదయ శేఖర పాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి జగదీశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి



పేదవానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఆర్‌డబ్లుఎస్ డిఈ నాగేశ్వర రావు, వన్నం సర్పంచ్ విజయ లక్ష్మి, టీడీపీ నాయకులు బలరాం, వి.రాఘవేంద్రరావు, బత్తిలి శ్రీను ఎంఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, జనసేన మండల కన్వీనర్ శ్రీకర్, వాన ఉపేంద్ర పాల్గొన్నారు.

## జయరాంకు కమిషనర్‌గా అదనపు బాధ్యతలు



నెల్లిమర్ల, జూలై 21, ప్రభాతవార్త: నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్‌గా ప్రస్తుతం మేనేజర్‌గా పనిచేస్తున్న టి.జయరాంకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర పంచాయతీ కమిషనర్‌గా ఇంతవరకు పనిచేసిన ఏ.తారకనాథ్ ఇటీవల ఏసీబీ వలకు చిక్కిన సంగతి తెలిసిందే. ఆ స్థానంలో మేనేజర్ జయరాంకు బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జయరాం కమిషనర్ బాధ్యతలను తీసుకున్నారు.

## మోసూరులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

పాచిపెంట, జూలై 21, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అభివృద్ధి చెందిందని మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్ అన్నారు. మండలంలో సోమవారం మోసూరు గ్రామంలో ఏడాది కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వివరించారు. మోసూరు గ్రామానికి చెందిన చల్ల కనకబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఏఎంసీ చైర్మన్ ముఖి, టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్, టిడిపి ఉపాధ్యక్షులు కొత్తల పోలు నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు మతల బలరాము మండల టిడిపి సీనియర్ నాయకులు చల్ల కనకబాబు, పి.నరసింగరావు, పాచిపెంట ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు కేసలి టిడిపి అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కార్యదర్శి పంటల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదంకలాం ప్రధాన కాలువకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే విజయచంద్ర

బలిజిపేట, జూలై 21, ప్రభాతవార్త: బలిజిపేట, వంగర మండలాలకు ప్రధాన సాగునీటి వనరుగా కొనసాగుతున్న పెదంకలాం ప్రధాన కాలువ నీటిని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద కొబ్బరికాయ కొట్టి, తలుపులు ఎత్తి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర



మాట్లాడుతూ కాలువ పరిధిలోని 8,270 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీరు విడుదల చేశామన్నారు. అనంతరం సువర్ణముఖీ నదిపై పడవ నడుపుతూ జీవిస్తున్న కార్మికులతో మాట్లాడి కొత్త బోటు ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మండలంలోని పణుకువలస గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే విజయచంద్ర అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని లింక్ రోడ్లు, తాగునీటి సమస్య, పక్కా గృహాలు లేక ఇబ్బందులు పడుతున్న అంశం పై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కారం కోసం రేపట్నుంచి ముందుకు వెళ్తానని అక్కడ రామ మందిరం వద్ద ప్రజలతో ఏర్పాటు చేసిన సుపరిపాలన సభలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బలిజిపేట ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయమును సుమారు 23.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే బోనాలు విజయ్ చంద్ర ప్రారంభించారు. వెలుగు సంఘాల కార్యాలయంలో డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు ఘనంగా సత్కారం చేశారు. ఆగస్టు నెల 15వ తేదీ నుంచి మహిళకు ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు చివరగా బలిజిపేట మండలం గొల్లవీధిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ గడపగడపకు వెళ్లి ఒక సంవత్సరంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పెదంకలాం ప్రాజెక్ట్ చైర్మన్ గౌరు నాయుడు మండల తెదేపా అధ్యక్షులు వేణుగోపాలనాయుడు, అరకు పార్లమెంట్ బీ సీ సెల్ అధ్యక్షులు రామ్మోహనరావు, కొప్పల వెలమ రాష్ట్ర డైరెక్టర్ టిడిపినాయకులు వెంకటనాయుడు, టిడిపి నాయకులు సింహాచలంనాయుడు, సూర్యనారాయణ, మండల పెదపాపినాయుడు, శంకరరావు, మురళి,బాబ్జి, రాంబాబు జలవనరుల శాఖ ఈఈ ప్రదీప్, డీఈ నారాయణరావు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చేయాలి'

కురుపాం, జూలై 21, ప్రభాతవార్త: అంగన్వాడి కార్యకర్తలకు హెల్పర్స్‌కు మినీ అంగన్వాడీ కార్యకర్తలకు ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని ఏపీ అంగన్వాడి హెల్పర్ యూనియన్ నాయకులు పి.సరోజ కోరారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడి కార్యకర్తలకు హెల్పర్స్‌కు ఫేస్ యాప్ పెట్టడం వల్ల ఎన్నో ఇబ్బందులకు లోనవుతున్నామని వారన్నారు. అంగన్వాడి జిల్లా నాయకులు, కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని వినతి

సాలూరు, జూలై 21, ప్రభాతవార్త: అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు, మినీ అంగన్వాడి వర్కర్లకు బాలింతలు అలాగే పిల్లలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని సాలూరు ఐసిపిఎస్ పరిధిలో



ఉన్న అంగన్వాడీ నాయకులు సోమవారం అంగన్వాడి ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద గర్భిణీలు, బాలింతలు అలాగే చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఆరోగ్యం ఇంకా విద్య అందించ డమే ఐసిడిఎస్ లక్ష్యమన్నారు. యాప్‌లో ఓటిపి ద్వారా ఈకేవైసీ చేసి ఫొటో క్యాప్చర్ చేస్తేనే లబ్ధిదారులకు సరుకులు అందించాలని నిబంధనను తొలగించాలని కోరారు. శశికళ, జానకి, కుమారి,పుష్ప,భారతి,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

కురుపాం, జూలై 21, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ప్రభుత్వ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో కురుపాం మండలం, కురుపాం గ్రామానికి చెందిన నందిస శ్రీదేవి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నందిస శ్రీదేవికి 53,836 రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. ఈ చెక్కును ఆమె అందజేశారు. కార్యక్రమంలో కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్,సోషల్ మీడియా కన్వీనర్ సుకేష్ చంద్ర పండా,నాయకులు ప్రసాదరావు, మౌళి, తదితరులు పాల్గొన్నారు.



## మోడీ పాలనలో దేశం అభివృద్ధి దిశగా పయనం'

బొబ్బిలి, జూలై 21, ప్రభాతవార్త: మోదీ పాలనతో భారత దేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు పెంట స్వామి నాయుడు బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్చి మరిచర్ల రామారావు నాయుడు అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల ప్రజలను సర్వతోముఖాభివృద్ధిగా పాలిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా మోడీ టీం పాలన సాగిస్తుందని అన్నారు. నీలిమ చౌదరి, చెలికాన్ కేశవ, అనిల్, వంగపాడు శ్రీరాములు, కాశీ విశ్వనాథ్, బొబ్బిలి మండల బిజెపి అధ్యక్షుడు ఈశ్వరరావు ఆర్ బి పి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సోంపురంను సందర్శించిన కేంద్ర బృందం



వేపాడ, జూలై 21, ప్రభాతవార్త: మండలంలోని సోంపురం గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేను సోమవారం కేంద్ర బృందం పరిశీలించింది. ఈ గ్రామంలోని మరుగుదొడ్లు, కాలువలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రం, వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ విజయ్ కుమార్, ఇఓపిఆర్‌డి రవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ దేవి పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

22-7P□g7exHMNWJQE.qxd:22-7P□g7exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# రేవంత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు సంయమనంతో ఉండాలి



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ క్షమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపి మల్లు రవి

## నేనే రాబోయే పదేళ్లు సిఎంనని రేవంత్ ఎందుకన్నారో రాజగోపాల్‌రెడ్డికి తెలియదు

### క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి సూచనలు

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** 'నేనే రాబోయే పదేళ్ల ముఖ్య మంత్రిగా ఉంటానని రేవంత్‌రెడ్డి ఏ సందర్భంలో అన్నాడో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డికి తెలియదని' కాంగ్రెస్ క్షమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపి మల్లు రవి అన్నారు. సోమవారం విలేకరు లతో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, దానిని కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని సూచించారు. పదేళ్ల సిఎంగా ఉంటాననే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు సంయమనంతో ఉండాలని కోరారు. సిఎం రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధిష్టానం చూసుకుంటుందని అన్నారు. పార్టీ విషయాలు బహిరంగంగా మాట్లాడొద్దు అని హితవు పలికారు. ముఖ్యమంత్రిగా మరో పదేళ్ల తానే ఉంటానని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాజకీయ దుమారం రేపింది. ముఖ్యమంత్రి పదవి ఆశించే అనేక మంది కాంగ్రెస్ నాయకులకు ఆగ్రహం తెప్పించింది. ప్రతిపక్షంను కాదు స్వపక్ష నేతలను సవాల్ చేసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్రంలోని సీనియర్ నాయకులు వారి అంతరంగికుల వద్ద ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మండిపోతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏలాంటి భేషజాలు లేకుండా బహిరంగానే సామా జిక మాధ్య మాల వేదికగా తీవ్రంగా స్పం దించారు. రేవంత్ ప్రక టన కాంగ్రెస్ విధా నాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో అసమ్మతికి దారితీస్తున్నాయి. ఇప్పటికే కోమటిరెడ్డి వ్యాఖ్యలపై పలువురు నేతలు స్పందించి కౌంటర్ ఇవ్వగా, తాజాగా మల్లు రవి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తూ మాట్లాడినతీరు మరింత అగ్గికి ఆజ్యం పోసేలా తరయారైంది.

## రాజకీయ నాయకులు అసభ్యపదజాలం ఉపయోగించడం తగదు

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** పెద్దల సభలోని సభ్యుల ప్రవర్తన వారి విజ్ఞతకు వదిలేస్తున్నానన్నారు. శాసనమండలి సభ్యులు ఇలా మాట్లాడవచ్చా? ఇలా దాడులు చేయవచ్చా అనేది వారే ఆలోచన చేసుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ అన్నారు. ఎమ్మెల్సీలు కవిత, తీన్మార్ మల్లన్న పరస్పర ఫిర్యాదులపై సోమవారం ఆయన స్పందించారు. సభలో జరిగే వ్యవహారాలపై తక్షణం చర్యలు ఉంటాయని కానీ బయట జరిగే అంశాలపై మన పరిధి మేరకు చర్యలు ఉంటాయన్నారు. ఇలాంటి చర్యలతో వ్యక్తిగతంగా వారి గౌరవంతో పాటు పెద్దల సభ గౌరవం కూడా పోతుంద న్నారు రాజకీయ నాయకులు అసభ్య పదజాలం వీడనాడాలని గుత్తా సుఖేందర్ సూచించారు. మాట్లాడే భాషపై ఎవరైనా కూడా వ్యక్తిగతంగా ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఈ పద్ధతి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాప్రతి నిధులకు మంచిది కాదని మన భవిష్యత్ తరాలకు చెడుమాటలను నేర్పించే పరిస్థితి ఉండకూడదన్నారు. కొంత మంది మాట్లాడే అసభ్య మాటలకు పక్కనున్న కొంతమంది జిందాబాద్‌లు కొట్టవచ్చు కానీ ప్రజలు హర్షించ దన్నారు. ఈ విధానం మార్చుకోవాల్సి న అవసరం అన్నారు. తిడితేనే రాజకీయ నాయకులం అవుతామనే పద్ధతి మార్చుకోవాలన్నారు. రాజకీయాల్లో అనుభవం ఉండి మంత్రులుగా ఎదిగిన వారు కూడా ఇలాంటి అసభ్యపదజాలం వాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతిపక్ష నేతలతోపాటు అధికారపక్షం కూడా హుందాతనంతో వ్యవహరించాలని సూచించారు.

## అల్లోపతి వైద్యం చేస్తున్న నకిలీ డాక్టర్లపై టిఎంసి తనిఖీలు.. కేసులు నమోదు

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** కొంతకాలంగా రాష్ట్రంలో నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులు కొనసాగిస్తోంది. ఎక్కడ అనుమానం వచ్చిన మెడికల్ కౌన్సిల్ అక్కడికి వెళ్లి దాడులను నిర్వహిస్తోంది. అందులో భాగంగా అల్లోపతి వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులపై టిఎంసి సోమవారం దాడులు నిర్వహించింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కె మహేష్‌కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ డి లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు సోమవారం హయత్‌నగర్ మండలం పరిధిలో అనధికారికంగా అల్లోపతి వైద్యం చేస్తున్న నకిలీ డాక్టర్లపై నిర్దిష్ట స్థావరాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనధికారిక వైద్య నియంత్రణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్టు టిఎంసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ గుండగాని శ్రీనివాస్, డాక్టర్ కెయుఎన్ విష్ణు, విజిలెన్స్ అధికారి రాకేష్ తెలిపారు. సూర్యాస్ హాస్పిటల్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ పేరుతో బిఎఎంఎస్ చదివిన డాక్టర్ ఉమాకాంత్ అల్లోపతి వైద్యం చేస్తున్నట్టు గుర్తించారు. శ్రీ విజయ బ్రహ్మేంద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో బ్రహ్మేంద్ర ఆధునిక వైద్య సేవలు నిబంధనలకు వ్యతిరేకంగా చికిత్స అందిస్తున్నారు. హనుమాన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో ఇంటర్మీడియట్ చదివి అర్హతలేని వినోద్ ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నట్టు టిఎంసి బృందం గుర్తించింది. శ్రీసాయి పాలీ క్లినిక్ పేరుతో బిహెచ్‌ఎంఎస్ చదివిన డాక్టర్ కెఎస్ ప్రసాద్ ఆధునిక వైద్యం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడు. బాలాజీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో రాంబాబు వైద్యపరంగా అనధికారికంగా సేవలందిస్తున్నట్టు టిఎంసి వైద్యుల బృందం గుర్తించింది. నకిలీ వైద్యులపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో ఎన్ఎంసి 34,54, టిఎస్ ఎంపిఆర్ 22, బిఎన్ఎస్ 318, 319 చట్టం ప్రకారం కేసు నమోదు చేయనున్నట్టు టిఎంసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీల ద్వారా టిఎంసి ప్రజారోగ్య పరిరక్షణ కోసం కట్టుబడి ఉందని చాటిచెప్పినట్టయిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలపై మరింత చట్టబద్ధ చర్యలు చేపట్టనున్నట్లు టిజిఎంసి స్పష్టం చేసింది.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతికి సిపిఐ నాయకుల సంతాపం

### సానుభూతి తెలిపిన నారాయణ, కూనంనేని

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల సిపిఐ రాష్ట్ర సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అచ్యుతానందన్ బాల్యంలోనే చదువు మానేసి కార్మికుడిగా పని చేస్తూ కార్మిక ఉద్యమ నాయకుడిగా ఎదిగారన్నారు. ట్రావెన్ కోర్ సంస్థానంలో భూముల పోరాటం చేసి జైలుకెళ్ళి రాజకీయ జీవితంలో అడుగుపెట్టారని కూనంనేని అచ్యుతానందన్ సేవలను కొనియాడారు. కమ్యూనిస్టు యోధుడు, ఈతరానికి ఆదర్శవంతులు కేరళ మాజీ ముఖ్య మంత్రి కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం, వారికుటుంబసభ్యులకు నాసానుబూతిని తెలిపారు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ. కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సంతాపం తెలిపారు. కేరళలో నిరుపేద కుటుంబంలో జన్మించి లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు ప్రపంచంలోనే కీలక ఘట్టాలను చూసిన వ్యక్తి అచ్యుతానందన్ అనిని వారు గుర్తు చేసుకున్నారు. అచ్యుతానందన్ మృతి పట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదు

### బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 21:** కులవృత్తులను భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్తీ పేరిట పూర్తిగా గీత వృత్తిని రూపుమాపేయాలని దురాలోచన చేస్తోందని బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గౌడ సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు త్వరలో కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. కుల వృత్తుల బాగోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆయన ఆరోపించారు. మొదట ఔటర్ రింగు రోడ్డు లోపల, ఆ తర్వాత ఔటర్ రింగు రోడ్డు బయట కల్లును నిషేధించాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని అన్నారు.

కల్లు కాంపౌండుపై నిషేధం విధిస్తే లక్షలాది మంది రోడ్ల మీద పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లును బంద్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లిక్కర్ కంపెనీలు, డిస్టిలరీలు అన్నీ ఒకరిద్దరు చేతుల్లోనే నడుస్తున్నాయని ఆయన అన్నారు. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని అన్నారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కల్తీ కల్లును అరికట్టడంలో ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలి

### బిసిలపై మోడీ వివక్ష తగదు: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇద్దరు బిసిలు కొట్టుకుంటే, అగ్రవర్ణకులాలవారికి కట్టబెట్టారని నిజమైన బిసి పక్షపాతి ఎవరో ప్రజలకు ఇప్పుడు తెలుస్తుందని మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్ష పదవినే ఇవ్వకుండా బిసిలపై అంత వివక్ష చూపి స్తున్న ప్రధాని మోడీ బిసి బిల్లును ఆమోదిస్తారా? అని అనుమానం వ్యక్తం చేశారు. షెడ్యూల్ 9 చట్టసవరణ చేసి 50శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్ ఆమోదించాలి. వెనుకబడిన వర్గాలకు చెందిన మోదీ ప్రధానిగా ఉండి బిసి బిల్లుకు ఆమోదిస్తారా లేదా.?బిసి రిజర్వేషన్ లో బిజెపి ఎంపీల సంగతి, ప్రధాని మోదీ సంగతి ఏంటి అని ఈ పార్లమెంట్ సమావేశాల్లో చూస్తాం. బిసి పక్షపాతులు ఎవరు, వ్యతిరేకులు ఎవరు అనేది తేలిపోతుందని ఆయన అన్నారు. బిసి లు ఐక్యంగా ఉండాలి. కాంగ్రెస్ అధిష్ఠానం రిజర్వేషన్ పెంపుకు పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కులగణన జరుగదని కొందరు భావించారు కానీ శాస్త్రీయంగా నిర్వహించామని ఆయన తెలిపారు.

## ప్రమోషన్లకు అడ్డంకిగా ఉన్న అడ్వకసీ ఉత్తర్వులను ఉపసంహరించాలి

### ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదలీలు చేపట్టాలి

### ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల ప్రమోషన్లకి అడ్డంకిగా ఉన్న అడ్వకసీ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్‌సి, ఎస్‌సి ఉపాధ్యాయ సంఘం టిఎస్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే పనిచేస్తున్న రెండు ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘాలు ఐక్యమై ఒకే బలమైన సంఘంగా ఏర్పడాలని భావించి సోమవారం హైదరాబాద్‌లో సమావేశమైన సంఘాలు ఎస్‌సి, ఎస్‌సి ఉపాధ్యాయ సంఘ: తెలంగాణ స్టేట్‌గా ఏర్పడినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులు ఐక్యంగా కలిసి పనిచేసి, సంఘాన్ని బలోపేతం చేస్తూ ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుకోవాలని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ నూతన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెంట అంజయ్య తెలిపారు. రెండు ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘాలు ఐక్యమై, ఏకీకరణ చెంది, ఒకే బలమైన సంఘంగా ఏర్పడి.. మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, భారతరత్న బాబా సాహెచ్ బిఆర్ అంబేద్కర్, సావిత్రి బాయి పూలేల ఆశయ సాధన కొరకు పనిచేయాలని తీర్మానించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అడ్డంగా ఉన్న అడ్వకసీ ప్రభుత్వ ఉత్తర్వును నంబర్ 2ను, మెమో నంబర్ 26559ను రద్దు పర్చాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘాల ఏకీకరణ సమావేశాన్ని సోమవారం హైదరాబాద్‌లోని స్వామాట్ అశోక భవనంలో నిర్వహించి ఏకగ్రీవంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర అక్యక్షులుగా తొంట సత్యనారాయణ (యాదాద్రి భువనగిరి జిల్లా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ గా సూర్యదేవర దానయ్య (రంగారెడ్డిజిల్లా), చాగంటి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెంట అంజయ్య(సిరిసిల్ల జిల్లా), రాష్ట్ర కోశాధికారిగా నాంది సుశీల్ కుమార్(నిజామాబాద్ జిల్లా) రాష్ట్ర ప్రధాన సలహాదారుగా బండారు రవి వర్ధన్, రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా పారునంది రామయ్య, మోతె సాయన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు నూతన రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ తెలిపారు.




జిఒ నంబర్ 49ను వ్యతిరేకిస్తూ ఆదిలాబాద్‌లోని ఉట్నూరులో బంద్‌లో పాల్గొన్న ఆదివాసీ సంఘాల నేతలు

## ఆదిలాబాద్ బంద్ ప్రశాంతం

### జిఒ నంబర్ 49ను రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల డిమాండ్

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో కవ్వాల్ అటవీ సంరక్షణ పేరిట కేంద్రం తీసుకువచ్చిన జిఒ 49ను వ్యతికేకిస్తూ ఆదివాసీ సంఘాల పిలుపు మేరకు సోమవారం జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా ఆర్టీసీ బస్సుల రాక పోకలకు అంతరాయం కలిగింది. బంద్‌లో భాగంగా ఆదివాసీల హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) పలుచోట్ల శాంతియుతంగా ఆందోళనలు చేబట్టింది. బంద్ ప్రభావం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాతో పాటు ఉట్నూరులో ఎక్కువగా కనిపించింది. ఈ రెండు చోట్ల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఆదివాసీలు ఎక్కువగా వుండే ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యకలాపాలకు కూడా అంతరాయం ఏర్పడింది. మంచిర్యాల్, నిర్మల్‌లో బంద్ ప్రభావం పాక్షికంగా కనిపించింది. బంద్ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలుచోట్ల ఆర్టీసీ బస్సులను డిపోల నుంచి బయటకు రాకుండా ఆందోళనకారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బంద్‌కు నాయకత్వం వహించిన ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిఒ నంబర్ 49ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల ఆది వాసీలు తమ జీవనాధారాన్ని కోల్పోతారని వారు తెలిపారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పేరిట తమ జీవితాలను నాశనం చేయవద్దని వారు కేంద్రాన్ని కో రారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తమ విషయంలో అన్యాయంగా ఆలోచిస్తే పోరాటం ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. కాగా బంద్ సందర్భంగా వ్యాపారాలు, విద్యా సంస్థలు, హోటళ్లు స్వచ్ఛందంగా మూతపడ్డాయి.

## జిఒ 49ని నిలుపుదల చేసిన ప్రభుత్వం

### ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 21:** రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!



## 24న ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రెజంటేషన్

### డా. మల్లు రవి

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త :** రేవంత్‌రెడ్డి కులగణన, బిసి రిజర్వేషన్ అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఢిల్లీలో ఇవ్వబోతున్నారని ఎంపి మల్లు రవి తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపిల కన్వీనర్, నాగర్‌కర్నూల్ ఎంపి డా. మల్లు రవి. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నాడు ఢిల్లీలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లి కార్జున ఖర్గేలతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు సమావేశమై రాష్ట్రం లో చేపట్టిన కులగణన,బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అంశాలపై వారికి వివరించి వారి సలహాలను, సూచనలను స్వీకరించ నున్నారని తెలిపారు.అనంతరం సాయంత్రం 5 గంటలకు కులగణన, బిసి రిజర్వేషన్లపై ఇందిరా భవన్ లో దేశంలోని కాంగ్రెస్ ఎంపీలందరికీ సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తారని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై పార్లమెంట్ లో చర్చించాలని కోరనున్నారని తెలిపారు. పార్లమెంట్ లో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరపాలని పట్టుబడితే పదేపదే సభను వాయిదా వేస్తున్నారని చెప్పారు.

## సిఎంగా రేవంత్ కనిష్టంగా పదేళ్లు.. గరిష్ఠంగా ఎన్నేళ్లయినా..!

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి కనిష్టంగా పదేళ్ల ముఖ్యమంత్రి గా ఉంటాడు గరిష్టం గా సిఎంగా గా ఎన్నేళ్లైనా ఆపదవిలో ఉండొచ్చు అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మాదే అని ధీమా వ్యక్తం చేశార.31 జిల్లాపరిషత్ లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. పాపం హరీష్ రావును చూస్తుం టే జాలేస్తుందని తుక్కు తుక్కై ఫామ్ హౌస్ గ్యారేజ్‌లో పడి ఉన్న కారు కు మళ్లీ గాలికొట్టేందుకు ఆయన అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో కారు టైర్లగాలిపోయింది, పార్లమెంట్ ఎన్నికల్లో ఇంజన్ పనికి రాకుండా పోయిందని భాష్యం చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ బోరుకొచ్చింది దాన్ని బాగుచేయలేరు పాత ఇనుప సామాను కు కూడా పనికి రాదని అపహాస్యం చేశారు. హరీష్ రావు మాత్రం ఫామ్ హౌస్ లో మామతో కలిసి కూర్చుని దొంగ సర్వేలు తయారు చేసుకు వచ్చి ప్రచారం చేస్తున్నాడని ఆయన అన్నారు.31 జిల్లా పరిషత్ లకు 16 నుంచి 18 జిల్లా పరిషత్ లు బిఆర్ఎస్ గెలుస్తుందని హరీష్ రావు కాకమ్మ కబుర్లు చెపుతున్నాడని ఆయన అన్నారు. హరీష్ రావు ముందు సిద్ధిపేటజిల్లా పరిషత్ గెలువు అని సవాల్ విసిరారు. నీ దగ్గర జడ్పీటీసీలు గెలిపించుకో చాలు అని ఆయన అన్నారు. హరీష్ రావు కు గత అసెంబ్లీ ఎన్నికల్లో 82 వేల మెజార్టీ వచ్చిందని పార్లమెంటు ఎన్నికలకు వచ్చే సరికి సిద్ధిపేట లో బిఆర్ఎస్ అభ్యర్థి కి 40 వేల ఓట్లు తగ్గాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ సెగ్మెంట్లో అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు 26,252 ఓట్లు తగ్గాయి.,అంటే పార్లమెంటు ఎన్నికల నాటికి మీ గ్రాఫ్ సగానికి సగం పడిపోయిందని అన్నారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పరిస్థితి ఏమిటో మీరే అర్థం చేసుకోండని అన్నారు. చచ్చిన పాము బిఆర్ఎస్ పార్టీ మీరెన్ని లేపనాలు పూసినా ఉపయోగం లేదు.. అది లేవదు అని అన్నారు. తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క జడ్పీ కూడా దక్కే అవకాశం లేదని ఆయన అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని జడ్పీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని చెప్పారు.

## ఖర్గేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిసిసి చీఫ్

### గాంధీభవన్‌లో బర్త్‌డే కేక్ కట్ చేసిన మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ సోమవారం ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పుట్టిన రోజు సందర్భంగా ఢిల్లీకి వెళ్లి నేరుగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలి పారు. అయితే ఈ పర్యటన రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆసక్తిగా మారింది. ఖర్గే జన్మ దిన శుభాకాంక్షలు తెలిపేందుకే టిపిసిసి వెళ్ళినప్పటికి రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల దృష్ట్యా మహేశ్ కుమార్ ఢిల్లీకి రప్పించు కొన్నారని పార్టీ వర్గాలు చర్చించుకొంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల రాబోయే పదేళ్ళు నేనే సిఎంగా ఉంటానని అనడం పార్టీలోని కాంగ్రెస్ నాయకులను ఇబ్బంది పెడుతోన్నది. అదే జిల్లా నుంచి చంద్రబాబు కోవర్టులు ఉన్నారంటూ ఒక ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రోజు రోజుకు పెరిగిపోతున్న క్రమశిక్షణా రాహిత్యం, స్థానిక సంస్థల వంటి అంశాలపై ఎఐసిసి పెద్దలతో మహేష్‌కుమార్‌గౌడ్ చర్చించినట్లు తెలుస్తోంది. తెలం గాణలో త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం, నామినేటెడ్ పదవుల భర్తీ అంశంపై కసరత్తు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో టిపిసిసి అధ్యక్షుడి ఢిల్లీ పర్యటన ఆసక్తిగా మారింది. ఆర్డినెన్సు రూపంలో బిసి రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఆర్డినెన్స్ ను గవర్నర్ వద్దకు పంపగా దానిని గవర్నర్ న్యాయసలహా కోసం పంపించారు. గవర్నర్ వద్ద ఏదైనా ఆటంకం ఏర్పడితే రాజకీయంగా బిసి 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధం అనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి గతంలోనే చెప్పారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల నాటికి నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపట్టాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన శుభా కాంక్షలు తెలిపేందుకు ఢిల్లీ వెళ్ళిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌కు రాష్ట్ర మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్రి అనిల్ కుమారులకు ఢిల్లీ ఎయిర్ పోర్టుల తెలంగాణ పిసిసిఆన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ విభాగం చైర్మన్ కౌశల్ సమీర్, టిపిసిసి ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ పృథ్వీరాజ్ నాయక్‌లు ఘనస్వాగతం పలికారు.



మాజీ రాజ్యసభ సభ్యుడు, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు ఆధ్వర్యం లో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హన్మంతరావు బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి ఆయన నిండునూరేళ్ళు ప్రజసేవలో ఉండాలని శుభాకాంక్షలు తెలుపుతూ ఆశాభావం వ్యక్తంచేశారు. ఢిల్లీలో ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ఖర్గేను కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఎఐసిసి కార్యదర్శి కెసివేణుగోపాల్, తెలంగాణ మంత్రులు వివేక్‌వెంకటస్వామి, ఎంపిలు కలిసి మల్లికార్జునఖర్గేకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

### పేద విద్యార్థులకు ఉన్నతవిద్యను దూరం చేసేలా ఎన్ఇపి

### ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షుడు అరుణ్‌కుమార్

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బిజెపి) రూపొందించిన జాతీయ విద్యావిధానాని(ఎన్ఈపి)కి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాల్సి అవసరం ఉందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మాజీ జాతీయ అధ్యక్షులు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ అరుణ్‌కుమార్ అన్నారు. కొత్తగా రూపొందించిన ఎన్ఈపీ ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కానున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ నగర కమిటీ నిర్వహించిన డైలాగ్ విత్ అరుణ్ కుమార్ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు ఎం మమత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, బి శంకర్, అశోక్ రాష్ట్ర కమిటీ సభ్యులు కార్తీక్, లెనిన్, జె.రమేష్, అవినాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో జాతీయ విద్యావిధానం 2020కు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించి, పోరాడాలని పిలుపునిచ్చారు. జాతీయ విద్యావిధానం పేరుతో దేశంలో విద్య కార్పోరేటీకరణ, కాషాయికరణ, వ్యాపారీకరణ కోసం బిజెపి పూనుకుందని.. పేద విద్యార్థులకు విద్యను మరింత దూరం చేసే కుట్రలో భాగంగానే ఎన్ఈపి-2020ని తీసుకొచ్చిందని విమర్శించారు. దేశంలో జాతీయ విద్యావిధానం పేరుతో ప్రజాస్వామిక హక్కులపై బిజెపి దాడి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను విద్యలో అమలుచేసే చర్యలకు బిజెపి పాల్పడుతుందని అరుణ్ కుమార్ మండిపడ్డారు. విద్యా రుణాలు ఇచ్చిమరీ విదేశాలకు విద్యార్థులను వెళ్ళేలా ప్రొత్సహిస్తూ దేశ విద్యారంగాన్ని కార్పోరేట్, విదేశీ శక్తుల చేతుల్లోకి నెడుతుందన్నారు. విద్యార్థులు నిరంతరం వారి చదువులతో పాటు రాజకీయాలను కూడా అధ్యయనం చేయాలని.. అప్పుడే వ్యవస్థలో ఉన్న అసమానతలుకై పోరాడే తత్వాన్ని అలవర్చుకుంటారని చెప్పారు. విద్యారంగంలో వస్తున్న సమస్యలను పరిష్కారించే దిశగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని పోరాటాలకి రావాలని అరుణ్ పిలుపునిచ్చారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహానంపై దాడి కేసులో నలుగురు అరెస్టు

**హైదరాబాద్ (తార్నాక, కంటోన్మెంట్) జూలై 21 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై ఆదివారం రాత్రి జరిగిన దాడి ఘటనలో పోలీసులు సోమవారం సాయంత్రం నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. రోడ్డుకు అడ్డంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించడంతోనే తాము ఎమ్మెల్యే వాహనం ఆపి అడిగినట్లు అరెస్టు అయిన వారు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌తోపాటు మరో మూడు వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గించారని ఈ విషయంపై తాము ఎమ్మెల్యే వాహనానికి అడ్డుగా వెళ్లి ఏమిటి ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గిస్తారా అని ప్రశ్నించామని చెప్పడం జరిగిందని అరెస్టు అయిన వారు చెప్పారు. తుకారాంగేట్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో శ్రీగణేష్ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తనపై ఉద్దేశ పూర్వకంగానే దాడి జరిపారని, వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

# వందల మందికి కోట్ల రుణాలు ఇప్పిస్తూ !

పేదరికం.. చదువును ఆపించింది. తిండికీ ఇబ్బందిపడే మెట్టినింటికి చేర్చింది ఈ పరిస్థితుల్ని దాటడానికి ఆమె చేసిన ప్రయత్నాలనీ విఫలమయ్యాయి. అలాంటి స్థితి నుంచి రూ. కోట్ల రుణాలు ఇతరులకు ఇప్పించే స్థాయికి చేరారు హరిణి.




మాది సిద్ధిపేట ఏర్పాటు రామచంద్రాపురం అమ్మానాన్నలు రోజువారీ కూలీలు అయినా చదవాలనుకున్నారు. బీసీఫార్మ్ రెండో సంవత్సరంలో రూ.5 వేలు ఫీజు కట్టాలి. మహిళా సంఘంలో రుణం తీసుకొని కరణమన్నారు. ఇంట్లోవాళ్ళు కానీ వాళ్ళు అప్పు ఇవ్వడానికి కరించారు. దాంతో ఉల్లంపల్లి గ్రామానికి చెందిన తిరుపతికి పెళ్లి చేశారు. తను ఆటో నడివారు వెళ్లి అత్తారింట్లో అడుగుపెట్టి 15 రోజులైందంటే: అప్పులవాళ్లు వచ్చారు అధైర్యపడుతూ కూర్చుంటే కష్టం ఏదైనా చేసి, ఈ పరిస్థితిని మార్చుకోవాలని నిర్ణయించుకున్నా పొదుపు సంఘంలో వేరబోతే అప్పుల కుటుంబమని చేర్చుకోలేదు కొన్ని నెలలయ్యాక విఒఎను బతిమిలాడితే అప్పుడు ఆమోదించారు. అక్కడ రూ.50 వేలు రుణం తీసుకుని అవును కొన్నా పాల ప్రాంతం పాలు పోయడంతో నడిచింది. మావారి ఆటోతో ఖర్చులే తప్ప ఆదాయం లేదని దాన్ని అమ్మేశాం. మాకున్న ఏకరన్నర పొలంతోపాటు పక్కనే నీళ్ల వసతి ఉన్న పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాం. ఆవులు సమకూర్చుకున్నా. క్రమం తప్పకుండా వాయిదాలు కడుతూ కుటుంబాన్ని అప్పుల బారినుంచి కాపాడుకున్నా. ప్రస్తుతం ఖర్చులు పోనూ నెలకు రూ.3500 ఆదాయం వస్తోంది. స్వయం సహకార సంఘం సాయంతో అభివృద్ధి చెందడమే కాదు లక్ష మందికిపైగా సభ్యులున్న జిల్లా సమాఖ్యకు అధ్యక్షురాలుగానూ ఎదిగిన అప్పు దొరకని పరిస్థితి నుంచి సంఘాలు చేయూతతో ఇంకొకరి అవసరాలను తీర్చే స్థాయికి చేరడం, వందల మందికి రూ.కోట్ల రుణాలు గర్వకారణంగా ఉన్నాయి. అమ్మానాన్నలు చనిపోయారు. చెల్లెన చదివిస్తున్నా ఫీజు కట్టలేక ఆగిపోయిన నా చదువునీ పూర్తిచేయాలనుకుంటున్నా. □



# ప్రతిభకు జాతీయ పురస్కారం




పొట్టకూటికి పుట్టెడు కష్టాలు పడి... వలస వచ్చిన కుటుంబం ఆమెది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చేనేత వృత్తినే నమ్ముకున్న తండ్రి పట్టుదలను చూస్తూ పెరిగింది. పెళ్లయ్యాక భర్తదీ అదే పరిస్థితి తనకు చేతనైన సాయం చేయాలనుకుంది గజం నర్మద. అలా ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె ప్రయాణం తాజాగా మార్కెటింగ్‌లో జాతీయ చేనేత పురస్కారం అందుకునే వరకూ చేరింది. భారత ప్రభుత్వం చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో ఇచ్చే జాతీయ స్థాయి పురస్కారాలకు 2023లో దరఖాస్తు చేశారు వర్మ. కానీ ఎంపిక కాలేదు. అయినా నిరుత్సాహపడకుండా, 2024లోనూ ప్రయత్నించారు. ఢిల్లీలోని మూడు స్థాయిల్లో వడపోత తర్వాత తుది జాబితాకు ఎంపికయ్యారు. ఆగస్టు 7న రాష్ట్రపతి చేతుల మీదుగా మార్కెటింగ్ పురస్కారం అందుకోనున్నారీమె. ఇవన్నీ చేనేత కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడుతుంది అంటారు నర్మద నాది దిగువ మధ్యతరగతి కుటుంబం. సొంతూరు నల్గొండ జిల్లా కనగల్ వారు అబ్దుల్లాపురం. నాన్న ముత్యాలు చేనేత కార్మికుడు. ఊరిలో పనులు లేకపోవడంతో నా చిన్నప్పుడే నల్గొండ పట్టణానికి వలస వచ్చేశాం. అక్కడే ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నా. తర్వాత యాదాద్రి జిల్లా పుట్టపాకకు చెందిన నరేంద్రతో వివాహమైంది. ఆయన కూడా చేనేత కార్మికుడే అత్తారింట్లోనూ ఇవే పరిస్థితులు.

అప్పుడే వీటిపై దృష్టి పెట్టాలి అనుకున్నా. మ్యాచింగ్స్, మిస్ మ్యాచ్ చేయడం లాంటి వాటిపై స్వతహాగానే అవగాహన ఎక్కువ నాకు. అదే ఈ రంగంలో వాణించడానికి కారణ మైంది. నాకున్న పరిజ్ఞానంతో సంప్రదాయ డిజైన్లను నవీకరించాను. మహిళల అభిరుచులకు అనుగుణంగా రంగుల కలయికలో మార్పులు చేయించారు. ఇస్తే సరిపోతుందా.... దానికి తగిన మార్కెట్ కూడా ఉండాలి కదా! అందుకే 2001లో హైదరాబాద్ వచ్చాం. ఇక్కడ చిన్నపాటి మాల్స్‌తో ప్రారంభించి పెద్ద షాపింగ్‌ల వరకూ మా డిజైన్ పంపించాం. అవి నచ్చడంతో ఆదరణ పెరిగింది. కానీ, అన్నీ చిన్నచిన్న ఆర్డర్ వ్యాపారం పుంజుకోవడానికి పన్నెండేళ్లు పట్టింది. అలా 2013లో 'సరేంద్ర హ్యాండ్లూమ్స్' సంస్థను రిజిస్టర్ చేయించా. రూ.లక్ష పెట్టుబడితో ప్రారంభమైన మా వ్యాపారం... ఇప్పుడు "కోట్లకు చేరింది. ఇది ఏళ్ల కష్టం. అంతా వర్డ్ ఆఫ్ మౌత్‌తోనే సాధ్యమైంది. ఇప్పుడు "చెన్నై, ముంబయి, కోల్‌కతాల్లోని ప్రముఖ సంస్థలకు, వ్యాపారులకు వస్త్ర వ్యాపారాన్ని విక్రయిస్తున్నా చాలాంటి 300 చేనేత కుటుంబాలకు పని కల్పిస్తున్నా. ఒకప్పుడు కుల వృత్తిని "నేతను వదులుకున్న వారే ఎక్కువ. అలాంటి రోజుల్ని దాటుకుంటూ వందల కుటుంబ ఉపాధి ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. దీన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నా. □

# ఒక డ్యాన్స్ చేద్దామా?

మనసుకు నచ్చినదైనా, కాస్త హుషారెక్కించే పాటైనా చెవుల్లో పడితే



చాలు..సంగీతానికి తగ్గట్టుగా కాలు ఆడిస్తుంటాం. ఇక వేడుకల్లో అయిన వాళ్లంతా ఓ చోట చేరితే అందరితో కలిసి శరీరాన్ని కదిలించ దమూ మూమూలే. ఇక నుంచి ఇంట్లోనూ ఆ సరదాని ప్రయత్నించేయండి. ఎందుకంటే.. ఇంటి పనులు చేస్తున్నాం. ఇక ప్రత్యేకంగా వ్యాయామ మెందుకు.. చాలామంది మహిళల అభిప్రాయమిదే! ఇక కొందరు తోడు లేరనో, నలుగురి ముందూ జిమ్‌లో కుస్తీ పడటం ఇష్టంలేకో ఎక్సర్‌సైజ్‌లకు దూరమవుతున్నారు. దీంతో కనీస శారీరక శ్రమ లేక శరీరం, మనసు రెండూ అనారోగ్యాలపాలవు తున్నాయి. ఈ రెంటినీ ఉత్తేజపరిచే సాధనం డ్యాన్స్, అందుకే రోజూ నచ్చిన పాట పెట్టుకుని చిందేయండి. అయ్యో.. మాకు అసలు డ్యాన్సే రాదే' అంటారా? ఇదేమైనా వేదికపై ఇచ్చే ప్రదర్శనా? రాదు అని చింతించడానికి సరదాగా అలా అలా శరీరాన్ని ఊగిస్తూ అలా అలా కదిల్చినా చాలట. పైగా ఇది ఫుల్ బాడీ వర్కవుట్. పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎవరికైనా అనువైనదే! చదువు, పని ఒత్తిడికితోడు నెలసరి సమయంలో హార్మోనుల్లో మార్పు మనల్ని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తాయి? పిల్లలు పుట్టాక ప్రతిదీ మర్చిపోవడం, చిన్న చిన్న విషయాలూ త్వరగా గుర్తుకు రాకపోవడం వంటి సమస్యలు సరేసరి. వీటికీ కాలు కదపడానికి మించిన పరిష్కారం లేదట. డ్యాన్స్‌లో శరీరం మాత్రమే కదులుతుంది అనుకునేరు. శరీరాన్ని సమన్వయం చేసుకుంటూనే లయకు తగ్గట్టుగా ఆడటానికి ప్రయత్నిస్తాం కదా.. అది మెదడుకీ వ్యాయామంలా పని చేస్తుందట మ్యూజిక్‌ని గమనించుకోవడం మారుతున్నదానికి తగ్గట్టుగా స్టెప్పులు మార్చడం, కొత్తవాటిని ప్రయత్నించడం అన్నీమళ్లీ టాస్కింగ్ కిందకి వస్తాయట. ఆ ప్రభావం మెదడులోని నరాలపై సానుకూల ప్రభావం చూపుతాయట. కాబట్టి, చిన్న చిన్న మరచిపోవడంలాంటివి తగ్గడమే కాదు. భవిష్యత్తులో కండరాలు పట్టేయడం, మతిమరుపుతోపాటు అల్జీమర్స్‌నీ దూరంగా ఉంచుతాయట. ఎన్నిలాభాలో కదా.. అందుకే రోజుకో డ్యాన్స్ చేద్దామా మరి? □

# సగ్గుబియ్యం మురుకులు

కావలసినవి : బియ్యప్పిండి కప్పు, సగ్గుబియ్యం పావుకప్పు, పెరుగు పావుకప్పు, మినప్పప్పు-రెండు టేబుల్‌స్పూన్లు, నువ్వులు చెంచా, కారం అరచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా, ఉప్పు: తగినంత,

**తయారీ విధానం :** పెరుగులో సగ్గుబియ్యం వేసి కనీసం మూడు గంటలసేపు నానబెట్టుకోవాలి. తరువాత అందులో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసి బాగా కలపాలి. అవసరం అయితే.. నీళ్లు చల్లుకుంటూ మురుకులు పిండిలా చేసుకోవాలి. చివరగా రెండు చెంచాల వేడినూనె కూడా వేసి ఓసారి కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని మురుకుల గొట్టంలో తీసుకుని, కాగుతున్న నూనెలో జంతికల్లా వత్తుకుని ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. □



# తెలుసుకుందాం..



కొంతమంది ఎక్కువగా ఆలోచిస్తూ బద్ధకంగా కనిపిస్తుంటారు. మీరూ అలాంటి అమ్మాయేనా? పర్లేదు.. ఎందుకంటే ఎక్కువ ఐక్యూ ఉన్నవాళ్లు మిగతావారితో పోలిస్తే తక్కువ ఐక్టివ్‌గా కనిపిస్తారట. ఆలోచించటంలో ఎక్కువ సమయం గడుపుతారని పరిశోధనలు చెబుతున్నాయి. □

# అలసి సొలసిన చర్మం కోసం

కాసేపు పని చేస్తే చాలు. ఎక్కడ లేని అలసట వచ్చేస్తుంది. ఈ అలసట మిగతా శరీర భాగాలకే కాదు.. చర్మానికీ ఉంటుందంటున్నారు నిపుణులు. అవును.. మనం అంతగా పట్టించు కోం కానీ. మన చర్మం కూడా అలసిపోతుందట! అందుకు ఉదాహరణే అప్పుడప్పుడు ముఖం వాడిపోయినట్లు కనిపిం చడం. మరి, అలసిన చర్మం తిరిగి సాంత్వన పొంది తాజాగా మారా లంటే ఏం చేయాలి? చూద్దాంరండి..



**మృతకణాలు తొలగించాలి....** చర్మం అలసిపోయినట్లు కనిపించడానికి సగం కారణం ముఖంపై ఏర్పడే మృతకణాలే. అందుకే వీటిని ఎప్పటికప్పుడు స్క్రబ్ చేస్తూ తొలగించుకుంటే చర్మం తాజాదనాన్ని సంతరించుకుంటుంది. చర్మ ఛాయ కూడా మెరుగుపడుతుంది. కనీసం వారానికి ఒకసారైనా ముఖం, చర్మంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం.. ఒక టేబుల్ స్పూను ఓట్స్ పొడి, పావు టీస్పూను ఉప్పు తీసుకొని, దీనికి నీళ్లు లేదా ఆలివ్ ఆయిల్ జతచేసి మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమంలో ముఖాన్ని మృదువుగా రుద్దుతూ ముఖంపై పేరుకున్న మురికి, దుమ్ము, మృతకణాల్ని తొలగించుకోవాలి.

**ఐస్ థెరపీ.....** అలసిన చర్మానికి సాంత్వన చేకూర్చడానికి ఐస్‌థెరపీ ఒక చక్కటి పరిష్కారం అంటూన్నరు నిపుణులు.



ఈ క్రమంలో ఐస్ ముక్కల్ని తీసుకుని ముఖంపై మృదువుగా రుద్దండి తద్వారా చర్మానికి రక్తప్రసరణ మెరుగై ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

**నీళ్లు ఎక్కువగా..** నీళ్ల ఎక్కువగా తాగడం వల్లశరీరానికే కాదు.. చర్మ ఆరోగ్యానికీ మంచిది. శరీరంలో నీటిస్థాయులు తగినంత ఉన్నప్పుడే చర్మం తాజాగా కనిపిస్తుంది. అందుకే రోజుకు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగడం. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్ల వంటి ద్రవాహారం తీసుకోవడం తప్పనిసరి!

**ఉప్పు తగ్గించాలి...** మనం తీసుకునే ఆహారంలో ఉప్పు పరిమాణం పెరిగితే కళ్ల కింద క్యారీ బ్యాగులు, నల్లటి వలయాలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి నిపుణుల సలహా మేరకు ఉప్పును తగిన మోతాదులో తీసుకోవడం అటు ఆరోగ్యానికి, ఇటు అందానికీ మంచిది.

- తగినంత నిద్ర లేకపోయినా చర్మం అలసిపోతుంది. అందుకే రోజుకు కనీసం ఎనిమిది గంటలైనా నిద్రకు కేటాయించడం మంచిదంటున్నారు నిపుణులు.
- చర్మంలో తేమను నిలిపి ఉంచడంలో మాయిశ్చరౌజర్ పాత్ర కీలకం! కాబట్టి ఏ కాలమైనా, రాత్రుళ్ల మేకప్ తొలగించాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోవద్దు.
- . ఇంట్లో తయారుచేసుకునే సహజసిద్ధమైన ఫేస్‌ప్యాక్‌లతోనూ చర్మాన్ని తాజాగా, ప్రకాశవంతంగా మెరిపించుకోవచ్చు. ఈ క్రమంలో మీ చర్మతత్వాన్ని బట్టి ఏ ప్యాక్ వేసుకుంటే మంచిదో నిపుణుల్ని అడిగి తెలుసుకొని ప్రయత్నించచ్చు. □



# మోకాళ్ల నొప్పులా..



చూడ చక్కని లిచీపండు రుచిగా ఉండటమేకాదు.. ఎన్నో పోషకాలనూ అందిస్తుంది. దీన్ని తరచూ తినడం వల్ల పొందే ప్రయోజనాలెన్నో..

- దీంట్లో విటమిన్-బి6, విటమిన్-సి, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ఐరన్, ఫాస్పరస్, ఫైబర్ ఉంటాయి.
- శరీరంలోని ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. రొమ్ము క్యాన్సర్ బారినపడకుండా కాపాడుతుంది.
- రక్తంలో ఉండే చెడు కొలస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. గుండెపోటుకు గురికాకుండా కాపాడుతుంది.
- రక్తంలో ఉండే చెడు కొలస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. గుండెపోటుకు గురికాకుండా కాపాడుతుంది.
- జీర్ణరసాల ఉత్పత్తిని పెంచి.. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. జీర్ణప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది.
- . మెగ్నీషియం, ఫాస్పరస్ ఎముక దృఢత్వానికి దోహదపడతాయి. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసులా కాకుండా నియంత్రిస్తుంది.
- . పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుంది.
- . మోకాళ్ల నొప్పులూ, కాళ్లు, కీళ్ల నొప్పుల బారినపడకుండా కాపాడుతుంది.
- పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.
- ఇనుము, కాపర్ రెండూ ఉండటం వల్ల ఎర్రరక్త కణాల వృద్ధికి తోడ్పడుతుంది. హిమోగ్లోబిన్‌ను పెంచి రక్తహీనత సమస్య లేకుండా చేస్తుంది.
- ముఖం, శరీరం మీద ముడతలు రాకుండా నివారిస్తుంది. వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.
- పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది.
- వైరస్‌లను శరీరంలోకి ప్రవేశించకుండా చేస్తుంది. వాటి వృద్ధినీ అడ్డుకుంటుంది.

□

# ఆ భద్రత ఇచ్చారా?

ప్రేమించి అయితే నేం, పెద్దలు చూపించిన వాడైతేనేం.. జీవిత భాగస్వామి విషయంలో తుది నిర్ణయం మాత్రం చాలావరకూ అమ్మాయిల చేతుల్లోనే ఉంటోంది. కానీ చూడటానికి బాగుండీ, బాగా సంపాదిస్తేనే సరిపోదు కదా! కలిసి నడవడానికి మరికొన్ని అంశాలు కావాలి. మరి వాటినీ గమనించు కున్నారా?



ప్రతి అమ్మాయికీ నాన్నే హీరో కదూ! ప్రతి విషయంలో మనకు అండగా నిలుస్తారు. ఆయన పక్కనుంచే తెలియని భరోసా ఉంటుంది. మరీ చేసుకునే వ్యక్తీ అలాంటి భద్రతా భావన కలిగించారా? స్నేహమో, కొన్నాళ్లు కలిసి పనిచేయడమో కాదు.. నచ్చకపోతే ఆపేయడానికి. ఏళ్లపాటు ఒకరి కొకరు గా కలిసి సాగాలి. అలాంట ప్పుడు నమ్మకం, భరోసా తప్పనిసరి. అవి దొరికితేనే అది ముచ్చ టైన కాపురం అవుతుంది. దాంపత్యం కూడా స్నేహం లాంటిదే! ఇక్కడ ఎవరూ ఎక్కువా కాదు, తక్కువ కాదు. కాబట్టి, గౌరవం ఉండాలి. భావోద్వేగాలకు విలువనివ్వాలి ఇబ్బంది తెలుసుకుని సాయం చేయాలి. మరి అతనిలో ఈ లక్షణాలు ఉన్నాయా అని తప్పక గమనించు కోవాలి. ఇప్ప ట్నుంచే నేను చెబుతాను నువ్వు వినాలి అన్నట్లుగా ప్రవర్తించడం, ఫీలింగ్స్‌ని పట్టించుకోక పోవడం, మీ పనికి, ఇష్టాలకు విలువ లేనట్లుగా ఉండటం చేస్తే తరవాత సంగతేంటి? అందుకే మీ చెక్ లిస్ట్‌లో వీటికీ చోటివ్వండి. ఇక పెల్లయ్యాక గడప దాటేది అమ్మాయిలే. అప్పటిదాకా ఉన్న కుటుంబాన్ని వీడి కొత్తవారితో జీవించాలి. అలాంటప్పుడు కొన్ని సర్దుబాట్లు తప్పనిసరి. అయితే అది ఇరువైపులా ఉండాలి కదా! ఎంత సేపూ మా వాళ్లకి నచ్చవు. మా ఇంట్లో ఇలా అంటూ ఒకవైపే మాట్లాడుతున్నా ఆలోచించుకోండి. పెళ్లన్నాక కొన్ని సర్దుకుపోవడాలు, అలవాట్లు మార్చుకోవడం లాంటివి తప్పనిసరి. అయితే అది బలవంతంగా కాదు, ఇష్టంగా మీకు నచ్చి చేయగలగాలి. అంతేకానీ మీ ఆస్తిత్వాన్ని కోల్పోతున్నట్లుగా ఉండ కూడదు. మీరు చెప్పిన ప్రతిమాటకీ 'జీ హుజూర్' అనక్కర్లేదు. కానీ ఆ మాటకు విలువనివ్వాలి. తప్పొప్పులు చెప్పగలగలి నమ్మకం అండగా ఉడటం, అర్థం చేసుకోవడం..లాంటివీ కనిపించాలి. అప్పుడే ఓకే చెప్పండి. □

# వ్యాసుడు భాగవతం ఎందుకు రాశాడు ?

వ్యాసమహర్షి వేదరాశిని విభజించాడు. విశేషంగా మహాభారత రచనను ముగించాడు. సరస్వతీ నదీతీరాన బదరికాశ్రమంలో ఏకాంతంగా కూర్చున్నాడు. అన్ని రచనలు చేసినా.. ఆయన మనసా ఏదో అసంతృప్తి, మానవజాతికి ముక్తిని ప్రసాదించే రచన ఇంకేదో మిగిలిపోయిందని మనోవ్య 'విశిష్ట రచనలు చేశాను. వేదాలు విభజించాను. పంచమ వేదమైన భారతాన్ని లోకానికి పరిచయం చేశాను. అయినా నా అంతరాత్మకు సంతుష్టి లేదు. కారణమేంటో అర్థం కావటం లేదు' అని వ్యాసుడు వేదన చెందాడు. అప్పుడే నారాయణ నామస్మరణతో నారదుడు అక్కడికి వచ్చాడు. వ్యాసమహర్షి తన మనసు మాటను ఆయన ముందుంచాడు. ముని మాటలు విన్న ఆ త్రిలోక సంచారి 'వ్యాసా! నువ్వు విశేషాలన్నీ వెల్లడించావు. కానీ ఏ రచనలోనూ వాసుదేవుని గుణవిశేషాలను వర్ణించలేదు. ఎన్ని ధర్మాలు వివరించి చెప్పినా భగవంతుడు సంతోషపడడు. ఆయన సంతసించేది భక్తికథలకే. శ్రీ నామ సంకీర్తన లేని కావ్యం ఎన్ని శబ్దార్థాలతో కూడిన, దుర్గంధ భూయిష్టమై, కాకులు మూర్ఖ బురదగుంట లాంటిదిఖీ అన్నాడు. ఆ భగవంతుడే నారదుడి రూపంలో వచ్చి తనకు కర్తవ్యాని గుర్తుచేశాడని వ్యాసుడు నిశ్చయించుకున్నాడు. ఆ భక్తపుంగవుడి ద్వారా విన్న నవనీతచోరుడి గుణవిశేషాలను భాగవత కథాగానంగా వినిపించి వేలకొద్దీ వేదాలు వల్లించినా మోక్షసాభాగ్యాలు సంప్రాప్తించవు. భాగవతమనే సారస్వతాన్ని అధ్యయనం చేస్తేనే కైవల్యం కరతలామలకం అని నిరూపించాడు. □



ఆధ్యాత్మికం

# ఐస్‌క్రీమ్ పౌడర్ ఇంట్లోనే..



మధుమేహం, సైనస్ లాంటి ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్క్రీమ్ దాదాపుగా పిల్లలకీ పెద్దలకీ కూడా అంతిష్టం మరి. ఒకవేళ ఇంట్లో చేసినా.. ఐస్క్రీమ్ పౌడర్ తెచ్చుకుంటాం. తయారు చేయడానికి ఐదు పదార్థాలు అవసరమౌతాయి. అవేమంటే. 200 గ్రామాలు వేసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10 ఎం.ఎల్ వెనీలా లేదా స్ట్రాబెర్రీ వ 1 గ్రాముల బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబైసల్ఫేట్.. అంటే ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక.. పంచదారను మెత్తగా పొడి చేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబైసల్ఫేట్, వెనీ బ్లడ్ ఎసెన్స్.. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. ఐస్క్రీమ్ పౌడర్ తం దేనిని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది.. ఏప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంత తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ పరిమాణంలో చేయొచ్చు. □

# తెర



## ఛాలెంజింగ్ రోల్..

అందం, అద్భుతమైన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న హీరోయిన్ కీర్తి సురేష్. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసిన ఈ అమ్మడు.. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. 2016లో నేను శైలజ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది మలయాళీ కుట్టి కీర్తి సురేష్. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు.. ఆ తర్వాత మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్.. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో బిజీగా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మకు బంపర్ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు వైవిధ్యమైన పాత్రలతో అలరించిన కీర్తి సురేష్.. ఈసారి రిస్క్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కింగ్ డమ్ మూవీలో నటిస్తున్న విజయ్ దేవరకొండ త్వరలోనే రౌడీ జనార్ధన్ సినిమాను స్టార్ట్ చేయనున్నారు. ఇందులో కథానాయికగా కీర్తిని ఎంపిక చేసినట్లుగా గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ఈ మూవీలో కీర్తి పాత్రకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతుంది. లేటేస్ట్ అప్డేట్ ప్రకారం కీర్తి సురేష్ ఇందులో వేశ్య పాత్రలో నటించనుందని టాక్. ఇప్పటివరకు ఎన్నో ఛాలెంజింగ్ రోల్స్ చేసిన కీర్తి సురేష్..ఈ తరహా పాత్ర చేయలేదు. ఇక ఇప్పుడు మరోసారి ఛాలెంజింగ్ రోల్ చేసేందుకు రెడీ అయినట్లు సమాచారం.

## ఒకప్పుడు కలెక్టర్ .. నేడు స్టార్

ప్రస్తుతం సినీరంగంలో చాలా మంది స్టార్స్ చిన్నప్పటి నుంచి ఏదోక రంగంలో స్థిరపడాలని అనుకుంటారు. డాక్టర్స్, లాయర్స్ కావాలనుకుని అనుహ్యంగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి తమకంటూ ఓ గుర్తింపు సంపాదించుకున్న తారలు చాలా మంది ఉన్నారు. కానీ కలెక్టర్ జాబ్ మానేసి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఓ వ్యక్తి సాధించిన విజయం ఇది. నిజానికి మన దేశంలో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఐఏఎస్ ఉద్యోగానికి ఎంత గౌరవం ఉంటుందో చెప్పక్కర్లేదు. ఐఏఎస్ ఉత్తీర్ణులు కావాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకే చాలా మంది యూపీఎస్సీ పరీక్షలకు సుధీర్ఘకాలంగా ప్రీపేర్ అవుతుంటారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి.. ఒకప్పుడు కలెక్టర్. అవును.. నటనపై ఆసక్తి ఆయనను సినిమా వైపు నడిచేలా చేసింది. దీంతో తన ఉద్యోగాన్ని వదిలి సినిమా వైపు అడుగులు వేశారు. కలెక్టర్ ఉద్యోగాన్ని వదిలేసినప్పటికీ ఇండస్ట్రీలో మాత్రం విజయం సాధించారు. ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ అందుకున్నారు. ఆయన పేరు బీవీపీ రావు అలియాస్ పాపారావు బియ్యాల. 1982 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ పూర్తి చేసిన ఆయన..30 సంవత్సరాలు వివిధ ప్రాంతాల్లో ఎన్నో పదవులలో పనిచేశారు. 1994 నుంచి 1997 వరకు అస్సాం హోం కార్యదర్శిగా.. ఆ తర్వాత 1999 లో ఐక్యరాజ్య సమితి మిషన్ కింద కొసావోలో పౌర వ్యవహారాల అధికారిగా పనిచేశారు. ఇక 2014 నుంచి 2019 వరకు తెలంగాణ ప్రభుత్వ విధాన సలహాదారుడిగా పనిచేసారు. ఈ పదవి క్యాబినెట్ మంత్రి హోదాకు సమానం.



## హరిహర వీరమల్లుకు
# నా బెస్ట్ ఇచ్చా



నాలుగేళ్ళ పవన్ స్టార్ ఫ్యాన్స్ నిరీక్షణ మరో మూడు రోజుల్లో తీరబోతుంది. పలు మార్లు వాయిదా పడుతూ వచ్చిన పవన్ హరిహర వీరమలు ఎట్టకేలకు జులై 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. పవన్ రాజకీయాలతో బిజీగా ఉండడంతో 2021లో మొదలైన ఈ సినిమా పూర్తవడానికి నాలుగేళ్ల పట్టింది. ఇక రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రబృందం. ఇందులో భాగంగా సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించింది. పవన్ కళ్యాణ్, డైరెక్టర్ జ్యోతి కృష, నిర్మాత ఏఎం. రత్నం, హీరోయిన్ నిధి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. సినిమాకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.

**సినిమా చేయడమంటే ఎన్నో యుద్ధాలు చేయాలి**

ఈరోజు ఈ ప్రెస్ మీట్ పెట్టడానికి ప్రధాన కారణం మా నిర్మాత ఏఎం రత్నమే. భారతీయ సినిమాను పాన్ ఇండియా స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఆయన. ఈ సినిమా కోసం ఎంతో శ్రమించారు. సినిమా బతకాలి. అజ్ఞాతవాసి సినిమాలో త్రివిక్రమ్ ఒక మాట రాశారు. ఒక చిన్నపాటి సౌకర్యం కోసం ఒక యుద్ధమే చేయాల్సి వస్తుంది.. అలాంటిది ఒక సినిమా చేయడమంటే ఎన్ని యుద్ధాలు చేయాలి? ఆర్థికంగా కావచ్చు, సృజనాత్మకంగా కావచ్చు.

**సినిమా గురించి మాట్లాడకపోవడానికి పొగరో, అహంకారమో కారణం కాదు**

ఇంత చేశాను.. అంత చేశాను అని చెప్పలేను. మీడియా మిత్రులతో రాజకీయాల పరంగా చర్చించాను కానీ, ఇలా ఒక సినిమా కోసం పెద్దగా మాట్లాడలేదు. సినిమాకి సంబంధించి మాట్లాడటానికి నేను మొహ మాటపడతాను. సినిమాని ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. పని చేయడం తెలుసు తప్ప.. ఇంత చేశాను, అంత చేశాను అని చెప్పుకోవడం నాకు ఇబ్బందిగా ఉంటుంది. నేను అనుకోకుండా నటుడిని, సాంకేతిక నిపుణుడిని అయ్యాను. సినిమా గురించి మీడియాతో మాట్లాడకపోవడానికి నాకు పొగరో, అహంకారమో కారణం కాదు. సినిమా గురించి చెప్పుకోవడానికి నాకు ఇబ్బందిగా ఉంటుంది.

**చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం**

హరిహర వీరమల్లు సినిమా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంది. రెండు కరోనా పరిస్థితులు ఎదుర్కొంది. క్రియేటివ్‌గా కొంత ఇబ్బంది ఎదుర్కొంది. ఏం చేసినా, ఎన్ని ఎదురైనా సినిమా బాగా రావాలని అనుకుంటాం. ఈ సినిమాకి ప్రత్యేకించి ఎ.ఎం. రత్నం తపన చూశాను. ముఖ్యంగా నేను రాజకీయాల్లోకి వెళ్ళిపోయి.. దర్శకత్వానికి, క్రియేటివ్ పార్ట్‌కి దూరమైన తర్వాత.. నా ప్రధాన దృష్టి రాజకీయాలపై ఉన్న సమయంలో.. నా దగ్గరకు వచ్చి మళ్ళీ మీరు సినిమా చేయాలని అడిగినప్పుడు నా బెస్ట్ ఇచ్చాను నేను.

**ఈ సినిమా అనాథ కాకూడదనే భుజాలకెత్తుకున్నా**

సినీ పరిశ్రమ నాకు అన్నం పెట్టింది. ఇక్కడ ఎందరో మీడియా మిత్రులు నాకు వ్యక్తిగతంగా తెలుసు. సినిమా అంటే నాకు అపారమైన గౌరవం. రత్నం లాంటి నిర్మాత ఇబ్బంది పడకూడదని.. ఈ సినిమాని నేను నా భుజాలపైకి తీసుకున్నాను. రత్నం, జ్యోతికృష్ణ, మనోజ్ పరమహంస నిద్రలు మానుకొని మరీ ఈ సినిమా కోసం కష్టపడ్డారు.

**పాలనా సమయానికి ఇబ్బంది కలగకుండా షూటింగ్ చేశా**

నేను డిప్యూటీ సీఎం అయిన తర్వాత.. పాలనా సమయానికి ఇబ్బంది కలగకుండా, నా వ్యక్తిగత సమయాన్ని ప్రతి రోజూ రెండు గంటలు కేటాయించాను. అందుకు తగ్గట్టుగా జ్యోతికృష్ణ, పరమహంస షూట్‌ని ప్లాన్ చేశారు. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి సీన్‌ని ఎలా చేయబోతున్నామో జ్యోతికృష్ణ ముందే ప్రీ విజువలైజ్ చూపించారు. ఆయన సత్తా ఉన్న దర్శకుడు. సాంకేతిక విభాగాల మీద మంచి పట్టుంది. అలాంటి వ్యక్తికి మనోజ్ పరమహంస గారు తోడయ్యారు. రత్నం అనుభవంతో వీరిద్దరూ కలిసి సినిమాని గొప్పగా మలిచారు.

**ఒక్క క్లైమాక్స్‌కే దాదాపు 57 రోజులు**

ప్రస్తుతం నేను టైం ఇవ్వలేను. అలాంటిది నేను ఒక్క క్లైమాక్స్‌కే దాదాపు 57 రోజులు షూట్ చేయాల్సి వచ్చింది. మేలో మండుటెండలో షూట్ చేశాము. నేను ఎప్పుడో దేశ విదేశాల్లో నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ఇప్పుడు నాకు ఈ సినిమాకి పనికొచ్చాయి. కొరియో గ్రాఫర్స్‌తో కూర్చొని క్లైమాక్స్‌ను ప్రత్యేకంగా రూపొందించాము. సినిమాకి ఇదే ఆయువుపట్టు.

**కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం నేపథ్యమే ఈ కథ**

సినిమా గురించి క్లుప్తంగా చెప్పాలంటే.. కృష్ణా నది తీరంలో కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం.. హైదరాబాద్ సుల్తాన్ల దగ్గరకు ఎలా వచ్చింది? ఆ తర్వాత ప్రయాణం ఎలా జరిగింది? ఈ నేపథ్యంలో జరిగే కథ ఉంది. దీనికి పునాది వేసింది క్రిష్ జాగర్లమూడి. ఒక మంచి కాన్సెప్ట్‌తో వచ్చారు. ఆయన, రత్నం వచ్చి ఈ కథ చెప్పినప్పుడు నచ్చి వెంటనే ఓకే చేశాను. అయితే కరోనా అనేది సినిమాపై తీవ్ర ప్రభావం చూపించింది.

**నిధి అగర్వాల్‌ని చూస్తే సిగ్గనిపించింది**

హరిహర వీరమల్లు కోసం యూనిట్ అంతా కొద్దిరోజులుగా నిద్ర మానుకుని మరీ కష్టపడుతున్నారు. హీరోయిన్ నిధి అగర్వాల్‌ని చూస్తే నాకు బాధతో పాటు సిగ్గనిపించింది. తన కెరీర్ చూసుకోవాల్సిన అమ్మాయి పాపం ఈ సినిమా ప్రమోషన్ల కోసం ఎంతో కష్టపడుతోంది. అందుకే ఈ సినిమా కోసం నేను కూడా ఉన్నానని చెప్పడానికే ఈరోజు బయటికి వచ్చా. కోట్లాది మంది ప్రజలకు అండగా ఉండేవాడిని, దేశంలోని సమస్యలపై స్పందించేవాడిని.. అలాంటిది నా సినిమాని అలా ఎలా వదిలేస్తాను. ఈ సినిమాని అనాథలా వదిలేయలేదు..

**ప్రత్యర్థులు తిడుతున్నా ఆయన కోసమే వచ్చా**

నేను ఎప్పుడూ సినిమా క్వాలిటీ మీద దృష్టి పెడతాను తప్ప.. సినిమా గురించి పెద్దగా మాట్లాడను. కానీ, ఈ సినిమాకి మాట్లాడటం అవసరం అనిపించింది. నిర్మాతలు కనుమరుగు అవుతున్న ఈ సమయంలో ఒక బలమైన సినిమా తీసి, ఒడిదుడుకులు తట్టుకొని నిలబడిన నిర్మాతకు అండగా ఉండాలనే ఉద్దేశంతో.. నా బిజీ షెడ్యూల్ వదిలేసి, ప్రత్యర్థులు నన్ను విమర్శిస్తున్నా ఇక్కడికి వచ్చా.

**నా కొడుకైనా సరే..టాలెంటే ముఖ్యం**

హరిహర వీరమల్లు ప్రెస్ మీట్ లో పవన్ కళ్యాణ్.. నేపోటిజంపై స్పందించాడు. టాలెంట్ ఉంటే తప్ప ఇండస్ట్రీలో నిలబడలేరని, అది చివరకు తన కొడుకు అయినా సరే.. టాలెంట్ తప్పనిసరి అని చెప్పుకొచ్చాడు. ఏ ఫిల్మ్ ఇండస్ట్రీ అయినా తీసుకోండి. ముఖ్యంగా తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ లో కులమత బేధాలు ఉండవు. ఇక్కడ కేవలం క్రియేటివిటి మీద ఆధారపడి ఉంటుంది. నువ్వు చిరంజీవి గారి తమ్ముడు కావొచ్చు, చిరంజీవి గారి కొడుకు కావొచ్చు, ఇంకొకరి మేనల్లుడు కావొచ్చు, ఇంకొకరి కొడుకు కావొచ్చు, నా కొడుకు కావొచ్చు.. అది విషయమే కాదు. నీకు టాలెంట్ లేకపోతే ఇక్కడ నిలబడలేవు.. నీకు సత్తా లేకపోతే ఇక్కడ ఉండలేవు. అది నా కొడుకు అయినా సరే. ఎంత కెపాసిటీ ఉంది. ఎంత సత్తా ఉంది.. ఎంత నిలబెట్టుకోగలవు.. ఎంత నిలదొక్కుకోగలవు ఇదే ఉంటుంది. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అంటూ చెప్పుకొచ్చాడు.

**20 నిమిషాలపాటు ఫైట్ ఎపిసోడ్**

దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ, ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ డిజైన్ చేసిన ఒక ఫైట్ ఉంది. ఆ ఎపిసోడ్ దాదాపు 20 నిమిషాలు ఉంటుంది. ఆ ఫైట్ లోనే ఒక కథ ఉంటుంది. ఆ ఒక్క ఎపిసోడ్‌కి కీరవాణికి సంగీతం చేయడానికి పది రోజులు పట్టింది. ఈ సినిమా బాధ్యత తీసుకున్నప్పటి నుంచి నేను ఒక్క సెకను కూడా విశ్రాంతి తీసుకోలేదు. మా నాన్న ఎ.ఎం.రత్నం కసి, పవన్ కళ్ళలోని ఫైర్.. నన్ను అలా అవిశ్రాంతంగా పనిచేసేలా చేశాయి. నాతో పాటు నా టీం అంతా నిద్ర కూడా మాని ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. కీరవాణి, మనోజ్ పరమహంస సపోర్ట్‌ను మర్చిపోలేను. కథానాయిక నిధి అగర్వాల్ మాట్లాడుతూ, హరి హర వీరమల్లు అనేది నా సినీ జీవితంలో ప్రత్యేకమైన చిత్రం. జ్యోతి కృష్ణ ఈ సినిమాని గొప్పగా మలిచారు..అని అన్నారు.



**ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఏఎం రత్నం పేరు ప్రతిపాదించా**

ఒక మేకప్‌మెన్ స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి ఈరోజు అగ్ర నిర్మాతగా ఎదిగిన ఏఎం రత్నం అందరికీ ఆదర్శం. ఆయన ఎంత ఎదిగినా మౌనంగానే ఉంటారు. ఆ మౌనం ఒక్కోసారి నన్ను అసహనానికి గురిచేస్తుంటుంది. నేను సినిమాల్లోకి రాకముందు ఎ.ఎం. రత్నం లాంటి వ్యక్తి నా నిర్మాత అయితే బాగుండు అనుకునేవాడిని. ప్రాంతీయ సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఆయన. తమిళ సినిమాలను తెలుగులో విడుదల చేసి, స్ట్రయిట్ సినిమాల స్థాయిలో ఆడించి సత్తా చూపించిన వ్యక్తి. ఫిల్మ్ ఇండస్ట్రీ క్రియేటివ్ పొటెన్షియాలిటీ పెంచిన వ్యక్తి. నేను ఎ.ఎం. రత్నంని దగ్గరనుండి చూశాను. ఒకప్పుడు ఆయన వెంట నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, హీరోలు, దర్శకులు తిరిగేవారు. ఖుషి సినిమా సమయంలో మాకు ఒక నెల ముందే ప్రీ ప్రొడక్షన్ అయిపోయింది. మాకు అంత సౌకర్యాన్ని ఇచ్చారు. అలాంటి వ్యక్తి నలిగిపోతుంటే నాకు బాధేసింది. ఇది డబ్బు గురించో, విజయం గురించో కాదు.. మన వాళ్ళ కోసం, సినీ పరిశ్రమ కోసం నమ్మి నిలబడటం.. ముఖ్యంగా హరిహర వీరమల్లు చిత్రం కోసం ఆయన పడిన కష్టం చూసి నేను చలించిపోయాను. మళ్లీ ఆయనతో మళ్లీ సినిమాలు చేస్తానో లేదో గానీ ఆయన చేసిన సేవలకు గాను ఒక్కటి మాత్రం చేయాలని నిర్ణయించుకున్నా. ముఖ్యమంత్రితో మాట్లాడి ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కి చైర్మన్‌గా ఏఎం రత్నంని ప్రతిపాదించాను. ఆయన నా సినిమా నిర్మాతని కాదు.. చాలామంది హీరోలతో సినిమాలు తీశారు. సినిమాల కోసం ఆయన పడే కష్టాన్ని చూసి ఆ పదవికి అర్హుడని అనిపించింది. అయితే అది జరుగుతుందో లేదో చెప్పలేను. ఎందుకంటే అన్నీ పనులు నా చేతిలో ఉండవు. సినీ ఇండస్ట్రీకి సంబంధించి టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ లాంటి పదాలు వాడటం నాకు ఇష్టం లేదు. హాలీవుడ్ నుంచి ఇలాంటి పదాలు కాదు.. వాళ్లకున్న ప్రొఫెషనలిజం, కమిట్‌మెంట్ నేర్చుకోవాలి, ప్రొడక్షన్ డిజైనింగ్ ఎబిలిటీని తీసుకురాగలగాలి అన్నారు పవన్ కళ్యాణ్.

## మూడేళ్ల కఠోర శ్రమ..

కన్నడ నటుడు రిషబ్ శెట్టి నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం కాంతార ఛాప్టర్1.. కాంతార్హ సినిమాకు ప్రీక్వెల్‌గా ఈ సినిమా వస్తోంది. సడెన్‌గా చిత్ర బృందం సినీ ప్రియులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. కాంతార జర్నీ అంటూ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఇది కేవలం ఒక సినిమా కాదు.. ఒక శక్తి అంటూ రిషబ్ తన జర్నీని తెలిపారు. ఇందులో సినిమా విడుదల తేదీని వెల్లడించారు. అక్టోబర్ 2న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చెప్పారు.



ఇటీవల రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా కాంతార చాప్టర్ 1 నుంచి మేకర్స్ ఓ పవర్‌ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. ఓ చేతిలో గొడ్డలి, మరో చేతిలో కవచంతో యుద్ధం చేస్తున్న రిషబ్ శెట్టి పోస్టర్‌లో కనిపించి అలరించాడు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో నాదొక కల.. మన మట్టి కథను మొత్తం ప్రపంచానికి చెప్పాలని! మన ఊరు, మన జనం, మన నమ్మకాలు,. నేను ఈ కథను చెప్పడానికి ముందుకెళ్లినప్పుడు వేల మంది నా వెంట వచ్చారు. మూడేళ్ల కఠోర శ్రమ.. 250 రోజుల చిత్రీకరణ.. ఎంత కష్టమొచ్చినా నేను నమ్ముకున్న దైవం నా చెయ్యి వదల్లేదు. మా మొత్తం బృందం, మా నిర్మాత నా వెన్నంటే ఉన్నారు. ప్రతిరోజు వేలమంది సెట్లో చూస్తున్నప్పుడు నన్ను వెంటాడుతున్న విషయం ఒక్కటే.. ఇది కేవలం సినిమా కాదు. ఇదొక శక్తి.. కాంతార ప్రపంచానికి మీ అందరికీ స్వాగతం అని రిషబ్ తన మాటల్లో కాంతారా జర్నీ చెప్పుకొచ్చారు. ఇందులో సినిమా సెట్స్‌కి సంబంధించిన స్కెచ్‌లు, గ్రామీణ నేపథ్యంలో ఇళ్ల సెట్లు, పోరాట ఘట్టాలు, షూట్ ప్లానింగ్ ఇలా కాంతార జర్నీ మొత్తాన్ని చూపించారు. ఈ సినిమాకు అంతర్జాతీయ నిపుణులు పని చేశారు. 500 మంది ఫైటర్లు, 3000 మంది జూనియర్ ఆర్టిస్టులతో తీసిన యుద్ధ ఘట్టం భారతీయ సినిమా చరిత్రలోనే ఓ రికార్డ్‌గా నిలవబోతోందని తెలియజేశారు.

## శరవేగంగా మ్యూజిక్ సెషన్స్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ వీటీ15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది. ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే వెరీ స్పెషల్, ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది. హారర్-కామెడీ, ఇండియన్ కొరియన్ బ్యాక్డ్రాప్, యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే ఇండియా, విదేశాల్లో మూడు మేజర్ షెడ్యూల్స్ కంప్లీట్ చేసి, గ్రాండ్ విజువల్స్‌ని క్యాప్చర్ చేశారు. షూటింగ్ చాలా స్పీడ్‌గా కంప్లీషన్ దిశగా వెళ్తోంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన కంపోజింగ్ సెషన్స్ శర వేగంగా జరుగుతున్నాయి. తొలిప్రేమ తర్వాత వరుణ్ - థమన్ కాంబో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ ఇవ్వబోతోంది. ఇందులో ఇప్పటికే రెండు ఎనర్జిటిక్ సాంగ్స్ షూట్ అయ్యాయి. ఇవి సినిమాకే హైలైట్స్ కానున్నాయి.



## విజయ్ దేవరకొండ, రానాకు నోటీసులు

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముమ్మరం చేసింది. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొనబడిన విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, మంచులక్ష్మి [illegible]కి నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారంలో విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో రానా దగ్గుబాటిని జూలై 23న, ప్రకాష్ రాజ్ ని జూలై 30న ఈడీ అధికారులు విచారించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయ్ దేవరకొండ ఆగస్టు 6న, మంచు లక్ష్మి [illegible] ఆగస్టు 13న విచారణకు హాజరవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్ కు సంబంధించి సినీ ప్రముఖులను ఈడీ విచారించనుంది.

## కోట కుటుంబానికి మంచు పరామర్శ

టాలీవుడ్ సీనియర్ నటుడు స్వర్గీయ కోట శ్రీనివాసరావు కుటుంబాన్ని డా. మంచు మోహన్ బాబు పరామర్శించారు. కోట శ్రీనివాసరావుతో తనకున్న అనుబంధాన్ని, ఆత్మీయతను, నాటి రోజుల్ని తలుచుకున్నారు. ఆయన అకాల మరణం చెందిన రోజున తాను హైదరాబాద్‌లో లేను అని మోహన్ బాబు తెలిపారు. అందుకే ఈ రోజు ఇలా ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చానని అన్నారు. ..ఈ మేరకు డా. ఎం. మోహన్ బాబు మీడియాతో మాట్లాడుతూ.... కోట శ్రీనివాసరావు నాకు అత్యంత ఆప్తుడు. ఆయన అకాల మరణం రోజు నేను హైదరాబాద్‌లో లేను. ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. కన్నప్ప రిలీజ్ రోజు ఫోన్ చేసి.. సినిమా చాలా బాగుంది.. విష్ణుకు మంచి పేరు వచ్చింది అని నాతో చెప్పారు. 1987 సంవత్సరంలో వీరప్రతాప్ అనే సినిమాలో మాంత్రికుడుగా మెయిన్ విలన్‌గానా బ్యానర్‌లో అవకాశం ఇచ్చాను. మా బ్యానర్‌లో, బయట బ్యానర్‌లలో మేం కలిసి చాలా సినిమాల్లో నటించాం. ఏ పాత్రనైనా అవలీలగా పోషించగలిగిన గొప్ప నటుడు కోట. విలన్‌గా, కమెడియన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా డిఫరెంట్ టైప్ ఆఫ్ మాడ్యులేషన్‌లో ఏ డైలాగ్ అయినా చెప్పగలిగే గొప్ప నటుడు. ఆయన మరణం నా కుటుంబానికే కాకుండా సినిమా పరిశ్రమకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి, వారి కుటుంబానికి మనశ్శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## బయటకొచ్చిన చిక్కక చిక్కిన గుమ్మ

తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా మహాలక్ష్మి [illegible] ప్రొడక్షన్స్ బ్యానర్ పై త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ ,ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. ఇటీవలే ఈ చిత్ర టీజర్ ను సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేయడం జరిగింది. కాగా నేడు ఈ చిత్రంలోని తొలి గీతం చిక్కక చిక్కిన గుమ్మను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదగా లాంచ్ చేశారు. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగ శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... ఈరోజు థాంక్యూ డియర్ చిత్రం నుండి నా ద్వారా తొలి పాటను విడుదల చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది. తమ్ముడు ధనుష్ రఘుముద్రికి ఆల్ ద బెస్ట్. చిత్రం గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. హీరో ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... మా థాంక్యూ డియర్ సినిమాలోని తొలి పాట చిక్కక చిక్కిన గుమ్మ పాటను రాకింగ్ స్టార్ మనోజ్ లాంచ్ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఆయనకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అన్నారు. నిర్మాత బాలాజి రెడ్డి, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, లైన్ ప్రొడ్యూసర్ పునీత్, నటి నటులు హెబా పటేల్, ధనుష్ రఘుముద్రి, రేఖ నిరోషా, వీర శంకర్, నాగ మహేష్, రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మై బేబీకి బ్రహ్మారథం

అధర్వ, నిమిషా సాజయన్ హీరో, హీరోయిన్‌లుగా నటించిన చిత్రం మై బేబీ జూలై 18, 2025న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నెల్సన్ వెంకటేశన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం, విడుదలైన మొదటి రోజునుంచే విశేష స్పందనను సంపాదించుకుంది.

నిర్మాత సురేష్ కొండేటి, సహ నిర్మాతలుగా సాయి చరణ్ తేజ పుల్లా, దుప్పటి గట్టు సారిక రెడ్డి కలిసి నిర్మించిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మారథం పట్టుతున్నారు. ఇటీవల విడుదలైన చిన్న చిత్రాల్లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా నిలిచింది. థియేటర్‌లో చూసిన ప్రతి ఒక్కరూ భావోద్వేగంతో సానుభూతి చెందుతున్నారు. అమ్మ ప్రేమ, నాన్న బాధ్యతల మధ్య సున్నితమైన బంధాన్ని హృదయాన్ని తాకేలా తెరకెక్కించిన ఈ సినిమా మంచి పేరు తెచ్చుకుంది. కొంతకాలం విరామం తర్వాత ఎస్.కె. పిక్చర్స్ మళ్లీ బరిలోకి దిగిన తొలి చిత్రం ఇది. అయినప్పటికీ, వారి బ్రాండ్ ఇమేజ్‌కు ఏ మాత్రం తగ్గని కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మంచి కథ, భావోద్వేగాల మేళవింపు ఉంటే - తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఖచ్చితంగా లభిస్తుందని మళ్లీ నిరూపితమైంది.

## నెవర్ బిఫోర్ అవతార్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పెద్ది కోసం తన బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ కీలకమైన ఫేజ్‌కి ముందు రామ్ చరణ్ ఈ పాత్ర కోసం నెవర్ బిఫోర్ అవతార్‌లోకి మారారు. పవర్‌ఫుల్ లుక్‌కి ఫిట్ అవడానికి ఫిజికల్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. కంటిన్యూగా కసరత్తులు చేస్తూ, డెడికేషన్‌తో ఫిజిక్‌ను సాలిడ్ గా తీర్చిదిద్దుకున్నారు. జిమ్‌లో తీసిన ఫోటో చూస్తే... రగ్డ్ బీర్డ్, ముడివేసి వేసిన జుట్టు, స్ట్రాంగ్ బాడీతో లుక్ అదిరిపోయింది. ఈ మార్పు కేవలం లుక్ కోసమే కాదు, పాత్రపై అతని అంకితభావానికి నిదర్శనం. గ్రీక్ గాడ్ లా కనిపిస్తున్న చరణ్ రెగ్యులర్ మోడ్ వదిలేసి బీస్ట్ మోడ్‌లోకి ఫుల్‌గా మారిపోయారు. చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు చరణ్ ఇంటెన్స్ ట్రైనింగ్ చేస్తుండడంతో, ఫ్యాన్స్‌లో చాలా క్యూరియాసిటీ నెలకొంది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వి కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్.



22-7pg10exAKP.qxd:22-7pg10exAKP.qxd 1/1/02 6:07 AM Page 1



## ఆసియా జూ.ఛాంపియన్‌షిప్‌లో

# భారత్ ఓటమి

## 104-110 తేడాతో జపాన్ విక్టరీ



**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్-2025, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయింది. జూనియర్ ప్రపంచ నంబర్ 1 తన్వి శర్మ నేతృత్వంలోని భారత జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌తో సోమవారం జరిగిన హోరాహోరీ పోరులో 104-110 తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమితో బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో మిక్స్‌డ్ టీమ్ పతకం కోసం భారత్ ఆశలు ఆవిరయ్యాయి. దశాబ్దం క్రితం 2011లో ఈ ఈవెంట్‌లో చివరిసారిగా భారత్ పతకం సాధించింది. సెమీఫైనల్స్‌లో, తన్వి తొలి మ్యాచ్‌ను 9-11 తేడాతో యుజునో వటనాబే చేతిలో ఓడించడంతో భారత్ అత్యుత్తమ ఆరంభాలను పొందలేదు. అయితే, పురుషుల డబుల్స్ జత భార్గవ్‌విశ్వ తేజ్, మహిళల డబుల్స్ జత వెన్నలరేషిక, మిక్స్‌డ్ డబుల్స్ జత భవ్యరేషిక అందరూ తమ తమ మ్యాచ్‌లను గెలిచి భారత్ 44-35 ఆధిక్యంలోకి వెళ్లడానికి సహాయపడటంతో భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. డబుల్స్ మ్యాచ్‌లలో ఆధిపత్యంతో భారత్ సునాయాస విజయం సాధించాలని చూస్తుండగా, సింగిల్స్ విభాగంలో జపాన్ మరోసారి పరాభవం ఎదురైంది.. ఐదవ మ్యాచ్‌లో హ్యూగ్ టకానో రౌనక్ చౌహాన్‌పై విజయం సాధించగా, వటనాబే మరోసారి తన్విని ఓడించి జపాన్ 66-60 ఆధిక్యంలోకి వెళ్లడానికి సహాయపడింది. అప్పటి నుండి, భారతదేశం తిరిగి వచ్చే అవకాశం లేదు. పదవ మరియు చివరి మ్యాచ్‌లో చౌహాన్ సాహసోపేతమైన ప్రయత్నం చేసినప్పటికీ, భారత్ 104-110తో వెనుకబడి అంతరం పూడ్చడం సాధ్యం కాలేదు. ఈ పోటీలో ముందుగా, భారతదేశం మూడు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో తమ గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది.
వారు శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు హాంకాంగ్‌లను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు.

## హంగేరీ సిరీస్‌లో భారత్ మహిళల జట్టుకు

# 10 పతకాలు



**న్యూఢిల్లీ:** హంగేరీ ర్యాంకింగ్ సిరీస్‌లో భారత్ 10 పతకాలతో తన ప్రచారాన్ని ముగించింది. బుడాపెస్ట్‌లో జరిగిన పొలియాక్ మెమోరియల్ ర్యాంకింగ్ సిరీస్-2025లో భారత్ మహిళల జట్టు టైటిల్‌తో పాటు, రెజ్లింగ్‌లో మొత్తం పది పతకాలతో (మూడు స్వర్ణాలు, మూడు రజతాలు మరియు నాలుగు కాంస్యాలతో) విజయవంతమైన ప్రచారాన్ని ముగించింది. పోటీల చివరి రోజున, అండర్ 23 ఆసియా ఛాంపియన్ సుమిత్ 60 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా తన తొలి సీనియర్ అంతర్జాతీయ పతకాన్ని సాధించాడు. సెమీఫైనల్‌లో అతను కజకిస్తాన్‌కు చెందిన గాలిమ్ కబ్దుసస్సారోవ్‌ను 10-1 తేడాతో ఓడించాడు. అయితే, ఫైనల్‌లో, సుమిత్ 1-5 తేడాతో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ అజర్‌బైజాన్‌కు చెందిన నిహత్ మమ్మద్లి చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అంతకుముందు జరిగిన 55 కిలోల కాంస్య పతక పోరులో అనిల్ మోర్ 7-4 తేడాతో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఇెఖ్తియోర్ బొటిరోవ్‌ను ఓడించి, టోర్నమెంట్‌లో భారతదేశానికి తొలి గ్రీకో రోమన్ పతకాన్ని అందించాడు. మహిళల రెజ్లింగ్ జట్టు ఒక రోజు ముందే తమ ఈవెంట్లను ముగించి, 130 పాయింట్లతో జట్టు స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. వారి ప్రచారానికి ఆంటిమ్ పంఘల్ నాయకత్వం వహించారు, ఆమె 53 కిలోల టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా తన స్వర్ణ పరంపరను కొనసాగించింది. 20 ఏళ్ల ఒలింపియన్ గత నెలలో మంగోలియాలోని ఉలాన్‌బాతర్‌లో విజయం సాధించిన తర్వాత, ఫైనల్‌లో రష్యాకు చెందిన నటాలియా మలిషేవాను 7-4 తేడాతో ఓడించి తన వరుసగా రెండవ ర్యాంకింగ్ సిరీస్ స్వర్ణాన్ని గెలుచుకుంది. 72 కిలోల ఫైనల్లో హర్షిత అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది, నాలుగుసార్లు ఆసియా ఛాంపియన్ కజకిస్తాన్‌కు చెందిన జామిలా బక్‌బెర్గెనోవాను 100 తేడాతో ఓడించి బంగారు పతకాన్ని సాధించింది.



# ఆస్ట్రేలియా జయభేరి

## టి 20లో 3 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో తొలి టీ20లో ఆస్ట్రేలియా జయభేరి మోగించింది. టెస్టు సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన కంగారూలు టీ20లోనూ సుభారంభం చేశారు. జమైకా వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య జట్లును మూడు వికెట్ల తేఉడాతో ఓడించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ముదంజ వేసింది. సబీనా పార్కులో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన విండీస్ ఆదిలోనే ఓపెనర్ బ్రాండన్ కింగ్ (18) వికెట్ కోల్పోయింది. అయితే మరో ఓపెనర్, కెప్టెన్ షాయి హోప్ (39 బంతుల్లో 55), వన్‌డౌన్ బ్యాటర్ రోస్టన్ ఛేజ్ (60) అర్థ శతకాలతో రాణించారు. సిమ్రన్ హెట్‌మెయిర్ (19 బంతుల్లో 38) తనదైన శైలిలో ధనాధన్ దంచికొట్టగా, మిగిలిన వారంతా విఫలమయ్యారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. ఆసిస్ బౌలర్లలో డ్వార్షుయిస్ 4 వికెట్లుతో చెలరేగగా, సీన్ అబాట్, కూపర్ కన్నోలి, నాథన్ ఎల్లిస్, ఆరంగేట్ర ప్లేయర్ మిచెల్ ఓవెన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన మార్షల్ బృందం 18.5 ఓవర్లలోనే పని పూర్తి చేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (24) ఫర్వాలేదనిపించగా, మరో ఓపెనర్ జేక్ ఫ్రేజర్ మెగర్క్ (2), వన్‌డౌన్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ (18) నిరాశపరిచారు. గ్లెన్ మాక్స్‌వెల్ (11) సైతం విఫలం కాగా, కామెరాన్ గ్రీన్, మిచే ఓవెన్ మెరుపు అర్ధ శతకాలతో చెలరేగారు. గ్రీస్ 6 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 51 పరుగులు చేయగా, మిచెల్ ఓవెన్ 6 సిక్సర్లు బాది 50 పరుగులు సాధించాడు. మిగిలిన వారిలో కూపర్ కన్నోలి (13), డార్షన్ (5)తో పేలవ ప్రదర్శన చేయగా, సీన్ అబాట్ (5) అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఫలితంగా 18.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసిన ఆస్ట్రేలియా వెస్టిండీస్‌పై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు:

# టీమిండియాకు బిగ్‌షాక్

### కీలక ప్లేయర్లకు గాయాలు.. ఆల్‌రౌండర్ సహా ఫాస్ట్ బౌలర్ల ఔట్



**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత్ ను ఆటగాళ్ల గాయాలు వేధిస్తున్నాయి. ఇప్పటికే సిరీస్ లో వెనుకంజలో నిలిచిన టీమిండియా ఇప్పుడు గాయాలతో ఆటగాళ్లు దూరం కావడంతో కాస్త డీలా పడింది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నాల్గో టెస్టు మ్యాచ్ మాంచెస్టర్ వేదికగా ఈ నెల 23 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే మూడు టెస్టు మ్యాచ్‌లలో 21తో ఇంగ్లాండ్ జట్టు ఆధిక్యంలో ఉంది. నాల్గో టెస్టులో విజయం సాధించి ఇంగ్లాండ్ జట్టుకు ధీటైన పోటీ ఇవ్వాలని భారత జట్టు ప్లేయర్లు భావిస్తున్నారు. అయితే, నాల్గో టెస్టుకు ముందు టీమిండియాకు వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇంగ్లాండ్ జట్టుతో నాల్గో టెస్టుకు ముందు భారత జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఓ ఆల్‌రౌండర్ సహా ఇద్దరు ఫాస్ట్ బౌలర్లకు గాయాలు కావటంతో టీమిండియా పరిస్థితి ఆందోళనక రంగా మారింది. ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ అర్ధంతరంగా ఇంగ్లాండ్ పర్యటనను ముగించుకొని స్వదేశానికి వచ్చేస్తున్నట్లు సమాచారం. జిమ్ లో ట్రైనింగ్ సందర్భంగా నితీశ్ గాయపడినట్లు తెలిసింది. అతడి లిగమెంట్ దెబ్బతిన్నట్లు స్కానింగ్ లో తేలింది. దీంతో సిరీస్ లో మిగిలిన రెండు టెస్టులకు దూరంకాక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ పర్యటనలో నితీశ్ రెండు టెస్టులు ఆడాడు. 45 పరుగులు చేశాడు. మూడు వికెట్లు పడగొట్టాడు. ఇప్పటికే గాయాలతో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ కారణంగా నాలుగో టెస్టులో జస్ప్రీత్ బుమ్రా ఆడతాడో లేదో అన్న సందిగ్ధత నెలకొంది. దీనికి తోడు నితీశ్ గాయం కూడా టీమ్ మేనేజ్మెంట్ ను కలవరపెడుతోంది. మరోవైపు లెఫ్టార్మ్ పేసర్ బర్మింగ్‌హామ్ టెస్టులో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న ఆకాశ్ దీప్ కూడా గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో అతను కూడా నాల్గో టెస్టులో ఆడే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్ లో బంతిని ఆపుతుండగా, బౌలింగ్ చేసే ఎడమ చేతికి గాయమైనట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత దృష్ట్యా అతడిని పక్కన పెట్టాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో ఆల్ రౌండర్ అన్షుల్ కాంబోజ్ ను టీమ్ లోకి ఎంపిక చేశారు. దేశవాళీల్లో అదరగొట్టిన అన్షుల్ అన్నీ అనుకున్నట్లు జరిగితే నాలుగో టెస్టులో అరంగేట్రం చేసే అవకాశముంది.

# ఫ్రీస్టైల్ చెస్ ప్లే ఆఫ్‌లో అర్జున్ ఓటమి

## ఏడోస్థానానికి ప్రజ్ఞానంద పరిమితం



**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ ఎట్టకేలకు భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగేసి అర్జున్ ఓటమిపాలయ్యాడు. మరో గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంత తదుపరి స్థానానికి పరిమితమయ్యాడు. లాస్ వెగాస్‌లో సోమవారం జరిగిన 2025 ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్‌లో భారతదేశానికి చెందిన అర్జున్ ఎరిగైసి మరియు ప్రజ్ఞానంద రమేష్‌బాబు వరుసగా ఆరవ మరియు ఏడవ స్థానాల్లో నిలిచారు. టోర్నమెంట్ ప్రారంభంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి, ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయుడిగా నిలిచిన అర్జున్, ఐదవ, ఆరవ స్థానం కోసం జరిగిన ప్లే ఆఫ్‌లో ఫాబియానో కరువానా చేతిలో 0 -2 తేడాతో ఓడిపోయాడు. 21 ఏళ్ల ఈ భారత ఆటగాడు నాకౌట్ దశలోనే తన లక్ష్యాన్ని కోల్పోయి, సెమీఫైనల్లో విజేత లెవాన్ అరోనియన్ చేతిలో, లోయర్ బ్రాకెట్ సెమీఫైనల్లో ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో మరియు కరువానా చేతిలో వరుసగా మూడు ఓటములతో టోర్నమెంట్‌ను ముగించాడు. ఎరియాగిసి తన అత్యుత్తమ ప్రదర్శనను కనబరచలేకపోయాడు. కరువానా పోటీ నుండి రాజీనామా చేసే ముందు భారత రాణిని ట్రాప్ చేస్తూ మ్యాచ్‌ను ముగించాడు. మరోపక్క ప్రజ్ఞానందకు కఠినమైన టోర్నమెంట్ అయినప్పటికీ, ఏడోఎనిమిదో స్థానం కోసం జరిగిన ప్లే ఆఫ్‌లో వెస్లీ సోపై విజయం సాధించాడు. చెన్నైకి చెందిన ఈ 19 ఏళ్ల యువకుడు సోతో జరిగిన మొదటి గేమ్‌లో బ్లాక్ పావులతో అద్భుతమైన డ్రాతో నిష్క్రమించాడు. దీనితో అతను తెల్లవారితో విజయం కోసం ఒత్తిడి తెచ్చే అవకాశం లభించింది. ఎనిమిదో ఎత్తుగడలోనే సో తప్పు చేయడంతో, ప్రజ్ఞానంద ఆ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని విజయాన్ని నమోదు చేసుకుని ఏడో స్థానంలో నిలిచాడు. టోర్నమెంట్‌లో ఆరో స్థానంలో నిలిచినందుకు ఎరిగైసి 40,000 డాలర్లు (రూయల్లో 34,50,580) గెలుచుకోగా, ప్రజ్ఞానంద 30,000 డాలర్లు (రూ.25,87,935) గెలుచుకున్నాడు.

# జేన్‌స్ట్రీట్ రీఎంట్రీకి సెబి ఓకే

**ముంబై, జూలై 21:** దేశీయ స్టాక్ మార్కెట్‌లో అక్రమ పద్ధతుల ద్వారా వేల కోట్లు కొల్లగొట్టిన అమెరికా హెడ్జ్ ఫండ్ జేన్ స్ట్రీట్‌పై విధించిన నిషేధాన్ని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజీ బోర్డు ఎత్తివేసింది. తాము విధించిన రూ.4,800 కోట్ల జరిమానాను ఆ సంస్థ ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేసిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లోకి మళ్లీ ప్రవేశించేందుకు అనుమతిచ్చి నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. నిషేధం ఎత్తివేసిన విషయాన్ని అటు జేన్‌స్ట్రీట్‌తో పాటు స్టాక్ ఎక్స్చేంజీలకు, డిపాజిటరీలకు, కస్టోడియన్లకు సెబి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. జరిమానా మొత్తాన్ని ఎస్క్రో ఖాతాలో జమ చేసిన సందర్భంగా తమపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని ఆ సంస్థ కోరిన




నేపథ్యంలో సెబీ నిషేధం ఎత్తివేయడం గమనార్హం. ఒకసారి జేన్‌స్ట్రీట్ ఉదంతం బహిర్గతమైన నేపథ్యం లో ఆ సంస్థ రోజువారీ కార్యకలాపాలపై ఎక్స్చేంజీలు నిఘా ఉంచే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అక్రమ పద్ధతులకు పాల్పడిన జేన్‌స్ట్రీట్ సంస్థపై సెబి జులై 3న చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు నిర్ధారించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. అందులో రూ.4,843 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబి ఆదేశించింది. దేశీయ స్టాక్‌మార్కెట్ల చరిత్రలో సెబి ఇంత పెద్దమొత్తాన్ని పెనాల్టీ విధించడం ఇదే ప్రథమం. ఆ మొత్తాన్ని గతవారం జేన్‌స్ట్రీట్ డిపాజిట్ చేసింది.

# యుపిఐ చెల్లింపుల్లో అగ్రగామి భారత్!

**న్యూఢిల్లీ, జూలై 21:** ఇప్పుడంతా డిజిటల్ కాలం అయిపోయింది. ఫిజికల్ క్యాష్ తీసుకోవడం ఇవ్వడం చాలా వరకు తగ్గిపోయిందనే చెప్పాలి. చిన్నా పెద్దా అన్ని అవసరాలకు కూడా యూపీఐనే వాడేస్తున్నారు. ప్రస్తుతం ఇండియాలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పెరిగి పోయారు. అందుకు తగ్గట్టే డిజిటల్ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. ఎంతలా అంటే యూపీఐ లావాదేవీల్లో ప్రపంచంలోనే ఇండియా నంబర్ వన్‌గా నిలిచింది. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) తన నివేదికలో వెల్లడించింది. నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగు తున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్లు యూపీఐ ద్వారా బదిలీ అయ్యాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోద య్యాయి. 2024లో ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీ లు కాగా, ప్రస్తుతం 32 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపా రులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐ సేవలను అందిస్తున్నాయి. దేశం లో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క మన దేశం లోనే జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వుబ్యాంకు యోచిస్తోంది. సురక్షి తమైన, వేగవం తమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి.




# ఇన్‌స్టా స్క్రోలింగ్ ఆపి ఎఐ టూల్స్‌పై ఫోకస్ పెంచండి..

## యువతకు పర్‌ప్లెక్సిటీ సిఇఒ సందేశం


**ముంబై, జూలై 21:** ఇన్‌స్టాగ్రామ్‌లో నిరంతరం స్క్రోలింగ్ చేయడం తగ్గించి, దానికి బదులుగా ఏఐ టూల్స్ వినియోగంలో ప్రావీణ్యం సంపాదించడంపై దృష్టి పెట్టాలని పర్‌ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్ యువతకు సూచించారు. ఇటీవల ప్రముఖ టెక్ జర్నలిస్ట్ మాథ్యూ బెర్మాన్‌తో జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐని సరిగా ఉపయోగించడం తెలిసిన వారికి జాబ్ మార్కెట్‌లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత ఏఐ యుగంలో మూడు నుంచి ఆరు నెలల వ్యవధి లోనే భారీ మార్పు లు చోటుచేసుకుంటు న్నాయని శ్రీనివాస్ అన్నా రు. దాంతో పోటీ పడకపోతే ఉద్యోగ అవకాశాల పరంగా వెనకబడి పోతామని పేర్కొన్నారు. సాంకేతికతతో పాటు వృద్ధి చెందడం అంతతేలికైన పని కాదు. ఇప్పటి వరకూ చూసుకుంటే మానవాళి ఇలా పెద్ద స్థాయిలో మార్పులకు త్వరగా సర్దుబాటు కాలేదన్న ఉదాహరణలెన్నో ఉన్నాయి అని శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్‌ప్లెక్సిటీకి చెందిన ఏఐ కామెట్ బ్రౌజర్ మానవ రిక్రూటర్ల పనిని పూర్తిగా భర్తీ చేసే స్థాయికి ఎదగవచ్చని



అభిప్రాయ పడ్డారు. ఒక రిక్రూటర్ వారం రోజుల పాటు చేసే పని, ఒక్క మంచి ప్రాంప్ట్‌తోనే పూర్తవు తుంది. సదరు అభ్యర్థుల వివరాలు సేకరించడం, వారికి మెయిల్ పంపించడం, వారి స్పందనలను ట్రాక్ చేయడం, గూగుల్ షీట్‌లో స్టేటస్ అప్‌డేట్ చేయ డం, ఫాలోఅప్‌లు ఇవ్వడం, గూగుల్ క్యాలెం డర్‌తో సింక్ చేయడం, మీటింగ్‌కుముందు బ్రీఫింగ్ పంపడం.. ఇవన్నీ ఆటోమేటిక్‌గా జరగాలి. ఇదే వచ్చే తరంలోని ఏఐ టూల్స్ లక్ష్యం అని చెప్పారు. ప్రస్తుతం కామెట్ బ్రౌజర్‌ను పెర్‌ప్లెక్సిటీ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులకే పరిమితం చేశారు.

# ఫండ్స్ రికవర్ చేస్తే 25% మీకే!

**న్యూఢిల్లీ, జూలై 21:** సైబర్ దాడి కారణంగా సుమారు 44.2 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.378 కోట్లు) పోగొట్టుకున్న దేశీయ క్రిప్టోకరెన్సీ ఎక్స్చేంజీ కాయిన్‌డీసీఎక్స్ బౌంటీ ప్రోగ్రామ్ ప్రకటించింది. ఈ సొమ్ము రికవరీలో సహకరించిన వారికి రాబట్టిన మొత్తంలో 25 శాతం వరకు రివార్డుగా ఇస్తామని వెల్లడించింది. ఈ మేరకు ఎథికల్ హ్యాకర్స్, వైట్‌హ్యాట్ రీసెర్చర్లు, ఇతర భాగస్వాములకు సోమవారం పిలుపునిచ్చింది. అంతేకాదు సైబర్ క్రైమ్‌పై వెబ్3 కమ్యూనిటీ పోరాడాలని సూచించింది. కాయిన్‌డీసీఎక్స్‌లో ఈనెల 19న ఉదయం 4 గంటలకు సైబర్ దాడి చోటుచేసుకుంది. భాగస్వామి ఎక్స్చేంజీలోని తమ ఖాతాల్లో, ఒకదాంట్లో ధ్రువీకరణ లేని చొరబాటు జరిగిందని కాయిన్‌డీసీఎక్స్ భద్రతా వ్యవస్థలు గుర్తించాయి. ఈ ఘటనలో దాదాపు రూ.378 కోట్ల నష్టం వాటిల్లింది. వినియోగదారుల నిధులు భద్రంగా ఉన్నాయని, వీటిపై ఎటువంటి ప్రభావం పడలేదని సంస్థ సహవ్యవస్థాపకులు సుమిత్ గుప్తా, నీరజ్ ఖండేల్‌వాల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రకటించారు. సైబర్ దాడి వల్ల నష్టపోయిన మొత్తాన్ని కాయిన్‌డీసీఎక్స్ భరిస్తుందని, అంతర్గత నిల్వలను ఇందుకు వినియోగిస్తుందని కంపెనీ తెలిపింది. గతేడాది క్రిప్టో ఎక్స్చేంజీ వజీర్‌ఎక్స్‌లో కూడా 230 మి.డాలర్ల సైబర్ చోరీ జరిగిన విషయం తెలిసిందే.




# ఇండియా మార్కెట్‌కు కొత్త ఇ-స్కూటర్లు!

**ముంబై, జూలై 21:** రాబోయే నెలల్లో ఏథర్, కైనెటిక్ వంటి ఎలక్ట్రిక్ వాహనాల బ్రాండ్లు అలాగే యమహా, సుజుకి, టివిఎస్ వంటి తయారీదారులు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేస్తారు. ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐదు రాబోయే ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి తెలుసుకుందాం. సుజుకి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈయాక్సెస్ స్కూటర్‌ను జనవరి 2025లో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రవేశపెట్టారు. దీని మీడియా టెస్ట్ రైడ్‌లు పూర్తయ్యాయి. అలాగే మే 2025 నుండి గురుగ్రామ్ ప్లాంట్‌లో దీని సీరియల్ ఉత్పత్తి కూడా ప్రారంభమైంది. ఇది 3.07 కెడబ్ల్యూహెచ్ లిథియంఅయాన్ బ్యాటరీని కలిగి ఉంది. ఇది ఒకే ఛార్జ్‌పై దాదాపు 95 కి.మీ.ల పరిధిని ఇస్తుంది. దీని ప్రధాన లక్షణాలలో ఫాస్ట్ ఛార్జింగ్, ఫ్రంట్ డిస్క్ బ్రేక్, 12అంగుళాల చక్రాలు, ఆల్‌లినిదీ లైటింగ్, బ్లూటూత్‌ఎనేబుల్డ్ టిఎఫ్‌టి ఎల్‌సిడి డిస్‌ప్లే, 2ఎ యుఎస్‌బి స్మార్ట్‌ఫోన్ ఛార్జర్, సైడ్ స్టాండ్ ఇంటర్‌లాక్ సిస్టమ్ ఉన్నాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ కొత్త బడ్జెట్ ఈస్కూటర్‌ను విడుదల చేయనుంది. దీనిని టీవీఎస్ ఆర్బిటర్ అని పిలుస్తారు. దీని ధర రూ.లక్ష లోపు ఉండవచ్చు. ఈ స్కూటర్ 2.2 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ, ఐక్యూబ్ ఎంట్రీ వెర్షన్ నుండి బాష్ యొక్క హబ్ మోంటెడ్ మోటారును పంచుకోవచ్చు. ఇది 75, 80కి.మీ మధ్య రేంజ్ కలిగి ఉంటుందని, గరిష్ట వేగం గంటకు 70 కి.మీ. ఉంటుందని భావిస్తున్నారు. రాబోయే నెలల్లో కైనెటిక్ డిఎక్స్ రానుంది. ఇది పాత యుగం ప్రసిద్ధ స్కూటర్‌ను ఎలక్ట్రిక్ అవతార్‌లో తిరిగి తీసుకువస్తుంది. ఈ స్కూటర్‌ను 2025 దీపావళికి ముందు ప్రారంభించవచ్చు. ఇది టిఎఫ్‌టి డిస్‌ప్లే, ఎల్‌ఒటి ఆధారిత స్మార్ట్ ఫీచర్లు, జియో థింగ్స్‌తో కలిసి అభివృద్ధి చేసిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అందిస్తుంది. అలాగే, ఇది బహుళ బ్యాటరీ ఎంపికలు, ఫాస్ట్ ఛార్జింగ్ సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. యమహా తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ ఆర్‌వై01ను 2025 చివరిలో, 2026 ప్రారంభంలో భారతదేశంలో విడుదల చేయవచ్చు. దీనిని బెంగళూరుకు చెందినస్టార్టప్ రివర్ అభివృద్ధి చేసింది. రివర్ ఇండీ ఆధారంగా ఉంటుంది. ఇటీవల దాని పరీక్షా రిపోర్ట్ కూడా వెల్లడైంది. దీనిలో దాని డిజైన్‌అంశాలు రివర్‌ఇండీని పోలి ఉన్నాయి. దీనికి 4 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఇది దాదాపు 100కి.మీ.ల పరిధిని ఇస్తుంది.



# వాణిజ్యం

## ఈక్విటీ సూచీలకు బ్యాంకింగ్ మద్దతు

**ముంబై, జూలై 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన



సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.30గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్ షేర్లు రాణించాయి. రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.04 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3374 డాలర్ల వద్ద ట్రేడయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.